శారదా అలంకారశాల
ఆభరణములు
బంగారుకవరింగ్‌చేయబడిన
"శారదా" నగలు ధరించి
ఆనందించండి.

# ఆంధ్రపత్రిక

కె. వీరోగారి
ఆయుర్వేది
మహాభృంగరాజ తైలము
వెంట్రుకలను రాలనీయదు
శిరస్సును చల్లగా నుంచును

Regd. No. M 1118 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 51 : సంచిక 85

శుక్రవారం 26-6-1964 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు : 8 పైసలు

# నాగభూమి విద్రోహప్రాంతాలలో సైనిక చర్యల నిలుపుదలకు నిర్ణయం

## ప్రధాని శాస్త్రితో ఆవో చాలిహాల ప్రత్యేక సమాలోచనల ఫలితం

## విద్రోహకాండను నాగులు విరమించే సూచన

న్యూఢిల్లీ, జూన్ 25 :

నాగభూమిలోను ఇంకా ఇతరత్రాను భారతప్రభుత్వం తాను సాగిస్తున్న సైనిక చర్యలను తాత్కాలికంగా నిల్పుదలచేయడానికి అంగీకరించింది. అంటే ఈ సైనిక చర్యలను ఒక్క నాగభూమిలోనేగాక, మణిపూర్ ప్రాంతంలోగూడా నిల్పుదలచేయడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధమౌతున్నదని అర్థం.

ఈ విషయాన్ని నేడు నాగభూమి ముఖ్యమంత్రి శ్రీ షీలు ఆవో వెల్లడి చేశారు.

విద్రోహదళాలను పురస్కరించుకొని నాగాలాండ్‌లోను, నాగాలాండ్ బయట ఏ ప్రాంతంలో ఇటువంటి దళాలు పనిచేసినప్పటికీ ఇకముందు అక్కడ ఈ చర్యలను తాత్కాలికంగా నిల్పుదానికి భారతప్రభుత్వం అంగీకరించిందని ఆయన చెప్పారు.

అస్సాం ముఖ్యమంత్రి శ్రీ బి.పి. చాలిహా, నాగాలాండ్ ముఖ్యమంత్రి డా. షీలు ఆవోలు నిన్న ప్రధానమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రిని కలుసుకొని సూచించారు.

ఈ సందర్భంలో ఈ ఇద్దరు ప్రధాన మంత్రులు నాగ విద్రోహ నాయకుల అభిప్రాయాలు ఎట్లావున్నది తెలియబోవునట్లు తెలుస్తున్నది. ప్రభుత్వం సైనికచర్యలను ఆపివేసి, సంధి చర్చలకు రమ్మని విద్రోహ నాయకులను అడుగుతుందని, నిర్విరామ వాయువులు అంటున్నారు. తెలియవస్తున్నదని వీరు ప్రధానమంత్రికి తెలుపుతారు.

ఈ సైనికచర్యలను ఒక నాగాలాండులో ఆపితే చాలదని, ఇటువంటిచర్యలు నడిపించబడుతున్న ఇతర ప్రాంతాలలోగూడా వాటిని ఆపాలని ఈ నాయకులు కోరినట్లు తెలియవస్తున్నది.

అజ్ఞాతవాసంలో వున్న ఒక నాగ విద్రోహ నాయకుడు రిటైర్డ్ సైఖేల్ స్కాట్‌కు ఒక ఉత్తరం వ్రాశారట. అందులో ఆయన, ఏ ప్రభుత్వంగనుక సైనిక చర్యను ఆపితే, తాముగూడా ఏ క్షణంలో నైనాసరే విద్రోహచర్యలను ఆపివేయగలమని—శ్రీ స్కాట్‌కు తెలియజేశారట.

ఈ ఉత్తరంవ్రాసినవ్యక్తి ఖుఘాటో సుగాన్ అని, ఇతను అజ్ఞాత విద్రోహ ఉద్యమం "ముఖ్యమంత్రి" అని తెలియవస్తున్నది.

ఈ సైనిక చర్యలుగనుక ఆగిపోతే, ప్రజలు స్వేచ్ఛగా వనరులకొరకు వీలు లభిస్తుందని శ్రీ షీలూ ఆవో అన్నారు.

నాగభూమిలో శాంతి స్థాపన విషయంలో నాగాలాండ్ ప్రభుత్వం మధ్య భారతప్రభుత్వమధ్య ఏకాభిప్రాయ భేదాలు లేవని చెప్పారు.

"నాగభూమిలో ఏర్పడివున్న సమస్య మూసనీయమైంది. దాన్ని పరిష్కరించడానికి తగిన వాతావరణాన్ని సృష్టించాలి" అన్నారు.

నాగవిద్రోహులు కాల్పులు ఆపివేసిన అనంతరంగూడా నాగ ప్రాంతంలో హామూలు పరిస్థితులు ఏర్పడటానికి చాలాకాలం పట్టుతుందన్నారు.

ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం నాగాలాండులో శాంతిసంఘం కృషి సఫలం అయ్యేందుకు వీలుగా, ఈ సైనిక చర్యలను తాత్కాలికంగా నిల్పుదలచేస్తూ ఉత్తర్వులు జారీ చేయబోతున్నదనిగూడా తెలియవస్తున్నది.

నాగప్రాంతంలో శాంతిస్థాపన విషయమై ప్రధానమంత్రి చాలా పట్టుదలలో వున్నారని, దేశంలో ఆ ప్రాంతంలో ఇంకా అశాంతి చెల్లుబడి అవుతున్నందుకు ఆయన విచారపడుతున్నారని ఆవో అన్నారు.

నాగాలాండులో శాంతి వాతావరణం కనుమూమేలో వున్నదా అని ప్రశ్నించగా "ఉన్నదనే అనుకుందాం" అని శ్రీ షీలు ఆవో సమాధానం చెప్పారు.

న్యూఢిల్లీ, జూన్ 25 : కమ్యూనికేషన్‌ల విషయంలో భారత్, నేపాల్‌లు నేడు ఒక ఒప్పందంమీద సంతకాలు చేశాయి. ఈ ఒప్పందంప్రకారం ఢిల్లీ—ఖట్మాండూలమధ్య నూటి వైర్‌లెస్ సంబంధాలు, కలకత్తా, ఖట్మాండూలమధ్య రేడియో—టెలిఫోన్ సౌకర్యాలు ఏర్పాటు చేయబడతాయి.

ఢిల్లీలో వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశానికి ప్రధాని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి 24 వ తేదీన ప్రారంభోత్సవం జరిపారు. ముఖ్యమంత్రి ప్రధానితో ముచ్చటిస్తున్నప్పటి చిత్రం.

### జులైలో బెంగుళూరుకు రాష్ట్రపతి రాక

బెంగుళూరు, జూన్ 25 : ఇక్కడ రెండు రోజులపాటు జరిగే అఖిలభారత పంచాయితీ రాజ్ పరిషత్ సమావేశానికి జులై 18 న భారత రాష్ట్రపతి డా. ఎస్. రాధాకృష్ణన్ ప్రారంభోత్సవంచేస్తారని మైసూరుముంత్రి శ్రీ రామకృష్ణహెగ్డే చెప్పారు.

వివిధ రాష్ట్రాలనుండి 2500 మంది ప్రతినిధులు (సంత్రులతోసహా) యీ సమావేశానికి హాజరవుతారని. పంచాయితీరాజ్ సంస్థలకు సంబంధించిన సమస్యలను, ఆ సంస్థల కార్యక్షమతనుగూర్చి చర్చించడం జరుగుతుందని ఆయన చెప్పారు.

## కమ్యూనిస్టు విద్రోహం వల్ల వచ్చే ఉపద్రవం

### లావోస్ హెచ్చరిక: సైనిక సహాయం చేయటానికి రష్యా తిరస్కృతిపై వ్యాఖ్య

వియంతియేన్, జూన్ 24 : లావోస్‌లో కమ్యూనిస్టు విద్రోహం సర్వవ్యాప్తమైన సమరానికి దారితీస్తుందని లావోస్ ప్రభుత్వం నేడు హెచ్చరించింది.

సైనిక సహాయంకోసం ప్రధాని సౌవన్న ఫౌమా చేసిన అభ్యర్థనను సోవియట్ యూనియన్ తిరస్కరించటంపై వ్యాఖ్యానిస్తూ ప్రభుత్వం ఒక ప్రకటనచేసింది. వాణిజ్యసోవియట్ ప్రభుత్వం ఇంకా ఇట్లా పేర్కొన్నది: లావోస్‌ను తటస్థంగావుంటానికి 1962 లో జినీవాలో జరిగిన ఒప్పందానికి బాధ్యులైన వారంతా తమ బాధ్యతను నిర్వర్తిస్తేనే లావోస్‌లో తిరిగి శాంతి నెలకొంటుంది. అట్లాకాక అంతర్జాతీయ ఒప్పందాలపై సంతకాలు చేయటంతో సంతృప్తిచెంది, నాటి షరతులను ఎవరూ పాటించకపోతే అగ్నేయాసియాలోనూ యావత్ప్రపంచంలోనూకూడా శాంతి అనేది ఉండదు.

ఉత్తరవియత్‌నామ్ సేనలు పాథెట్‌లావో సేనల సరసను నిలిచి పోరాడటంవలన లావోస్ తటస్థ ప్రతిపత్తికి భంగం కల్గించబడింది. అందువల్లనే జినీవా ఒప్పందాలనుసరించి లావోస్ రష్యాను సైనికసహాయం చేయవలసిందిగా కోరింది.

పోతే లావోస్‌లోని మూడువర్గాల నాయకులు సమావేశం కావలసిన ఆవశ్యకతపై తటస్థ, వామపక్షనాయకులు ఏకీభవించారు. కాని ఆ సమావేశంకూడా జరగాలనే దానిపై సమాధానం కుదరలేదు.

ఖవాంగ్ ప్రదేశంగను నిస్సైనికం చేస్తే, తక్కడ సమావేశం కావచ్చునని, లేదా తమ రాజధాని జియెంగ్‌ఖోవాంగ్ రావలసిందనీ పాథెట్‌లావో నాయకుడు సిఫానొవాంగ్ సూచించారు. శ్రీ సౌవన్నఫౌమా ఆ సూచనను నిరాకరించారు.

దక్షిణలావోస్‌లో కాంబోడియాకు సరిహద్దు సమీపాన కనిపించిన నాలుగు ఉత్తరవియత్‌నామ్ గెరిల్లా పటాలాలపై లావోస్ విమానాలు దాడులు జరిపాయట.

బార్స్ మైదానంలో తటస్థవర్గానికిగల కడపటి స్థావరమైన ముయాంగ్‌సోలాకి పోయే రోడ్డుమీదగల గుట్టలపై పాథెట్‌లావో సేనలు కేంద్రీకరించబడుతున్న సూచన కలిస్తున్నదని దక్షిణవిషం సైనికవర్గాల వారు అన్నారు.

### చైనా బెదిరింపు

ఇది ఇట్లా వుండగా, ఇండో చైనాలో యుద్ధజ్వాలలో తమవైపుకు విస్తరిస్తే చైనా విదేశాంగమంత్రి మార్షల్ చెన్‌యీ పెకింగ్‌లో ఒకచోట మాట్లాడుతూ హెచ్చరించారు. గడచిన కొంచె రోజులో ఇండోచైనా పరిస్థితి అంతకంతకు విషమిస్తున్నదనికూడా ఆయన అన్నారు.

లావోస్ సమస్య పరిష్కారానికి మార్గాలు చర్చించుతూవున్న అమెరికా, బ్రిటన్, కెనడా, ఫ్రాన్స్, తాయిలాండ్, తదితర విదేశాంగ రాయబారులు 11 వ తారీకు నేడు సమావేశమైనారు తమ చర్యల వర్యవసానాన్ని వెల్లడి చేయటానికి వారు ఒక ప్రకటనను తయారుచేస్తున్నట్లు తెలిసింది.

### అవినీతిపై ప్రజాయుద్ధం

#### సదాచార సమితికి సందా నినాదం

న్యూఢిల్లీ, జూన్ 25 :—"అవినీతిపై ప్రజాయుద్ధం" అనే ఈ నినాదాన్ని నేడు జరిగిన కేంద్రమంత్రి శ్రీ నందా సంయుక్త సదాచార సమితికి సమకూర్చారు.

నేడు ఈ సదాచార సమితి కార్యవర్గం సమావేశం జరిగింది. అందులో మాట్లాడుతూ "ప్రతిఒక్కరు అవినీతిని రూపుమాపుతానని, దేశంకొరకు మంచికోసం పనిచేస్తానని ప్రతిజ్ఞ పట్టాలి" అన్నారు.

### కాంగ్రెసు సభ్యత్వానికి పి. ఎస్. పి. ల దరఖాస్తు

లక్నో, జూన్ 24 : ఉత్తరప్రదేశ్ శాసనసభలోని ప్రజా సోషలిస్టు సభ్యులు 12 మంది కాంగ్రెసు సభ్యత్వ పత్రాలను నింపి వాటిని నిన్న ముఖ్యమంత్రి శ్రీమతి సుచేతా కృపాలానీకి అంద చేశారు. వారు యు. పి. కాంగ్రెసు శాసన పక్షంలో సభ్యత్వానికి కూడా దరఖాస్తు చేసుకున్నారు.

ఈ దరఖాస్తులను కేంద్ర పార్లమెంటరీ బోర్డు ఆమోదానికి సంపుతూన్నట్లు శ్రీమతి కృపాలానీ తత్వాత పత్రికా ప్రతి నిధులనుకు వెల్లడి చేశారు. బోర్డు ఆమోదించాక వారు కాంగ్రెసు శాసన పక్షం సభ్యులుగా చేర్చుకొనబడతారు. శాసన సభ, శాసన పరిషత్తులకు చెందిన మరో అయిదారుగురు చెందిన మరో అయిదారుగురు పి. ఎస్. పి. సభ్యులు కాంగ్రెసులో చేర్తారని అనుకుంటున్నట్లు ఆమె తెలియ చేశారు.

## కొత్తగూడెంవద్ద పెద్దథర్మల్ విద్యుత్ కేంద్రంనిర్మాణంఆవశ్యకత

### అలగేశన్ సూచన: నిర్మాణ వ్యయమోదానికి కేంద్రమే సానుకూలంగావాలని విజ్ఞప్తి

ఎన్నికలు, జూన్ 25 :

ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగూడెంవద్ద బొగ్గు పుష్కలంగా దొరుకుతుందిగనుక, అక్కడ ఒక బ్రహ్మాండమైన థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని నిర్మించవలసిన అవసరం ఉన్నదని కేంద్ర రసాయనం, పెట్రోలుశాఖలో సహాయమంత్రి శ్రీ అలగేశన్ నేడు ఉద్ఘాటించారు.

ఇప్పటికు 25 మైళ్ల దూరంలో పెరుంబలూర్ అనేచోట ట్రావెన్‌కూరు (యూస్) ఫ్యాక్టరీవారు నిర్మించివున్న కాంటీన్‌కు అలగేశన్ ప్రారంభోత్సవం చేశారు. ఆ సందర్భంలో మాట్లాడుతూ ఆయన వైనేలి థర్మల్ 'గ్రిడ్' విషయము, కొత్తగూడెంలో విద్యుత్కేంద్రం వ్యవహారం విషయము ప్రస్తావించారు.

వైనేలి విద్యుత్ "గ్రిడ్"ను బ్రహ్మాండమైన (సూపర్) థర్మల్ విద్యుత్కేంద్రంగా అభివృద్ధి చెయవలసి వున్నదని, అట్లాగే బొగ్గు బాగా దొరికే కొత్తగూడెం వద్దకూడా ఇటువంటిసూపర్ థర్మల్ విద్యుత్కేంద్రాన్ని ఒకదాన్ని నెలకొల్పవలసి వున్నదని ఆయన అన్నారు.

"ఇటు మద్రాసు, అటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు వీటిని నిర్మించి నిర్వహించగల స్థితిలోలేవు. వారి ఆర్థిక పరిస్థితి ఇప్పటికే ఇబ్బందిగా వుంది. అందువల్ల కేంద్రమే ఇందుకు పూనుకొని ఈ రెండు బృహత్ విద్యుత్కేంద్రాలు ఏర్పడేట్లు చూడవలసివుంది" అని సూచించారు.

## కొత్త రైల్వే మండలం

న్యూఢిల్లీ, జూన్ 25 : నిజాంరాష్ట్రం కేంద్రపాలనం దక్షిణభారతంలో ఇంకో రైల్వేమండలం త్వరలో ఏర్పడగల అవకాశాలు ఇప్పుడు బాగా కన్పిస్తున్నాయి.

రైల్వేమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ ఈ విషయంలో పట్టుదలతో పనిచేస్తున్నట్లు తెలుస్తున్నది. రైల్వే పరిపాలన, రవాణా సౌకర్యాలు మొదలైన విషయాలను దృష్టిలో పెట్టుకొని మార్తమే ఈ కొత్త మండలం ఏర్పాటుచేయబడుతున్నది.

కేంద్ర రైల్వేలో రెండు డివిజన్‌లను, దక్షిణరైల్వేలో రెండు డివిజన్‌లను విడదీసి ఈ కొత్త రైల్వేమండలాన్ని ఏర్పాటుచేయగలని తెలియవస్తున్నది.

## కార్పొరేషన్ ఎన్నికలకు పోలింగ్ ఏర్పాట్లు

### కమిషనర్ శ్రీ అజిత్‌సింగ్ వివరణ

హైదరాబాద్, జూన్ 25: హైదరాబాద్‌లో 56, సికింద్రాబాద్‌లో 21 మొత్తం 77 నియోజకవర్గములనుండి 88 అభ్యర్థులను ఎన్నుకొనుటకుగాను జూన్ 28 వ తేదీన 5,2 ,064 (హైదరాబాద్ 4,31,995 సికింద్రాబాద్ 88,068) మంది ఓటు చేయబోతున్నారు. వీనిలో 12 నియోజకవర్గాలు—హైదరాబాద్‌లో 8 సికింద్రాబాద్‌లో 4 - ద్విసభ్య నియోజకవర్గాలుగా వున్నాయి. వీనిలో ఒకస్థానము హరిజనులకు రిజర్వు చేయబడింది. అమీర్‌పేట, నరసింగార్, మైలార్దేవ్‌పల్లి, గోల్కొండ (ఎ) రాంగోపాల్‌పేట, పాల్‌దాస్ మెట్రిక్ టీచర్స్, హిమ్మత్ నగర్‌లనుండి ఆరుగురు పోటీలేకుండా ఎన్నికైనారు.

262 మంది అభ్యర్థులు (హైదరాబాదులో 194 సికింద్రాబాద్‌లో 68 మంది) ఈ 88 స్థానాలకు పోటీ చేయనున్నారు.

ముఖ్యకార్యదర్శి కమిషనర్ శ్రీ అజిత్‌సింగ్‌చేసిన ఒక ప్రకటన ద్వారా హైదరాబాద్ నగరంలో 453, సికింద్రాబాద్‌లో 85 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు, ఈ 538 కేంద్రాలు ఈ రోజుగా కేటాయించబడినట్లు తెలియజేశారు.

| | హైదరాబాద్‌నగరం | సికింద్రాబాద్‌నగరం | మొత్తం |
|---|---|---|---|
| 1. పురుషులు | 174 | 12 | 186 |
| 2. స్త్రీలు | 174 | 12 | 186 |
| 3. వోటర్లు అందరికీ | 105 | 51 | 156 |
| మొత్తం | 453 | 85 | 538 |

సుమారుగా మొత్తముంది ఓటర్లకు ఒక పోలింగ్ కేంద్రము వుంది. ఈ కేంద్రాలను ఎక్కువగా పాఠశాలల్లో ఏర్పాటు చేశారు. కొన్నిచోట్ల తాత్కాలికముగా కేంద్రాలను నిర్మించారు. పోలింగ్ ఉదయం 8 నుండి సా. 4 వరకు విరామంలేకుండా జరుగుతుంది. శాసనసభ ఎన్నికలకు వాడిన బాలెట్ పెట్టెలవే ఈ కార్పొరేషన్ ఎన్నికలకుకూడా వాడుతున్నారు.

పార్శ్వమైనంతవరకు ప్రతి పోలింగ్ కేంద్రానికి ఒక గెజిటెడ్ ఉద్యోగిని ప్రిసైడింగ్ ఆఫీసరుగా నియమిస్తారు. వారి సహాయంగా ఇద్దరు పోలింగ్ ఆఫీసర్లు, ఒక స్త్రీ పోలింగ్ ఆఫీసరు, చీటీగుమాస్తా వుంటారు.

మునిసిపలు ఎన్నికల నిర్వహణ చాలా కష్టమనీ, అభ్యర్థులు, ఓటర్లు, ఉద్యోగుల సహకారము లేకపోతే సంతృప్తికరముగా జరగవని కమిషనర్ అన్నారు. ఎన్నిక అధికారితో హృదయపూర్వకముగా సహకరించవలసిందిగా ప్రజలనీకానికి శ్రీ అజిత్‌సింగ్ విజ్ఞప్తిచేశారు.

## తినతిండి కట్టగుడ్డ

### ప్రధాని హితవు

న్యూఢిల్లీ, జూన్ 25 : సామాన్య ప్రజానీకాని తినడానికి తిండి, కట్టడానికి బట్టలు వుండటానికి ఇల్లు—వీటి సమకూర్చగల్గినప్పుడు ప్రజాశక్తి జయప్రదం అయినట్లు అని ప్రధానమంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి నిన్న రాష్ట్ర ముఖ్యమంత్రుల సమావేశంలో సూచిస్తూ అన్నారు.

శ్రీ శాస్త్రి ఇంకా ఇట్లా అన్నారు :—"పారిశ్రామికరంగంలో మనం బ్రహ్మాండమైన అభివృద్ధిని సాధించాం. కాని వ్యవసాయరంగం ఇంకా నిద్రపోతున్నది. పారిశ్రామిక రంగం సువ్యవస్థితమై ఉండటం వేత అక్కడ పనులు బాగా జరుగుతాయి. తొందరగా జరుగుతాయి. ఆ రంగానికి సంబంధించిన పనులను తేలికగా పరిష్కరించవచ్చు. కాని వ్యవసాయరంగంగంతగి అట్లాకాదు. ఈ రంగంలో లక్షలకొద్దీ జనంతో వ్యవహరించవలసి ఉంటుంది. విశాలమైన ప్రాంతాలలో చక్కిర్ణమై ఉన్న జనాభాతో వ్యవహరించవలసి ఉంటుంది. ఇక్కడ మనం బాగా పనిచేయలేదు. స్వతంత్ర పోరాటంలో వ్యవసాయదారులు, రైతులు ఆ పోరాటానికి బాగా మద్దతు నిచ్చారు. కాని అనేకము రైతు సమస్యల మూలంగా వారికి విమోక్షు కలిగిన్నాం, మూడవ ఉత్పాదోన్ని మరం పనుకూర్చుతే పోతున్నాం. రైతాంగంతో సంబంధించిన వ్యవహారమంతా మానవీయమైన వ్యవహారం. అందువల్ల పొలాల్లోకి వెళ్లి వారిని కలుసుకుని వారి కష్టాలేమిటో వాని వాటిని అక్కడే పరిష్కరించవలసి ఉంటుంది.

"సాంద్ర వ్యవసాయం కార్యక్రమం కూడా అనుకున్నంత గొప్పగా సాగటంలేదు. రాష్ట్రాలు దీని విషయంలో శ్రద్ధ వహించి పనిచేయాలి."

వాల్గన ప్రణాళికను గురించి ప్రస్తావించి ఆయన ఇలా అన్నారు :—"ఒక ప్రత్యేక కాల వ్యవధిలో—అది పదేళ్లు కావచ్చు. లేక తక్కువకాలం కావచ్చు—మనం ప్రజలయొక్క ముఖ్యమనరాలను తీర్చగలస్థితిలోకి రావాలి. ఇట్లాఅని నేను ప్రాతిపదిక పరిశ్రమల మీద దృష్టిని మళ్లించాలని అనటంలేదు. ఆ పరిశ్రమలు లేకుండా ప్రజల అవసరాలను తీర్చటమే కష్టం. ఈ సందర్భంలో త్వరితగతిని ఫలితాలను యిచ్చే చిన్నతరహా కార్యక్రమాలను కూడా చేపట్టాలి. వాటికి కూడా ప్రాధాన్యం యివ్వాలి. ఎక్కువమంది ప్రజలకు మేలు కలిగేట్టు చూడాలి. అన్నింటికంటె ముఖ్యమైనది ఇటువంటి కార్యక్రమాలు త్వరగా, సమర్థంగా అమలు జరిగేట్లు చూడాలి.

"ప్రజలకు ఆహారం, బట్టలు, ఇళ్లు ఎంతవరకు చూపెట్టగలిగామో అన్న దాని మీదే ప్రణాళికల భాగధేయం ఆధారపడి ఉంటుంది. ప్రజలలో దారిద్ర్యాన్ని, నిరుద్యోగాన్ని నివారించగల్గినప్పుడే ప్రణాళికలు పరిపూర్ణం అవుతాయి. ఈ లక్ష్యాన్ని సాధించటంలో ఎటువంటి శక్తివంచన లేకుండా పని చెయ్యవలసి ఉన్నది. మీ అందరి అభిప్రాయం కూడా ఇదే అని నాకు తెలుసు."

ప్రారంభంలో ప్రధానమంత్రి శ్రీ శాస్త్రి లఘోర వ్యవసాయశాఖను చేపట్టినందుకు శ్రీ సుబ్రహ్మణ్యాన్ని అభినందించారు. ఇంతకుముందు చూస్తున్న శాఖలో శ్రీ సుబ్రహ్మణ్యం బాగా పనిచేశారని, అయినా తాను ఈ ఆహార వ్యవసాయశాఖను తీసుకోవలసిందిగా కోరిన వెంటనే ఆయన ఈ శాఖను చేపట్టారని ప్రధానమంత్రి అన్నారు.

"ఇది చాలా పెద్ద భారం. దీన్ని భరించవలసిందిగా నేను శ్రీ సుబ్రహ్మణ్యాన్ని కోరాను. ఆయన మంచి ఉత్సాహం కలవాడు. కార్యదీక్ష కలవాడు. అందువేత ఈ మహాకార్యభార నిర్వహణంలో మన మందరం ఆయనకు సహాయంచేయవలసి ఉన్నది, సహకారాన్ని చేకూర్చవలసి ఉన్నది" అన్నారు.

## శాసనసభ వర్షఋతు సమావేశం ప్రారంభం

### స్వర్గీయ నెహ్రూకు గవర్నరు శ్రద్ధాంజలి

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి) హైదరాబాద్, జూన్ 25:

ఆంధ్రప్రదేశ్ శాసనసభ వర్షఋతు సమావేశము నేడు

జూబ్లీ హాల్లో ఉభయ సభల సమిష్టి సమావేశములో గవర్నరు శ్రీ పట్టంతానుపిళ్లే సందేశముతో ప్రారంభమైనది.

గవర్నరు ప్రసంగములో చాలాభాగము స్వర్గీయ ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూకు శ్రద్ధాంజలి సమర్పణతో నిండి వుంది.

శాసనసభ, పరిషత్ రేపు విడి విడిగా సమావేశమై శ్రీ నెహ్రూ మృతికి సంతాపము తెలుపుతూ తీర్మానాలు చేస్తారు. వివిధ రాజకీయపక్షం నాయకులు కీర్తిశేషులైన నాయకునికి తమ శ్రద్ధాంజలిని సమర్పిస్తారు.

### ముఖ్యమంత్రి రాక 26-కు వాయిదా

హైదరాబాద్, జూన్ 25: ఢిల్లీనుండి నేటి ఉదయం హైదరాబాద్‌కు తిరిగిరావలసిన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాను బ్రహ్మానంద రెడ్డి తన ప్రయాణాన్ని ఒకరోజు వాయిదా వేసుకున్నారు. వారు రేపు ఉదయం ఇక్కడకు తిరిగివస్తారు.

నేటి మధ్యాహ్నం శాసనసభ వర్షఋతు సమావేశము ప్రారంభము కానున్నది. ఆ సమయానికి ఇక్కడ వుండాలని ముఖ్యమంత్రి అనుకున్నా ఢిల్లీలో జరుగుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రుల సమావేశములో అత్యంత ప్రధానమైన ఆహార సమస్య చర్చించబడుతున్నందున వారు అనుకున్న ప్రకారము నేడు రావడానికి వీలులేకపోయిందని ఢిల్లీకుంచి వచ్చిన వార్తామానముద్వారా తెలుస్తున్నది.

## విజయవాడ దహనాలు

### నంబియార్ స్పష్టీకరణ

విజయవాడ, జూన్ 24: జూన్ 10—16 మధ్య విజయవాడలో జరిగిన నాలుగు మహా ఘోరమైన గృహ దహనాలుగురించి పోలీసులు జరిపిన దర్యాప్తువల్ల పట్టణ కమ్యూనిస్టులలోని అంతఃకలహాలే ఈ దారుణ దహన చర్యలకు కారణమని స్పష్టంగా-సుస్పష్టంగా - వెల్లడయినట్లు ఆంధ్రప్రదేశ్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఏ. కె. కె. నంబియార్ నేటి మధ్యాహ్నం విలేఖరుల గోష్ఠిలో విశదపరిచారు.

దహనవర్గాలు రాష్ట్రవ్యాప్తంగా గాని, జిల్లా వ్యాపితంగాగాని జరిపే కార్యక్రమంగా తలపెట్టి వుండలేదని, విజయవాడ పట్టణ కమ్యూనిస్టులకు మాత్రమే ధహనకాండ బాధ్యత పరిమితమై వున్నదని కూడా ఈ దర్యాప్తువల్ల సువ్యక్తమైనది

కృష్ణా దహనాలకు వామపక్షం వారు బాధ్యులా, మితవాద పక్షంవారు బాధ్యులా అన్న ప్రశ్నకు శ్రీ నంబియార్ సమాధానమిస్తూ మూడు పెద్దకేసుల విషయంలో మేజస్ట్రేటుయెదుట దాఖలు చేయబోతున్న చేరారోపణ పత్రాలే ఈ ప్రశ్నకు సమాధానమిస్తవన్నారు.

మరి కొంతకాలంపాటు వరుసగా పోలీసు బందోబస్తు కొనసాగగలదని, అదనపు అగ్నిమాపకదళంకూడ ఇవ్వబడితే వుంటుందని ఆయన వెల్లడిచేశారు.

ప్రణాళికాసంఘం అధ్యక్షుని హోదాలో ప్రధానమంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి ఈ 23 వ తేదీన ఆ సంఘం ప్రధాన సమావేశానికి హాజరయ్యారు. ఆ సందర్భంలో ప్రణాళికాసంఘం ఉపాధ్యక్షుడు శ్రీ అశోక్‌మెహతా వెంట ఉండగా, శ్రీ శాస్త్రి దేశంలో అమలు అవుతున్న వివిధ ప్రాజెక్టుల తాలూకు చార్టులు చూస్తున్నదృశ్యం.

## వర్గప్రకటనలు

### విద్యా విషయము

ఎస్.ఎల్.సి,ఆంధ్ర బెనారస్ మెట్రిక్‌పరీక్షలకు స్త్రీలకు ప్రత్యేకశిక్షణ. Women's Tutorial College, Stree Seva Mandir, 10-A, Charry Street, Madras.17.

### రాయలసీమ సహకార శిక్షణాలయము, అనంతపురము

పై శిక్షణాలయములో 64-65 సంవత్సరములో శిక్షణ పొందుటకు దరఖాస్తులు పంపుటకు ఆఖరు తేదీని 20-6-64 నుండి 5-7-64వరకు పొడిగింపబడినది. శిక్షణాలయములో చేరుటకు అర్హులు పత్రికలు ఆంధ్ర పత్రిక 16-5-64 తేదీలో ప్రచురించబడ్డవైనది. పి ఐకుప్పరెడ్డి, ప్రెసిడెంటు.

### కావలెను

S. B. S. Oriental Middle School for Girls లో హెడ్‌మిస్ట్రెస్‌గా పనిచేయుటకు అనుభవము కలిగిన B. A., B.Ed(Social Studies or Mathamatics) కావలెను. గవర్నమెంటు స్కేలు యివ్వబడును. దరఖాస్తులు 5-7-64 వ తేదీలోపుగా కరస్పాండెంటు, S. B. S. ఓరియంటల్ మిడిల్ స్కూలు, తణుకువారికు లేదా కాపీ ఒకటి Inspector of Oriental Schools, Vijayawada-3కు పంపవలెను

కరస్పాండెంటు,

### కావలెను

P. U. C., S.S.L.C., H. S. C S. S. C. పాసు లేక ఫెయిల్ అయిన విద్యార్థులు వెంకు రు. 160 నుండి 230 జీతముపై పి. డబ్ల్యు. డి., మునిసిపాలిటీలు, ప్రాజెక్టులలో పనిచేయుటకై ఓవర్సీర్, డ్రాఫ్ట్స్‌మన్ శిక్షణ పొందుటకు దరఖాస్తులు కోరబడుచున్నవి. దరఖాస్తు ఫారమువకు, ప్రాస్పెక్టసుకు రు. 1/- పంపండి. యిదివరకే ఫారం గలవారు వెంటనే పూర్తి చేసి పంపండి. Sri Chamundeswari Engineering College, Bellary. Phone No. 320.(Regd. by Govt.)

### కడపజిల్లా ప్రొద్దుటూరు ఫస్టుక్లాసు మెజిస్ట్రేటు కోర్టులో

M. C. నెం. 36/64

పిటిషనరు: యం. వి. సుబ్బన్న.

రెస్పాండెంటు: యం. సుందరమ్మ, 82, హబిబుల్లా సాహెబ్ వీధి, ట్రిప్లికేను,మద్రాసు-5

పిటిషనరుపైన M. C. నెం. 2/62లో రెస్పాండెంటు పొందిన జీవనాంశపు ఉత్తర్వును రద్దుకు కోరి పై పిటిషన్ దాఖలుచేసినందున రెస్పాండెంటుకు తగ్గెపణ యున్నయెడల 10-7-64 తేది ఉదయం 11 గంటలకు కోర్టులో హాజరై తెలుపుకోవలసినది. లేనంతట ఎక్సుపార్టైగా తీర్మానించబడును.

ప్రొద్దుటూరు 19-6-64 } వై. రామచంద్రారెడ్డి, పిటిషనరు అడ్వకేటు.

### తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి

### టెండరు నోటీసు

ఈ క్రింది వంతెకపుదారునిచే3,00,000 (మూడు లక్షలు) $11\frac{1}{2}'' \times 15''$ ఎం. జి. బ్రాన్ (క్రాఫ్ట్ కాగితము కవరులు 66 పౌండ్లు మరియు 5 లక్షల 'మహాప్రసాదము' కవరులు ఫ్లాట్ కాగితముతో $2\frac{3}{4}'' \times 4''$ పైజీలను సప్లయి చేయుటకు సీలువేసిన టెండరులు సమూనా కవర్లతోపాటు కోరబడుచున్నవి. టెండరులు 5-7-1964 తేదీ సా॥ 4 గం॥లలోగా చేరవలెను. వాటిని అదే రోజు సా॥ 4-30 గం॥లకు హాజరయిన టెండరుదారులు లేక వారి ప్రతినిధులసమక్షమున విప్పబడును. సమూనా కవరులతోపాటు టెండరు షరతులు కావలసినవారు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, టి. టి. దేవస్థానములు, తిరుపతి వారికి 0-25 న. పై తపాల బిళ్ళలంపించడిన స్వంత చిరునామాగల $9'' \times 4''$ పైజీ కవరులతోపాటు దరఖాస్తు చేసి పొందవచ్చును.

టి.టి. దేవస్థానములు, తిరుపతి.19-6-64 } బి. నరసింగరావు, ఎగ్జిక్యూటివ్‌ఆఫీసరు

### రైళ్ల రాకపోకలు

(సెంట్రల్)

| | బ. వే. | సా. వే. |
|---|---|---|
| హావురా ఎక్స్‌ప్రెస్ | 8-30 | 17-00 |
| హావురా మెయిల్ | 20-15 | 5-55 |
| జి. టి. ఎక్స్‌ప్రెస్ | 11-25 | 12-40 |
| ఢిల్లీ జనతాఎక్స్‌ప్రెస్ | 1-10 | 15-30 |
| బొంబాయి మెయిల్ | 21-10 | 5-30 |
| బొంబాయి ఎక్స్‌ప్రెస్ | 8-55 | 18-05 |
| బెంగుళూరుమెయిల్ | 20-50 | 5-45 |
| బెంగుళూరుఎక్స్‌ప్రెస్ | 1-00 | 19-10 |
| మెంగుళూరుమెయిల్ | 18-15 | 7-45 |
| కొచ్చిన్ ఎక్స్‌ప్రెస్ | 19-30 | 8-10 |
| నీలగిరి ఎక్స్‌ప్రెస్ | 20-05 | 7-00 |
| వాల్తేరు పాసింజరు | 18-25 | 11-55 |
| విజయవాడ పాసెంజరు | 23-30 | 4-45 |
| రాయచూర్ పాసింజరు | 9-10 | 17-10 |
| కోయంబత్తూరు పాసెంజరు | 21-00 | 6-10 |
| బెంగుళూరు పాసింజరు | 6-10 | 21-05 |
| జలార్‌పేట పాసింజరు | 11-15 | 13-55 |
| తిరుగుంట పాసింజరు | 16-55 | 9.45 |
| ఆర్కోణం పాసింజరు | 17-45 | — |
| గూడూరు పాసింజరు | | |
| (వయా ఆర్కోణం) | — | 22-00 |
| గూడూరు పాసింజరు | 7-05 | 21-25 |

### ఏజంట్లు కావలెను

మా కార్పెట్లు, బెడ్‌షీట్లను లాభపాటి కమిషన్‌పై అమ్ముటకు, ప్రచారముచేయుటకు ఏజెంట్లు కావలెను. ఇంగ్లీషులో వ్రాయండి. Elite Carpet Works, Jambai (P. O.) (via) Erode.

### రేడియో రు. 10/- మాత్రమే

బ్యాటరీ సెల్స్‌తో పనిచేయు ట్రాన్సిస్టర్ పాకెట్ రేడియో. అన్నిభాగములు గ్యారంటీ జపాను తయారు. సంగీతం, వార్తలు మీరు కోరినచోట వినవచ్చును. స్థానికంగా ప్రతి స్టేషనువినవచ్చును గ్యారంటీగలదు. మా క్రొత్త ఏర్పాటుక్రింద రు 10లకు మీరు ఒక ట్రాన్సిస్టర్ పొందవచ్చును. పోస్టేజి, ప్యాకింగ్ రు 2-50 అదనం. తోలుకేసు ఉచితం. వి.పి.పి ద్వారా కోరండి. నచ్చనియెడల ధర వాపసు.



American Trading Agency, Durgiana (A.19) Amritsar.




లార్డ్సులో 20 వ తేదిన ప్రారంభమైన రెండవ క్రికెట్ టెస్ట్ మాటిలో ట్రూమన్ వేసిన బంతిని ఆస్ట్రేలియా బెటైన్ సింప్సన్ కొట్టగా పార్థిట్ (ఇంగ్లండు) పట్టుకొన్నప్పటి దృశ్యం.

# క్రీడారంగం

## వింబుల్డన్ పోటీలు:

# అతి కష్టంపై మిశ్రాపై జె. ముఖర్జీ విజయం

(స్వకీయ విలేఖరి)

**లండన్, జూన్ 24: నేడిక్కడ వింబుల్డన్ లాన్‌టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలలో రెండవ రౌండ్‌లో భారత మేటిఆటగాళ్ళలో ద్వితీయుడైన జయదీప్ ముఖర్జీ హైదరాబాద్ ఆటగాడు శివప్రసాద్ మిశ్రాను అతికష్టంపై 2-6, 6-1, 6-1, 2-6, 6-4 మ్యాచీలతో ఓడించారు. నేటి మ్యాచీలలో మరికొన్ని విశేషాలు పట్రాంజలీఓడిపోవడం, సంటానా గాయపడడమూను.**

వింబుల్డన్ ఆటలు పోటీలలో ఉత్కృష్టమంగా పోల్చంటున్న శ్రీ మిశ్రా, ముఖర్జీతో ఆడినప్పుడు మొదట సెట్టులో ఆయన ధాటికి ఎదురులేక పోయింది. ముఖర్జీకి మడిమ కొంచెంనొప్పి పట్టినట్టున్నది. రెండవ మూడవ సెట్‌లలో ఈ కలకత్తా ఆటగాడు మడిమ బాధ చూపక పటిష్ఠమైన వారితో గెలుపొందారు. బంతి అంతవిత్తు లేకుండా కొట్టి మిశ్రాకు బంతినిత్తే అవకాశ మివ్వలేదు.

నాల్గవ సెట్‌లో హైదరాబాద్ ఆటగాడు పాతాత్తుగా విజృంభించారు: ముఖర్జీ సర్విస్ బంతులను అతివేర్పుగా త్రిప్పికొట్టి అందరినీ ఆశ్చర్యచకితులను చేశారు.

ఇక అనలు పరీక్షఅయిన బదవ సెట్‌లో ముఖర్జీ మూడవగేము, తనసర్విస్ గేము, జార విడుచుకొని 1-2 మ్యాచీలతో వెనుకపడ్డారు. వాల్వస్టెట్‌లో మిశ్రామాంఫ్రిగ్రౌండ్ స్ట్రోక్స్‌తో తికుకోనారు. బదవ గేములోకూడా ముఖర్జీ సర్విస్‌గేము పోగొట్టుకొని 1-4 మ్యాచీలతో వెనుకపడి వున్నారు.

ఆరవగేములో అడ్డ బంతి దెబ్బలతో ముఖర్జీ, మిశ్రా సర్విస్‌గేమును గెలుచుకొన్నారు అలా 4-4 గేములవరకు వచ్చారు. ఎనిమిదవ గేములో నుభమైన 'డ్రాప్ షాట్'ను మిశ్రా దూరానికి కొట్టివేశారు.

తొమ్మిదవ గేమును (సర్విస్ గేము) ముఖర్జీ సులభంగా గెలుచుకొన్నారు. ఇ చివరగేములో మిశ్రా సర్విస్‌లో డబుల్ ఫాల్ట్ చేశారు. చిట్టచివరిబంతిని ముఖర్జీ మెరుపులా కొట్టి 6-4 గేములతో వరిక్సా సెట్‌ను, మ్యాచ్‌ను గెలుచుకొన్నారు.

నేటి పోటీలను 25,000 మంది ప్రేక్షకులు తిలకించారు.

నేడే, ఏడవ సీడెడ్ ఆటగాడు పట్రాంజలీని (ఇటలీ) ఫ్రెంచి డేవిస్‌కప్ ఆటగాడు పీ. బారెస్ 6-3, 7-5, 6-4 గేములతో వోడించారు.

మూడవ సీడెడ్ ఆటగాడు సంటానా (స్పెయిన్) సోవియెట్ ఛాంపియన్ టి. తెజను 6-4, 6-2, 6-2 గేములతో వోడించారు. అయితే ఈ పోటీలో శ్రీ సంటానా మడమ దెబ్బతినది.

### మెకెన్లీకి గట్టిపోటీ

విరుటి ఛాంపియన్ మెకెన్లీ (అమెరికా) ఎకనుచేలోఆడి బ్రాజిల్ సెడగిరి టి. కోస్‌సు రెండవ రవుండ్‌లో 3-6, 6-3, 6-4, 5-7, 6-4 మ్యాచీలలో వోడించారు.

మిగిలిన మ్యాచీలలో ముఖ్యమైనవాటి ఫలితాలివి: (మొదట సేర్కొన్నవారు గెలుపొందినట్టు).

జనానా (మెక్సికో): జనెట్ (అమెరికా) 6-2, 6-1, 6-3.

స్టోక్ (ఆస్ట్రేలియా) ఫ్లెచర్ (ఆస్ట్రేలియా) 13-11, 4-6, 6-3, 6-4

పికర్డ్స్ (బ్రిటన్). జోన్ (అమెరికా) 6-4, 6-2, 4-6, 6-4.

ఎడ్వర్డ్స్ (ఆస్ట్రేలియా): పిలిక్ (యుగోస్లావియా) 6-3, 11-9, 3-6, 6-4.

నేడు స్త్రీల పోటీలుకూడా జరిగినవి.

## ముఖ్యమైన ఫుట్‌బాల్ పోటీలకు తేదీలు

### సమాఖ్యచే నిర్ణయం

కలకత్తా, జూన్ 24: ముఖ్యమైన ఫుట్‌బాల్ టోర్నమెంటులకు క్రిందితేదీలను నిర్ణయించినట్లు అఖిలభారత ఫుట్‌బాల్ సమాఖ్య గౌరవకార్యదర్శి శ్రీ కె. జియాయుద్దీన్ తెలియజేసినారు.

ఐ. ఎస్. ఎ. షీల్డ్ 1964 ఆగస్టు నెలరి నారదనుంచి సెప్టెంబర్ చివరివారంవరకు.

కలకత్తా లీగ్ టోర్నమెంటు (కలకత్తా) 1964 సెప్టెంబర్ 18 నుంచి అక్టోబర్ 11 వరకు.

డి. సి. ఎం. టోర్నమెంటు 1964 అక్టోబర్ 1 నుంచి 24 వరకు.

జాతీయ ఫుట్‌బాల్: 1964 అక్టోబర్ 24 నుంచి 1964 నవంబర్ 15 వరకు.

డ్యూరాండ్‌కప్: నవంబర్ 10 నుంచి డిసెంబర్ 13 వరకు.

రోవర్స్‌కప్: 1964 డిసెంబర్ 12 నుంచి 1965 జనవరి 15 వరకు.

## ఆటలలో ప్రమాదాల వల్ల మరణం

### తల్లి చూస్తూవుండగా బాలుని మృతి

గౌహతి, జూన్ 24: మొన్న నిక్కడ గౌహతి "బి" డివిజన్ లీగ్ ఫుట్ బాల్ పోటీలలో కైలాష్ బారో అనే 18 సంవత్సరాల ఫుట్‌బాల్ ఆటగాడు గోలువద్ద బంతి కొట్టుతుండగా తలకు దెబ్బ తగిలి క్రిందపడిపోయాడు, స్పృహ రాలేదు. మెడికల్ కాలేజి హాస్పిటల్‌లో చేర్చగా మృతి చెందారు.

సౌత్ లెండ్‌లో (ఇండియానా) బాలుడు బేస్‌బాల్ పోటీలలో జాన్ జె. ఓయిట్జ్ జూనియర్ బంతిని పట్టుకొని తను జట్టును గెలిపించాడు. కాని స్పృహతప్పకుండా పడిపోయి మరణించినట్టు వార్త అందింది. బాతికి తగిలినబంతిని అతడు పట్టుకొన్నాడు. అతనికి గుండెజబ్బు వున్నది, డాక్టర్లు నిర్ధన్నా అతడు బేస్‌బాల్ ఆడుతున్నాడు. ఆరోజు పోటీని అతడతల్లికూడా చూచింది. తల్లి చూస్తూవుండగానే పిల్లవాడు తన జట్టును గెలిపించి తాను మృతిచెందాడు.

## జర్మనీలో హోటళ్ళు

పశ్చిమ జర్మనీ యాత్రికుల దేశము. సాలీనా పశ్చిమ జర్మనుల యాత్రాభిలాష పెరుగుతూ ఉంది. అందువల్ల సాలీనా కొత్త కొత్త హోటళ్ళు, విలాస కేంద్రాలు, భోజనశాలలు, రెస్టారాంట్లు అవసరం అవుతూ ఉన్నాయి. అదికాక సభలు, సమావేశాలు, పారిశ్రామిక ప్రదర్శనలు, విక్రయదారుల సంతలు, నాట్య ప్రదర్శనలు, సంగీత మందిరాలు, ఫిల్మ్ ఉత్సవాలు వంటివికూడా దీనికి జతపడుతూ ఉన్నాయి. మంచి రద్దీ కాలంలో మ్యూనిక్, హాంబర్గ్, ఫ్రాంక్‌ఫర్టు, బెర్లిన్, కొలోన్, డుస్సెల్‌డార్ఫ్, స్టుట్‌గార్ట్, హనోవరువంటి పెద్ద నగరాల హోటళ్లలో ఒక్క గదికూడా అభ్యంకాదు. అందువల్ల యాత్రీకులను, ప్రేక్షకులను విరివిగా ఆకర్షించడానికిగాను, ఈ నగరాలలో హోటళ్ల నిర్మాణానికిఅనుమతులిచ్చారే విజ ఫుల్లు రాష్ట్ర మునిసిపల్ ప్రభుత్వాంకు అనేకం వస్తూ ఉంటాయి. ఇక నట్టడాలకు విదేశాల యాత్రికులుకూడా అనేకమంది వస్తూ ఉంటారు. వారు సౌకర్యాలు, ఆకర్షణలు విరివిగా ఉండే హోటళ్లనే కోరుతారు.

యుద్ధానంతరం పశ్చిమ జర్మనిలో రెండు హోటళ్ళు మాత్రమే నిర్మించారు. అందులో ఒకటి 270 పడకలు కలదాన్తో బెర్లిన్‌లో నిర్మించిన హిల్టన్ హోటలు, రెండవది 100 పడకలతో ఫ్రాంక్‌ఫర్ట్ (మెయిన్)లో నిర్మించిన ఇంటర్ కాంటినెంటల్ హోటలు. ఇవి రెండూ అమెరికా హోటళ్ల బృందానికి చెందినవి. అంతర్జాతీయ వాతావరణానికి నిలయాలుగా ఉన్న ఇవి సమాజంలోని ఉన్నతవర్గాలను ఆకర్షిస్తూ, పట్టణానికి ఒక ఆకర్షణగా ఉంటున్నవి. ఇంటర్నేషనల్ హోటల్ కార్పోరేషన్‌వారుకూడా పశ్చిమ జర్మనీ మార్కెట్టులో ప్రవేశించాలని అప్పుడే ప్రయత్నాలు చేస్తున్నారు. హోటళ్ల మనుతక్కువగా ఉన్న కారణాన వీరికి అధికార వర్గాల ప్రోత్సాహంకూడా లభిస్తున్నది.

దిగువ శాక్సనీ రాజధానికి హానోవరులో 270 పడకలుగల ఐ.హెచ్.సి. హోటలు నిర్మాణం అప్పుడే ప్రారంభమైంది. మ్యూనిక్, డుస్సెల్‌డార్ఫ్, హాంబర్గులలో నిర్మాణానికి సమాలోచనలు జరుగుతూ ఉన్నాయి. హాంబర్గులో స్థానిక హోటలు యజమానులు ఐ.హెచ్.సి.తో కలిసి పెక్కు అంతస్తులుకల హోటలు నిర్మాణాన్ని ఉద్దేశిస్తున్నారు. అయితే అనువైన స్థలం లభించనందున ఇదొక రూపం దాల్చలేదు. జర్మనీలో ఇదే చిక్కు సమస్యగా ఉందని ఐ. హెచ్.సి. ప్రతినిధి చెప్పాడు. హోటలు నగర మధ్యస్థంగా, వీలువదేటే సుందరమైన చోట ఉండడమేకాక, అది యాత్రీకులకు సకల సౌకర్యాలు సమకూర్చడంతోపాటు, నగరం, దాని పరిసరాలు చక్కగా కానవచ్చేదిగా ఉండాలి. కాని పశ్చిమ జర్మనీ నగరాలలో ఇలాంటి విశేష స్థలాలు లభించడంలేదు. చిరకాలం కింద టనే పట్టణంలోని రద్దీ ప్రాంతాలన్నీ వాటిని ఆక్రమించాయి.

అయితే పశ్చిమ బెర్లిన్ నగరం ఇందులో చేరదు. యుద్ధంలో దెబ్బతిని పోయిన విశాలమైన ప్రాంతాలు అందుబాటులో ఉన్నాయి. అందువల్లనే అక్కడ హిల్టన్ హోటలుకు దగ్గరలోనే, కొన్ని సంవత్సరాల కిందట హోటలు బెర్లిన్ నిర్మాణం జరిగింది. ఇంకా హోటలు వసతులు సమకూర్చడానికిగాను ఈ హోటలును విస్తరింపజేస్తున్నారు. 26 అంతస్తుల ఆకాశ హర్మ్యాన్ని నిర్మిస్తున్నారు. 700 పడకలతో ఈ హోటలు త్వరలోనే హిల్టన్‌నుమించి పోగలదు. దీనిలో 300 మందికి అనువైన నృత్య మందిరం, 93 మీటర్ల కైవారంతో నృత్యం చేయడానికి అనువైన టెర్రెస్‌తో రాత్రిపూట పనిచేసే రెస్టారాంట్‌తో కూడిన ఈ హోటలు దేశం మొత్తం యుద్ధానంతరం కాలంలో నిర్మించిన ఆధునిక హోటళ్లల్లో ఉత్తమమైనది కాగలదు.

అయితే జర్మనీ పాత హోటళ్ళు ఇంకా తమ పూర్వ ప్రతిష్ఠను నిలుపుకుంటూ ఉన్నాయని వేరుగా చెప్పనవసరంలేదు. యుద్ధంలో దెబ్బతినకుండా మిగిలిన వానిని మరమ్మతు చేశారు. ఆధునిక వసతులతో విస్తరింపజేశారు. అయినప్పటికీ వానాటికి పెరిగిపోతున్న యాత్రీకుల అవసరాలను అవి తీర్చలేక పోతున్నవి. —సిగ్నిఫ్ విఎన్. (యు. పి. ఎస్.)

## పాకిస్తాన్‌లో ప్రత్తిపై అమ్మకం పన్నురద్దు

రావల్‌పిండి జూన్ 24: ప్రత్తి పై అమ్మకాల పన్నును పాకిస్తాన్ ప్రభుత్వం రద్దు చేసింది.

# మద్రాసు వార్తలు

## నిరాహార దీక్షాపరుల అరెస్టు

మద్రాస్, జూన్ 25: ఇరాక్ ఉదయం నగర పోలీసులు కమ్యూనిస్టు నాయకుడు శ్రీ కె. బాలదండాయుధన్, రాష్ట్ర రవాణా వర్కర్ల యూనియన్ ఉపాధ్యక్షుడు శ్రీ కె. మురుగేశన్‌ను కస్టడీలోకి తీసుకున్నారు. వీరు జూన్ 22 నుండి లా కాలేజికి ఎదురుగా అచ్చాదన అమరుస్థానిని నిరవధికంగా నిరాహార దీక్ష ప్రారంభించారు. బస్సు వర్కర్లకు పెన్షనివ్వడంకు ఆమోదముతిగా ఈ నిరాహార దీక్ష ప్రారంభమైంది.

## టూరిస్టు కార్పరేషన్‌లు

మద్రాస్, జూన్ 24: రవాణా వసతి సౌకర్యాలను చూచేనిమిత్తము త్వరలోనే రెండు కార్పరేషన్‌లు ఏర్పడనున్నవి. ఇందుకు అవసరమైన శాసనము సిద్ధముగా వుంది. ఈ కార్పరేషన్‌లు పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలుగా వుంటాయి.

## బళ్లారి రాఘవ సంస్మరణ సభ

హైదరాబాద్, జూన్ 24: ఆంధ్రప్రదేశ్ సంగీతనాటక అకాడెమీ నిన్న బళ్లారి రాఘవ సంస్మరణ సభకు రవీంద్రభారతిలో జరిపినప్పుడు పలువురు కీర్తి శేషుల ప్రతిభకు, నాట్యకళా ప్రావీణ్యమకు జోహార్లు అర్పించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు శ్రీ కె.వి.సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు. ప్రముఖ్య లలితకళా ఉపన్యాసకులు శ్రీ పయోధ్ రచించిన శ్రీ బళ్లారి రాఘవ తెలుగు చిత్రపటాన్ని శ్రీ సుబ్రహ్మణ్యం ఆవిష్కరించారు. మేటినటులినా ఒక నాడు ఆంధ్రావనినంతను ఉర్రూతలూగించిన శ్రీ బళ్లారి రాఘవకు శ్రీ కల్లూరి సుబ్బారావు శ్రద్ధాంజలి ఘటించారు. శ్రీమతి కొమ్మూరి పద్మావతిదేవి శ్రీ బళ్లారి రాఘవను గూర్చి స్మరించారు. శ్రీ డి. వేణుగోపాలాచార్యులు రామాచార్యులు గారి నాట్యకళా నైపుణ్యాన్ని గూర్చి బహుధా స్తుతించారు. అకాడెమీ అధ్యక్షులు శ్రీ పసల సూర్యచంద్ర రావు రాఘవవర్ధంతి సంస్మరణ వర్ధంతి కళాకారులకు ఎంత ఉత్తేజకరమో ఎరుకపరచారు. సంగీతకార్యక్రమంతో సమావేశము ముగిసింది.

## దక్షిణ మండలంలో బియ్యం కంట్రోలు రద్దు: మద్రాసు పత్రికల వ్యాఖ్య

మద్రాస్, జూన్ 24: ఆంధ్రప్రదేశ్ మద్రాసులో సెకరణ లేవీను రద్దుచేయాలని కేంద్ర ఆహారమంత్రి చేసిన ప్రకటన పత్రికల వర్తకులకు సంతోషము కలిగించింది. అయితే ఇందువలన తక్షణము ధరలు ఏమీ తగ్గక పోవచ్చని అనుకుంటున్నారు. అయితే ధరలు ప్రస్తుతపు స్థాయిలో నిలబడవచ్చును.

ఇది ఇల్లాపుండగా ఆహారధాన్య వ్యాపారస్థులు ఏర్పాటుపట్ల వర్తకులకు ఆందోళనను వ్యక్తముచేస్తున్నది. కార్పరేషన్ మరో రూపములో సేకరణను ప్రారంభిస్తుదేమోనని అనుమానిస్తున్నారు.

## విద్యుచ్ఛక్తి కోత మరో వారంరోజులు పొడిగింపు

మద్రాస్, జూన్ 24: వాతావరణ పరిస్థితులు మారినందుకు రెండు మూడు రోజుల్లో విద్యుచ్ఛక్తి కోతను తీసివేయవచ్చని ఎలక్ట్రిసిటీబోర్డు అధికారులు ఆశిస్తూ వచ్చుతున్నారు. కాని జూన్ 17 వ తేదీ ప్రకటనద్వారా అమలు జరిపిన విద్యుచ్ఛక్తి కోతను వేటినండి మరొక వారమురోజులు పొడిగించారు.

## మద్రాసులో వర్షపు జల్లు

మద్రాస్, జూన్ 25: మద్రాస్ నగరము: నగర పరిసరాల్లో నిన్నసాయంత్రము కొద్ది పాటి జల్లులు పడ్డాయి. మీనంబాక్కములో నిన్న సాయంత్రము 5-30 నుండి 8-30 వరకు 5.7 మిల్లిమీటర్ల వానపడింది.

## మద్రాస్ మార్కెట్

### వెండి ధరలు

మద్రాసు, జూన్ 25:

| | |
|---|---|
| వెండి కిలోగ్రాం | రు. 254.00 |
| వెండి చిల్లరధర (10 గ్రాములు) | రు. 2.57 |

### వేరుశెనగ మూడి

| | |
|---|---|
| మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా (100 కిలోగ్రాములు) రెడి | రు. 233.00 |
| వేరుశెనగ పిండి (72 కిలోగ్రాముల బస్తా) | రు. 34.00 |
| అముదం (100 కిలో గ్రాం) తిరువత్తూరు | రు. 149.00 |
| వేరుశెనగ తాయులు 80 కిలోగ్రాం | |
| బోల్డు సుపీరియర్ కోడ్ పట్టాణి | రు. 98.00 |
| కొబ్బరిమూడి (16.5 కిలోగ్రాం) | |
| క్విలన్ యం. యస్. | రు. 49.00 |
| ఆలోవ్ | రు. 48.00 |
| రాజా | రు. 48.00 |

## మార్కెట్ ధరలు

### హైదరాబాదు

హైదరాబాద్, జూన్ 25: శ్రీ కొత్వాల్ సీతయ్యగుప్త, ఆప్కాన్‌గంజ్ హైదరాబాదు.

| | |
|---|---|
| 11. తెల్ల జొన్నలు | 62/63 |
| 12. దాసి జొన్నలు | 52/54 |
| 13. పచ్చ జొన్నలు | 52/53 |
| 14. వనుపు | 140/153 |
| 15. కందులు | 88/91 |
| 16. ఎర్రకందులు | 80/85 |
| 17. పెసలు | 80/86 |
| 18. మినుములు | 65/67 |
| 19. లంకలు | |
| 20. శనగలు | 69/70 |
| 21. ఉలవలు | 43/44 |
| 22. చిలుము | 70/85 |
| 23. మిర్చి | 170/213 |
| 24. చింతపండు | 81/102 |
| 25. ఉల్లిగడ్డ | 20/23.50 |
| 26. గోధుమలు | 88/96 |
| 27. ఎర్రగోధుమలు | |
| 28. మక్క గోధుమలు | 82/83 |
| 29. కుసుమలు | 65/66.50 |
| 30. నువ్వులు | 140/155 |
| 31. ఇలాతి పలుకు చిన్నవి | 95/104.00 |
| 32. ఇలాతి నువ్వు పెద్దది | 130/135 |
| 33. ఆముదాలు | 73/74 |
| 34. పత్తి గింజలు | 37.50/45 |
| 35. జూనె | 23.25/24 |
| 36. పెద్ద కందినువ్వు | 120/125 |
| 37. చిన్న కందినువ్వు | 115/118 |
| 38. పెనరనువ్వు | 90/92 |
| 39. శివగనువ్వు | 78/84 |
| 40. సీన శివగనువ్వు | 115/118 |
| 41. మినువ్వు | 96.00/97 |
| 42. లరక నువ్వు | |
| 43. ధనియాలు | 185/200 |
| 44. ఇలాతికాయ. | |

### వెండి మార్కెట్

హైదరాబాద్, జూన్ 25: నుముదాల రామాపురంగారి చంద్రయ్య వెండి బంగారపు వర్తకులు, సిద్ధియాంబర్ బజార్, హైదరాబాదు, ఫోన్ నంబరు: 42080.

1. వెండి 1 కిలోగ్రాము రు. 245—00
2. వెండి 10 గ్రాములు రు. 2—50

### న్యూయార్క్ ప్రత్తిమార్కెట్

న్యూయార్కు, జూన్ 24: అక్టోబరు నాయిదా ధరలు నేడు ఇలా వున్నవి:

| | |
|---|---|
| ప్రారంభం ధర | 31-20 |
| ముగింపు ధర | 31 30 |

## అభ్యర్థి జయాల్ సింగ్

చండీఘడ్, జూన్ 24: శ్రీ ప్రతాప్‌సింగ్ కైరాన్‌ను బలపరచేవారు పేదిక్కడ సమావేశమై మాజీ ఉపమంత్రి, ప్రముఖ కాపు నేతృత్వం జాన్ జయాత్‌సింగ్ పేరుమీద రాష్ట్ర ముఖ్యమంత్రి పదవికి ప్రతిపాదించాలని నిర్ణయించారు. శ్రీ సర్దార్ సింగ్ యిద్దరుకు వచ్చినప్పుడు పై నిర్ణయం తెలియజేస్తారు.

నిన్న కైరాన్‌వర్గంవారు డాక్టర్ గోపీచంద్ భార్గవా, శ్రీ కపూర్‌సింగ్‌ల పేరు సూచించి వున్నారు.

శ్రీ దర్బారాసింగ్ అనుయాయులుఅయిన శ్రీ ముఖ్యమంత్రి పదవికి బలపరచవలసినవారు. కైరాన్ మోహన్‌లాల్ రాణానూ ఆనంతరం తమవర్గ బలిమి పెరుగుతున్నదని వీరంటున్నారు.

# ఆకాశవాణి

[తెలుగు వార్తలు: ఉ॥ 7; మ॥ 1-50; సా॥ 7; ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8; మ॥ 1-30; సా॥ 6; రా॥ 9.]

### శనివారం, జూన్ 27

### హైదరాబాద్ - ఎ

(405.4 మీటర్లు)

ఉ. 6-30 సుప్రభాతం 6-45 భక్తి గంజరి 7-15 సంకీర్తనం 7-30 సితార్. భీమశంకరరావు: హిందూస్థానీ గాత్రం 7-45 బృంద గానం 8-15 విజయవాడ వరె.

మ. 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 రేడియో కళాశాల 1-30 స్వర వల్లరి: వాద్యచిత్రం 2-00 బి వరె. 3-30 బాలానందం.

సా. 6-00 స్థానిక వార్తలు 6-20 నవరస్ 7-15 పూజలే 7-30 చిత్రసీమ 7-45 శనివారాలు నాటిక 8-00 ప్రసంగం (ఉర్దూ) 8-10 బి వరె 9-30 (ఢిల్లీ నుండి రిలే) 11-05 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి, జనగణమన.

### హైదరాబాద్ (బి)

కడప

(265.5 మీటర్లు)

విశాఖపట్నం

(322.6 మీటర్లు)

సా. 6-00 నుండి రా. 9-30 వరకు

(89.42 మీటర్లు)

ఉ॥ 6-30 ఎ వరె 7-45 ప్రసార సమాప్తి.

(49.02 మీటర్లు)

8-00 ఎ వరె

(42.02 మీటర్లు)

మ॥ 12-30 ఎ వరె 2-00 వీణ: వీణయద్వాంసుడు. 3-30 ఎ వరె

(60.12 మీటర్లు)

సా॥ 6-00 ఎ వరె 6-20 గ్రామస్థుల కార్యక్రమం 7-30 ఎ వరె 8-00 నేడు నూరి కృష్ణమూర్తి 8-30 ఎ వరె 9-30 ఎ॥ 11-05 ప్రసారసమాప్తి, జనగణమన.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ 6-30 శుభోదయం 6-45 భక్తి రంజని: 7-20 సంగీత శిక్షణ 7-30 వాద్యబృందము 8-15 ప్రాంజలి 8-30 కె. ఎస్. వెంకటరామన్.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాద్‌నుండి రిలే) 1-00 కె. ఎస్. వెంకటరామన్ 2-00 బొమ్మరిల్లు.

సా. 6-00 స్థానిక వార్తలు 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-30 పుష్కర సమీక్ష 7-45 (హైదరాబాద్‌నుండి రిలే) 8-00 కల్పిత 8-45 లలిత సంగీతం 9-30 (ఢిల్లీనుండి రిలే) 11-05 ప్రసార సమాప్తి.

### మద్రాస్ (ఎ)

(416.7 మీటర్లు)

ఉ॥ 6-45 మంగళగానం 7-00 తుది స్ప్రాడల్‌గల్ 7-30 అన్. శ్రీనివాస్ 8-00 మధురగీతం.

మ॥ 1-00 కదంబం 1-30 గానమంజరి 1-50 గీతమంజరి 2-10 వాద్య గోష్ఠి 2-25 ఎన్. ప్రేమ.

సా॥ 5-30 కున్నక్కుడి ఎన్. వైద్యనాథన్: వయొలిన్ 6-20 గ్రామస్థులకు (తమిళం) 7-30 శరణ కమలాలయం సంగీత నాటిక 8-40 వాద్యసంగీతం 9-00 చిత్రగానం 9-30 (ఢిల్లీనుండి రిలే) 11-00 ప్రసారసమాప్తి.

### మద్రాస్ (బి)

(211.3, 60.98 మీ.)

ఉ॥ 6-45 ఎ వరె 7-15 సుప్రభాతం 7-30 ఎ వరె.

(211.3, 41.90 మీటర్లు)

మ॥ 1-00 ఎ వరె 1-40 గీతమంజరి 3-30 ముత్తుక్కుమారియల్ పిల్లలకు,

(211.3, 60.98 మీటర్లు)

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతం 6-05 ఎ వరె 6-20 వాతావరణ వార్తలు (ఆంగ్లం) 6-35 కున్నక్కుడి ఎన్. వైద్యనాథన్: వయొలిన్ 7-15 వ గీతమాల 7-30 ఎ వరె 8-30 ఎన్. శ్రీనివాస్ 9-45 పాశ్చాత్య సంగీతం 11-05 ప్రసార సమాప్తి.

## ఉస్మానియా బి. టెక్ ఫలితాలు

హైదరాబాద్, జూన్ 24 : 1964 మార్చి-ఏప్రిల్ నెలలలో జరిపిన బి. టెక్ 1, 2, 3, 4, మరియు 5వ (ఇంటి గ్రేడ్) పరీక్షలలో క్రింది నంబర్లుగల అభ్యర్థులు ఉత్తీర్ణులైనారు:

### బి. టెక్-I

1 2 3 4 6 7 8 9 12 13 14 15 16 19 20 23 24 26 27 28 30 32 33 34 35 36 37 39 43 46 49 52 53 54 56 59 62.

క్రింది నంబర్లుగల అభ్యర్థులు పరీక్ష పూర్తి చేసుకున్నారు : 63 67 68 69 70 71 73.

క్రింది నంబర్లు గల అభ్యర్థులు బ్రాకెట్లలో సేర్కొన్న సబ్జెక్టులలో తప్పిపోయారు; పైతరగతికి పోయేందుకు అనుమతింపబడే వారు. తప్పిన సబ్జెక్టులలో ఉత్తీర్ణులు కావిదే పైతరగతి పరీక్షకు కూర్చోడానికి వీరి అనుమతించరు. (పి—ఫిజిక్స్; సి—కెమిస్ట్రీ, ఇ—ఇంగ్లీషు, ఎం.—మేథమెటిక్స్)

| | |
|---|---|
| 5 | (సి, పి) |
| 11 | (పి, పి) |
| 17 | (ఇ, పి) |
| 18 | (పి) |
| 22 | (పి) |
| 25 | (ఎం, పి) |
| 31 | (ఇ, పి) |
| 38 | (పి) |
| 40 | (ఇ, పి) |
| 41 | (పి) |
| 42 | (ఇ, పి) |
| 45 | (పి, పి) |
| 47 | (ఇ. పి) |
| 48 | (", పి) |
| 50 | (పి, పి) |
| 56 | (పి, పి) |
| 57 | (ఇ, పి) |
| 61 | (ఇ, పి) |
| 245 | (పి) |

### బి. టెక్-II

74 75 76 77 79 80 81 83 85 88 89 92 93 94 97 99 100 01 03 04 05 07 08 13 14 15 16.

క్రింది నంబర్లుగల అభ్యర్థులు పరీక్ష పూర్తి చేసుకున్నారు : 117 18 19 20 21.

క్రింది నంబరు గల అభ్యర్థులు బ్రాకెట్లలో సేర్కొన్న సబ్జెక్టులలో తప్పిపోయినారు. వీరు పైతరగతికి పోయేందుకు అనుమతింపబడే వారు. తప్పిన సబ్జెక్టులలో ఉత్తీర్ణులు కావిదే పైతరగతి పరీక్షకు కూర్చోదానికి వీరి అనుమతించరు.

| | |
|---|---|
| 78 | (ఎం, పి) |
| 87 | (ఇ) |
| 90 | (ఇ) |
| 91 | (ఇ) |
| 95 | (పి, పి) |
| 96 | (ఎం, పి) |
| 98 | (ఎం) |
| 102 | (ఇ) |
| 106 | (ఇ, ఎం) |
| 109 | (ఎం) |
| 110 | (ఎం) |
| 111 | (ఇ, ఎం) |
| 112 | (ఇ) |

### బి. టెక్-III

122 23 24 25 26 27 28 29 30 31 32 33 34 35 36 37 38 39 40 41 42 43 44 45 46 47 48 49 50 51 52 53 54 55 56 57 58 59 60 61 63 64.

గమనిక : 167 నంబరు గల అభ్యర్థి పరీక్ష పూర్తిచేసుకున్నారు.

క్రింది నంబర్లుగల అభ్యర్థులు బ్రాకెట్లలో సేర్కొన్న సబ్జెక్టులలో తప్పిపోయారు. ఈ సబ్జెక్టులలో ఉత్తీర్ణులవ్వనిదే పైతరగతి పరీక్షను కూర్చోరాదు:

162 (ఎం, పి), 165 (ఎం, పి) 166 (ఎం, పి).

### బి. టెక్ IV

168 69 70 71 73 74 75 76 77 78 79 80 81 82 84 85 86 87 88 89 90 91 92 93 94 95 96 97 98 99 200 02 03 04 05 06.

### బి. టెక్ V

212 నంబరు అభ్యర్థి శ్రీ విజయరాఘవన్ ప్రతిభావంతముగా ఉత్తీర్ణుడయ్యారు.

ప్రథమశ్రేణి : ప్రతిభానుక్రమంగా : 227 235 229.

ద్వితీయశ్రేణి : 207 08 09 10 11 13 14 15 16 17 18 19 20 21 22 23 24 25 26 28 30 31 32 33 34 36 37 38 39 40 41 42 43 44.

## మలేషియాతో తగాదా

### సుకర్నో ధైర్యం

జకార్తా, జూన్ 24 : మలేషియాతో తగాదాలో తాను ఒంటరుడను కాదనితమను వందలు వేలు లక్షలు స్నేహితులు ఉన్నారని ఇండోనేషియా అధ్యక్షుడు శ్రీ సుకర్నో ఇప్పుడు పిరుల స్మృతిచిహ్నానికి ప్రారంభోత్సవం చేస్తూ అన్నారు.

ఈ స్మృతి చిహ్నాన్ని రష్యా నిర్మించింది. రష్యా ప్రథమ ఉప ప్రధాని శ్రీ మికోయాన్ కూడా ఈ ఉత్సవానికి హాజరైనారు. ఈ సందర్భంలో మాట్లాడుతూ శ్రీ సుకర్నో ఇట్లా అన్నారు: మలేషియాను ఆణచడానికి మేము స్నేహితులను కూర్చుకుంటున్నాము. ప్రగతి దేశాలన్నింటి సహాయాన్ని అర్థిస్తున్నాము. రష్యా మాకు సహాయం చేస్తానన్నది. ఈ అండతో సామ్రాజ్యవాదుల సమిష్టి శక్తిని మేము ఎదుర్కొంటాము".



సైనిక తపాలాశాఖ ఇటీవల నీఫాలోని అగ్రస్థావరాలకు సంచార శకటాలను పంపి, జవహర్‌లాల్ నెహ్రూ స్మారక తపాలా బిళ్లలు అమ్మించింది. జవానులు బారులుతీరి నిల్చుని ఆ బిళ్లలు కొనుక్కుంటున్న దృశ్యం.

## విదేశాలకు సహాయం

### అమెరికా ప్రజాసభ ఆమోదం: జాన్సన్‌కు ప్రథమ విజయం

వాషింగ్టన్, జూన్ 24: వర్తమాన సంవత్సరంలో విదేశాలకు సహాయం చేయడం కోసం వినియోగానికిగాను 3.3 బిలియన్ డాలర్లను అమెరికా ప్రజా ప్రతినిధి సభ తాలూకు ద్రవ్య వినియోగ ఉపసంఘం మంజూరు అనుమతించింది.

ఇది ఈ వ్యవహారంలో శ్రీ జాన్సన్‌కు ప్రథమ విజయంగా పరిగణింపబడుతున్నది.

శ్రీ జాన్సన్ ప్రభుత్వం అడిగిన మొత్తంలో 200 మిలియన్ డాలర్లను ఈ ఉప సంఘం తగించింది. గాని, సైనిక సహాయం కోసం అయిన మొత్తాలలో సగం తగ్గించ లేదు. అడిగిన మొత్తాన్ని అడిగిన విధంగా ఆమోదించింది.

కాంగ్రెస్ అయితే 3.5 బిలియన్ డాలర్ల మొత్తాన్ని ఈ రోజే మరియు కార్యక్రమం ప్రకారం సమకూర్చుకోవడం గాని, అధ్యక్షుడు ఫ్రాంక్ చర్చకు వస్తేనే ఈ మొత్తాలను కొంచెం ఇటూ అటూ చేయడం మామూలుగా వస్తున్నది అనేదే ఆధారం ఈ 3.3 బిలియన్ డాలర్ల సద్వినియోగం ఈ ఉపసంఘం 7—5 ఓట్లతో ఆమోదించింది.

## పూంచ్ ప్రాంతం స్థావరాలపై కాల్పులు

### జూన్ 22 న పాక్ సైన్యం దురంతం

న్యూఢిల్లీ, జూన్ 24: పూంచ్ ప్రాంతంలో మన స్థావరాలపై జూన్ 21 నాడేగాక, జూన్ 22 న తెల్లవారుజామున కూడా పాకిస్తాన్ సైన్యాలు కాల్పులు సాగించినట్లు ఇక్కడకు అందిన వర్తమానాన్ని బట్టి తెలుస్తున్నది.

జూన్ 22 న కాశ్మీరా ప్రాంతంలోఉన్న భారత స్థావరాలపై గూడా పాక్ సైన్యం కాల్పులు సాగించింది.

కాని ఇందువల్ల నష్టం ఏమీ జరగలేదు.

ఈ కాల్పుల విషయమై సమితి పరిశీలకులకు లేఖ వ్రాయాలని అందజేయబడింది.

## కొత్త ఫ్యాక్టరీలు నిర్మించి ఉక్కుఉత్పత్తిని పెంచాలి

### అనంతపురం పౌరసన్మాన సభలో కేంద్రమంత్రి శ్రీ సంజీవరెడ్డి ఉద్ఘాటన

(స్వకీయ విలేఖరి)

అనంతపురం, జూన్ 24 : " ఇప్పుడు దేశంలో తయారయ్యే ఉక్కు దేశావసరములకు చాలదు. కొత్త ఫ్యాక్టరీలను నిర్మించి ఉక్కు ఉత్పత్తిని అధికం చేసుకోవాలి." అని కేంద్ర ఉక్కు, గనుల మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి చెప్పారు.

గత ఆదివారం సాయంత్రం ఉక్కుడి లలిత కళా పరిషత్తు ఆవరణలో స్థానిక పురపాలక సంఘం వారు పౌర సన్మానము జరిపిన సందర్భంగా సమాధానమిచ్చిన పట్రనములకు సమాధానమిస్తూ శ్రీ సంజీవ రెడ్డి ఇంకా ఇలా అన్నారు :

" అనేక ప్రాంతములు నుండి మన ప్రజలు ప్రదేశములలో ఉద్యమము ఇనుములు రెడు పుడు అల్పుల ఫ్యాక్టరీలు నెలకొల్పబడిన విద్యుదుత్పత్తి సమస్య వచ్చునది. ఇది ఆశల భారత సమస్య. ఆ దృష్టిలోనే నిర్ణయము తీసుకొనవలసి యుండును. విశాఖపట్నం, హోస్పేట, గోవా మొదలగునవి కొన్ని ప్రాంతములు. ఇటలిలో దొరకు ఖనిజము శుద్ధమైనదని తెలియు చున్నది. కాబట్టి బాగా పరిశీలించిన మీదట విధాన నిర్ణయం జరుగుతుంది. ఇదంతయు క్షుణ్ణముగా అవగాహన చేసుకొనుటకు కొంత కాలము పట్టును. నా కిచ్చిన ఈ బాధ్యత సక్రమంగా నిర్వహిస్తే సంతోషిస్తాను. ఆంధ్ర దేశానికి అనంతపురానికి కీర్తి తెచ్చుటకు ప్రయత్నిస్తాను.

ఆంధ్ర ముఖ్యమంత్రిగా నున్నప్పుడు ఇరుగు పొరుగు రాష్ట్రములలో తగాదాలు, కాంగ్రెసు వారిలోనే అంతః కలహాల వల్ల కొంత జంకితిని. కాని దైవ సహాయంతో సమాలోచనలతోనే అన్నిటిని పరిష్కరించుకో గలిగితిని. కాంగ్రెసులోని కలతలు తొంగించి పోటీలు పడకుండా చేయ గల్గితిని.

ఈ సన్మానములు ప్రజా ప్రేమకు నిదర్శనములు. వారిచ్చిన గౌరవమును నిల్పుకుందుకు ప్రయత్నిస్తాను.

ముఖ్యమంత్రి పదవి వదలుకొన్న తర్వాత స్వగ్రామం చేరి వ్యవసాయ చేయ తలపెట్టి అందుకు సన్నద్ధమగు చుండగా పిడుగు వంటి వార్త అందినది. భారత జాతి ఏకైక నాయకుడు జవహర్ లాల్ నెహ్రూ మృతిలో తలపని తలంపుగా చరిత్రలో భయంకర సంఘటన జరిగినది. ఆయన చావు పుణ్యమైనది ఆకస్మికమైనది. లోగుట్టెరిగి చిరకాలము జీవించుట కంటే అనాయాస మరణము మేలు కదా. ఆయన మరణమునకు ముందే ప్రమాదస్థితి తెలియుటనే ఏకాకిగా కాశ్మీరు కర్యాలు ఇవ్వ అయిన నుండి హైదరాబాదు చేరి విమానాశ్రయంలో ఢిల్లీ వచ్చి చేరిన. ఆయన మరణ జరిగిన వార్త దరిలోనే తెలిసెను. ఆయన మృతి దేశమునకైన విశ్వానికి ఈ అలుపరను తగినదు. ఢిల్లీలో ప్రజలు, నానా దేశ ప్రతినిధులు అలయనకై తూచిన ప్రేమ గౌరవముల వర్ణనాతీతము. అట్టిది మహా మహులకే లభ్యము కాగలదు. దర్శనమునకై కూడి లక్షలాది ప్రజా సమ్మర్దమును కంట్రోలు చేయుటయే అసాధ్యమాయెను. త్రొక్కిడిలో అనేకులు చనిపోయారు. ప్రజాసామ్యమే ప్రమాదస్థితికి వచ్చినట్లుగనుపడెను. అందరి నోళ్లలోను నెహ్రూ తర్వాత ఎవరు ? ఏమి చేయవలెను ? మాటయే. దేశ దేశాలవారు ఈ ప్రశ్నే వేశారు. మన నాయకులు గూడా దానికి సమాధానము లేక అయోమయములో పడిరి. భవిష్యత్తు అగమ్యగోచరంగా తోచెను. నెహ్రూ గారినే ఆ విషయము అనేకులు ప్రశ్నించి యుండిరి. కాని ప్రజా సామ్యవ్యవస్థలో అకుంఠిత విశ్వాసము గల ఆయన తర్వాతి నాయకుని సూచించుట సముచితమగాదనియు ప్రజలే నిర్ణయించు కొందురని భావించిరి. ఆయన ప్రపంచ నాయకులలో అగ్రగామిగా పరిగణింప బడెను. ఆ మహా వృక్షము క్రింద ఇతరులు బయట పడలేదు. భువనేశ్వర్ కాంగ్రెసులోనే ఆయన స్థితి అనుమానింప బడెను. కాని క్రమేపి తేరుకొని తర్వాత తన కార్య భారము కొంత పడలించుకొని శ్రీ శాస్త్రి గారికి అప్పజెప్పిరి. ఆయన లేని లోటు కనపడింది. సర్వరాజ్యము జారి పోతుందేమనిపించింది. దేశ రక్షణ ఎట్లా అని భయము వేసినది. దేశ సేవలో జైళ్ళకు వెళ్లినవారు లక్షలకున్నారు. ఆ సమయంలో కాంగ్రెసు నాయకులు ప్రదర్శించిన సార్థకాత్మకము ఐకమత్యము మాకు ధైర్యం కల్గించినది. దేశ రక్షణ నాయకుని ఏకగ్రీవ ఎన్నికదృష్టిలో నుంచుకొని ప్రయత్నించితిమి. శాస్త్రిగారు ప్రధానిగా ఎన్నుకోబడిరి. 8వ తేదీ వరకు నేను కేంద్రమంత్రి యగుదునని అనుకోలేదు. తిరుగు ప్రయాణ సమయమున నాకు ఫలానా శాఖ యని నిర్ణయించి తెలియచేసిరి. ఇది తలపని తలంపుగా దైవికంగా వచ్చినది. దీనిని చక్కగా నిర్వహింపగలనా యని నాకేం తెలియ చేసిరి. ఇది తలపని తంపుగా దైవికంగా వచ్చినది. దీనిని చక్కగా నిర్వహింప గలయని నాకే సందేహము. భగవంతునిపై భారము వేసి, ప్రజల ఆశీర్వాద బలము ప్రయత్నిస్తాను.

అంతకు ముందు పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ డి. సి. నరసింహులు శెట్టి సన్మాన పత్రమును చదివి, రజత పేటికలో నుంచి మంత్రి శ్రీ సంజీవ మంత్రి శ్రీ సంజీవరెడ్డికి సమర్పించారు. భారత సేవక్ సంఘం తరపున శ్రీ సేలు మాధవన్, జిల్లా కాంగ్రెసు సంఘమ సంఘము తరపున శ్రీ ఎ. వెంకటరెడ్డి (కార్యదర్శి), భారతీయ జనసంఘ్ జిల్లా కమిటీ కార్యదర్శి శ్రీ సంజయ్య గార్లు పత్రమలను విజ్ఞాపనా పత్రములను మంత్రికి సమర్పించారు. శ్రీ నీలకం పురం శ్రీ రామిరెడ్డి (ఎం. పి.), శ్రీ ఉస్మాన్ అలీఖాన్ గార్లు శ్రీ సంజీవరెడ్డి ప్రజ్ఞను కృషిని ప్రశంసిస్తూ ప్రసంగించారు.

పురపాలక సంఘ సభ్యుడు శ్రీ టి. బయన్న వందన సమర్పణ చేశారు. రాత్రి మున్సిపల్ జాబితీ హాలులో శ్రీ డి. సి. నరసింహులు శెట్టి జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ జె. సి. నాగిరెడ్డి, శ్రీ మేడా రామయ్య గార్లు శ్రీ సంజీవ రెడ్డి గారికి విందు చేసి గౌరవించారు.

## మండలి సభ్యులకు ఛాంబర్ ఉత్తరాలు

విక్యరాజ్యసమితి, జూన్ 24 : దక్షిణ ఆఫ్రికాపై తీసుకోదగు చర్యలనురించి పరిశీలన చేసేందుకుగాను నిపుణులను నియమించవలసిందిగా కోరుతూ సమితి కార్యదర్శి శ్రీ ఛాంబర్ భద్రతామండలిలో సభ్యత్వంవున్న 11 రాజ్యాల ప్రభుత్వాలకు ఉత్తరాలు వ్రాసినట్లు తెలుస్తున్నది. ఈ పని త్వరగా పూర్తి కావాలనిగూడా ఆయన ఇందులో సూచించారు.

| జిల్లా | మొత్తం పంచాయతీలు | ఏకగ్రీవంగా ఎన్నికైన సభ్యులు | సర్‌పంచ్ | సభ్యులు సర్‌పంచ్ కలసి |
|---|---|---|---|---|
| నిజామాబాద్‌సిటీ | 735 | 348 | 635 | 327 |
| మెదక్ | 610 | 197 | 521 | 186 |
| ఖమ్మం గోదావరి | 845 | 411 | 713 | 391 |
| అనంతపురం | 755 | 303 | 601 | 288 |
| కరీంనగర్ | 670 | 368 | 593 | 341 |
| కృష్ణా | 837 | 309 | 606 | 299 |
| నెల్లూరు | 395 | 242 | 353 | 232 |
| కడప | 612 | 242 | 497 | 238 |
| నెల్లూరు | 1056 | 366 | 844 | 257 |
| శ్రీకాకుళం | 1453 | 840 | 273 | 807 |
| ఆదిలాబాద్ | 470 | 276 | 415 | 272 |
| ఖమ్మం | 385 | 196 | 269 | 166 |
| కర్నూలు | 911 | 442 | 834 | 428 |
| వి. గోదావరి | 666 | 303 | 556 | 292 |
| విశాఖ | 1145 | 786 | 1000 | 756 |
| చిత్తూరు | 1064 | 545 | 797 | 522 |
| గుంటూరు | 1024 | 265 | 791 | 250 |
| వరంగల్లు | 560 | 253 | 473 | 238 |
| నిజామాబాద్ | 481 | 234 | 328 | 192 |
| నల్గొండ | 649 | 218 | 487 | 201 |
| మొత్తం | 15,223 | 7,144 | 12,586 | 6,683 |

ఈ పంచాయతీ ఎన్నికలలో మరొక విశేషమేమన 13 పంచాయతీలు అంతా స్త్రీలే సభ్యులుగా ఎన్నికైనారు. ఈ విషయంలో నల్గొండ ముందంజగా వుంది.

## భారత్ కమ్యూనిస్టు పార్టీలో చీలికలు

### 'ప్రావ్దా' ఆందోళన

మాస్కో, జూన్ 24: భారత కమ్యూనిస్టు పార్టీలో ప్రాదుర్భవిల్లిన చీలికల ప్రమాదాన్ని గూర్చి కమ్యూనిస్టు పార్టీ పత్రిక ప్రావ్దా ఆందోళనకు వ్యక్తం చేస్తుంది.

భారత కమ్యూనిస్టు పార్టీలో అతివాద వామపక్షం అంటూ ఒకటి బయలుదేరి, ఆ పార్టీలో ఈ చీలికల తెచ్చి పెడుతున్నదన్న వార్తను ప్రావ్దా ప్రకటించింది.

శ్రీ నంబూద్రిపాద్ శ్రీ జ్యోతిబాసు, మొదలైనవాళ్లు ఇట్లా పార్టీ పట్ల విరోధ వైఖరిని వహించడాన్ని ప్రావ్దా విమర్శించింది. విదానాన్ని వ్యక్తం చేసింది.

## దాల్ సరస్సుదగ్గర నెహ్రూ పేర పార్కు

శ్రీ నగర్, జూన్ 23: శ్రీ నెహ్రూ స్మారకార్థం డాల్ సరస్సు దగ్గర చిన్న పిల్లలకు ఒక పార్కును నిర్మించడానికి కాశ్మీర్ ప్రభుత్వం నిశ్చయించింది.

## 200 గజాల మంచుగడ్డ

జమ్ము, జూన్ 23: పీనాడ్ పదిలో 200 గజాల పొడవు ఉన్న మంచు గడ్డ కొట్టుకు వస్తున్నది. దానిని జమ్ము ప్రాంతంలోపొదార్ పర్వత ప్రాంతాలలో ఆ నది ఒడ్డున నివసిస్తున్న ప్రజలు చూచారు. దీని మూలంగా నదిలో నీటి మట్టం పెరిగింది.

# జూలై 1 నుండి కొత్తపంచాయితీల పరిపాలన ప్రారంభం

### పంచాయితీరాజ్య కమిషనర్ చే ఎన్నికల ఫలితాల సమీక్ష

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 24 : 'ఎన్నికల్లో ఏర్పడిన ఏకాభిప్రాయం ప్రభావము గ్రామ పరిపాలనపైన, పౌరుల జీవనముపైన, అభివృద్ధిపైన వుంటుంది' అని పంచాయితీ ఎన్నికలను సమీక్షించిన ప్రభుత్వ కార్యదర్శి శ్రీ ఎ. కృష్ణస్వామి అయ్యంగార్ అన్నారు.

ఏకగ్రీవముగా వ్యవహరించుటవలన అందరి యొక్క సహకారము లభించే వాతావరణము ఏర్పడుతుంది. విశ్వాసపాత్రత్వ తీర్మానాలకు అవకాశాలు తగ్గి తత్ఫలితముగా పంచాయితీ కార్యనిర్వాహణలో సుస్థిరత ఏర్పడుతుంది. సమాజాభివృద్ధి కార్యక్రమాలను, తదితర ప్రజాసేవా కార్యక్రమాలను అమలు జరుపుటకు పంచాయితీలకు మంచి అవకాశము లభిస్తుంది.

ప్రస్తుతము రాష్ట్రంలో 15,223 గ్రామపంచాయితీలు వున్నాయి. దాదాపుబన్నింటిలో ఎన్నికలు జరిగాయి. కొత్తగా ఎన్నికైన సభ్యులు సర్పంచులు జూలై 1 నుండి పదవి లోకివచ్చి అయిదేళ్లపాటు వుంటారు. ఏకగ్రీవముగా ఎన్నిక జరిగిన 6633 పంచాయితీలకు బహుమతులు లభిస్తాయి. బహుమతి ప్రదానము సుమారు 2.5 కోట్లు ఖర్చు అవుతుంది. నగదురూపములో ఇవ్వజూపబడినప్పటికీ ప్రజోపకరమైన కార్యక్రమాల అమలుకు వినియోగించవలసిందిగా కోరవచ్చును.

ఏకగ్రీవముగా ఎన్నికలు జరిగిన పంచాయితీలకు సంబంధించిన వివరాలు:

| | |
|---|---|
| నిజామాబాద్ | 348 |
| మెదక్ | 197 |
| ఖమ్మం గోదావరి | 411 |
| అనంతపురం | 303 |
| కరీంనగర్ | 368 |
| కృష్ణా | 309 |
| గోదావరి | 242 |
| కడప | 242 |
| నెల్లూరు | 366 |
| శ్రీకాకుళం | 840 |
| ఆదిలాబాద్ | 276 |
| ఖమ్మం | 196 |
| కర్నూలు | 442 |
| వి. గోదావరి | 303 |
| విశాఖ | 786 |
| చిత్తూరు | 545 |
| గుంటూరు | 265 |
| వరంగల్లు | 253 |
| నిజామాబాద్ | 234 |
| నల్గొండ | 218 |

## శాస్త్రితో చాలిహా, ఆవో చర్చలు

న్యూఢిల్లీ, జూన్ 24 : అస్సాం ముఖ్యమంత్రి శ్రీ చాలిహా, నాగాలాండ్ ముఖ్యమంత్రి డా॥ సీలు ఆవోలు నేడు ప్రధాన మంత్రి శ్రీ శాస్త్రిని కలుసుకొని నాగాభూమి శాంతి సంఘం వ్యవహారాలను గూర్చి చర్చించారు.

## బాంబుల విధ్వంసం

### అంచెలవారీ కార్యక్రమానికి రష్యా సుముఖత

జనీవా, జూన్ 24: బాంబుల విధ్వంసానికి అమెరికా సూత్రప్రాయంగా అంగీకరిస్తే అయితే అంచెలవారీగా బాంబులను రష్యా నష్టపరిచేందుకు సిద్ధమే ఉప విదేశాంగ మంత్రి వాలెరియన్ జార్జిన్ అన్నారు.

బాంబుల్ని నిర్మూలించే విషయంలో జరిగే గేందుకు రష్యా సుముఖత చూపటం ఇదే ప్రథమం. ఇంతవరకూ రష్యా పిరాయుధీకరణం ప్రారంభంలోనే బాంబుల్ని నిర్మూలనే ధ్వంసం చేసివేయాలని కోరుతూ వచ్చారు.

## చతుర్థ అఖిలభారత ప్రాతిపదిక సారస్వత పోటీ

భారతప్రభుత్వముచే నిర్వహింపబడు నాల్గవ అఖిల భారత ప్రాతిపదిక సారస్వత పోటీకి ఈ దిగువ యుదహరించిన అంశములపై హస్తలిఖితమైన/ముద్రితకరూపమున నున్న/నాటకరూపమునవున్న రచనలు భారత రచయితలనుండి, ప్రచురణకర్తలనుండి కోరబడుచున్నవి.

ఎ. పంచాయతి — రాజ్ — దాని భావముయొక్క పరిణామము
బి. భారతదేశములో పంచాయతి రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి పథకము
సి. న్యాయ పంచాయితీలు
డి. సహకార సమాజ్ — సంక్షేమ రాష్ట్రములో దానియొక్క పాత్ర
ఇ. సేవా సహకార సంఘములు
ఎఫ్. వినియోగదార్ల సహకార సంఘములు
జి. సహకార వ్యవసాయము
హెచ్. ప్రజాభివృద్ధి కార్యక్రమము, దానియొక్క పట్టుక, అభివృద్ధి
ఐ. ప్రజాభివృద్ధి మరియు ప్రజలలోని బలహీనమైన తరగతులు
జె. గిరిజనులలో ప్రజాభివృద్ధి పథకము

పది బహుమతులు ఒక్కొక్కటి రు. 1,000/- చొప్పున యివ్వబడును. ఏ ఒక్క అంశమునందైనను ఒకటికి మించి ఎక్కువ బహుమతులు ఇవ్వబడవు.

**భాష మరియు శైలి**

రచనలు ఈ క్రింది భాషలలో వేసియుండైన యుండవచ్చును:

(i) అస్సామీస్ (ii) బెంగాలీ (iii) గుజరాతీ (iv) హిందీ (v) కన్నడము (vi) కాశ్మీరీ (vii) మళయాళం (viii) మరాఠీ (ix) ఒరియా (x) గురుముఖి (xi) తమిళం (xii) తెలుగు మరియు (xiii) ఉర్దూ

**పరిమాణము**

రచనలు సులభమైన, స్వచ్ఛమైన శైలిలోనుండి, అవి యితరులకొరకైతే ఉద్దేశింపబడినవో వారికి — ప్రజాభివృద్ధి, పంచాయతీరాజ్ మరియు సహకార కార్యక్రమములకు సంబంధించిన ఉద్యోగులకు — అర్థమగునట్లుగాను, వారి హృదయములకు హత్తుకొనునట్లుగాను యుండవలెను. రచనల పరిమాణము సుమారు 10,000 పదములు లేక డెమి అక్టేవ్ సైజు 16 పాయింట్ల సైజుకు తక్కువకాని సైజులో ముద్రింపబడినయెడల సుమారు 40 పేజీలు వుండవలెను. పుస్తకములైనచో తగిన్ని చిత్రములను కలిగియుండవలెను.

**కాపీ రైటు**

బహుమతి పొందిన రచనయొక్క కాపీ రైటు ఏ విధమైన ఆటంకములూ లేనట్టి స్థితిలో భారత ప్రభుత్వముయొక్క అధీనము చేయబడును. ఉభయులకు అంగీకారయోగ్యమైన మొత్తము కాపీ రైటుకు చెల్లింపబడును.

**ప్రవేశ రుసుము**

పోటీకి రచయితచే దాఖలు చేయబడిన ఒక్కొక్క రచనకు రు. 3/-
" ప్రచురణకర్తచే " " " రు. 5/-

**పోటీకి రచనలు అందుకొనుటకు ఆఖరు తేది: 1964 డిసెంబరు 31.**

పోటీయొక్క నిబంధనలు మరియు షరతులనుగూర్చిన పూర్తి వివరములను దిగువ తెలిపబడినవారికి దరఖాస్తుచేసి పొందవచ్చును.

**ది సెక్షన్ ఆఫీసర్, పబ్లిసిటీ సెక్షన్, మినిస్ట్రీ ఆఫ్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ & కో ఆపరేషన్, కృషి భవన్, న్యూఢిల్లీ.**

DA 4/126


ఎక్కడైనా రేడియో ప్రోగ్రాములను విని ఆనందించుటకు

నేషనల్ ఎక్కో ట్రాన్సిస్టర్

నేషనల్ — ఎక్కో ట్రాన్సిస్టర్ రేడియోలు తక్కువ బ్యాటరీ ఖర్చుకు, శ్రేష్ఠమైన మరియు తద్రూపమైన ధ్వనికి పేరుగాంచెను. నేడే మీ దగ్గరలో నున్న నేషనల్ — ఎక్కో డీలరును మా రేడియోలన్నిటినీ ఉచితముగా పెట్టమని వినండి!



మోడలు బిటి-792: 7 ట్రాన్సిస్టర్లు మరియు 2 డయోడ్లు, 3 బ్యాండులు. అందమైన క్యాబినెట్. రు. 365.00




మోడలు బిటి-757: 7 ట్రాన్సిస్టర్లు మరియు 2 డయోడ్లు, 4 బ్యాండులు. పెందీరంగు మెటల్ వట్టేగల సొగసైన కళ్ళ క్యాబినెట్. ఏరియాల్ కీ బ్యాండ్ సెలెక్షన్. రు. 415.00

ధరలలో ఎక్సైజ్ డ్యూటీ చేర్చబడినది; పన్నులు అదనము

జెనరల్ రేడియో & అప్లయన్సెస్ లిమిటెడ్
బొంబాయి. కలకత్తా. మద్రాసు. ఢిల్లీ. బెంగుళూరు. సికింద్రాబాదు. పాట్నా

అనుమతి పొందిన డీలరు: గలారియ ఏజెన్సీస్, 304, ఎస్. ఎస్. సి. బోస్ రోడ్, మద్రాస్-1. ఫోన్ నెం. 22843


## కాశ్మీర్‌లో ఉద్రిక్తత తొలగి మామూలుస్థితి

### శాంతిభద్రతలకు భంగం కలుగనిచ్చేది లేదని మంత్రి ధర్ ఉద్ఘాటన

శ్రీనగర్, జూన్ 25 : ప్లెబిసైట్ ఫ్రంట్ వారి దుందుడుకు చర్యలవల్ల మొన్న ఏర్పడిన ఉద్రిక్తత ఉపశమించి, సాధారణపరిస్థితి ఏర్పడింది. రాళ్లురువ్వటం, కొట్లాటలు వగైరా జరగటం చాలా దురదృష్టమనీ, ఏది ఏమైనాసరే శాంతిభద్రతలు కాపాడితీరు తామనీ రాష్ట్ర అంతరంగిక వ్యవహారాల శాఖ మంత్రి జి. పి ధర్ అన్నారు.

ప్లెబిసైట్ ఫ్రంటుగానీ, ఆవామీ కార్యవర్గమ గాని శాంతికి భంగం కలిగించ ప్రయత్నిస్తే, వెంటనే అరెస్టు తీసుకోనేందుకు మా ప్రభుత్వం పోలీసులకు ఉత్తరువులిచ్చింది. నిన్న ఉదయం ఒకటి రెండుచోట్ల రాళ్ళు రువ్వటం జరిగిందనీ, పోలీసులు వెళ్ళేంటనే వెళ్ళి పరిస్థితిని చక్కబెట్టారనీ తెలిసింది.

శ్రీనగర్ విభిన్నప్రాంతాలలో పోలీసు బందోబస్తు మరింత అట్లాగే వుంచారు.

శ్రీనగర్‌కు సుమారు పాతిక మైళ్ళలో తుంగ్‌మార్గ్ ప్రాంతంలోగల షాలీమారుతోట వద్ద ఒకబాంబు ప్రేలింది. నష్టం ఏమీ సంభవించలేదు. ఆ బాంబును వదగొట్టటానికి పాకిస్తానీ ఏజెంట్లు ఆ బాంబును అక్కడ పెట్టి వుంటారని అనుమానిస్తున్నారు. ఇంతవరకూ ఎవ్వరూ అరెస్టు కాలేదు.

## ప్రేమనాథ్ డోగ్రా ఆందోళన

రాష్ట్ర జనసంఘ నాయకుడు ప్రేమనాథ్ డోగ్రా ఈ రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి పనాటికి విషమిస్తూ పు డటంపట్ల ఆందోళన వెల్లడించారు. సంఘ వ్యతిరేక శక్తులను అంశానికి తకపోతే పరిస్థితి మరీ విషమిస్తుందనీ డోగ్రా సంఘటన అధికారులకు ఒక హెచ్చరికవంటిదనీ ఆయన అన్నారు.

రాజ్యాంగంలోని 370 వ అధికరణం రద్దు కోసం ఆందోళన ప్రారంభించేందుకు ప్రజలు నిర్ణయం కావాలికూడా ఆయన ఒక బహిరంగ సభలో ఉపన్యసిస్తూ అన్నారు.

## కేంద్ర పబ్లిక్ వర్క్స్ శాఖ కంట్రాక్టులు

### వ్యక్తిస్థానే, సమిష్టిబాధ్యతకు అప్పగించటానికి కేంద్రపథకం

న్యూఢిల్లీ, జూన్ 24: కేంద్ర పబ్లిక్ వర్క్స్ శాఖ ప్రభుత్వ ఉద్యోగులు వంద్యలు పనుల అమ్మకాలు — సాధ్య — కొనటంలోను పనుల చేయటంలోను ఏమిటి బాధ్యతా [illegible] పెట్టటం ద్వారా అవినీతి నిర్మూలనకు అనువు పేయాలని కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది.

అవినీతిని నిరోధించటానికి దేశీయాంగ శాఖ గట్టి పట్టుదలతో వ్యవహరిస్తున్న ఈ సమయంలో, ప్రధానమైన కేంద్రపబ్లిక్ వర్క్స్ శాఖ, ప్రభుత్వ రంగపు సంస్థల్లో ప్రబలంగా ఉన్న అక్రమ విధానాలను గురించి ఎక్కువ శ్రద్ధాతక్కులు ప్రదర్శింపబడుతున్నాయి. ఈ శాఖల్లో అవినీతి నిర్మూలనకు పరీక్షా రంగంగా నిర్దేశించుకొని ఆ అనుభవాన్ని తరువాత ఇతర శాఖలకు విస్తరింపజేయ వచ్చునని దేశీయాంగ శాఖ సంకల్పిస్తున్నది.

నాలవ ప్రణాళికాకాలంలో ఈ సంస్థలకు ఉండగల ప్రాధాన్యం దృష్ట్యా వాటిలోఅవినీతిని నిరోధించటానికి తక్షణ చర్యలు తీసుకొనవలసి ఉన్నట్లు భావించబడుతున్నది.

కంట్రాక్టులు ఇవ్వటంలోను, సామగ్రి కొనటంలోను వ్యక్తిగత అధికారులకు ఇచ్చి ఉన్న అధికారాన్ని తీసివేసి, ఈ విషయంలో నిర్ణయాలు తీసుకునే అధికారాన్ని సమర్థమైన ఒక సమిష్టి బృందానికి అప్పగించాలని ఈ ప్

## గంటల పంచాంగం

శ్రీ క్రోధి సం॥ జ్యేష్ఠ బ॥ పాడ్యమి 1964 సం॥ జూన్ 26 శుక్రవారం
శు॥ పాడ్యమి ప. 8-58; పూర్వాషాఢ ప. 3-56; వర్జ్యం రా. 12-47 ల 2-33 కు.
బ॥ విదియ జూన్ 27 శనివారం
శ॥ విదియ ప 11-2; ఉత్తరాషాఢ సా. 6-31; వర్జ్యం రా. 10-53 ల 12-38 కు.

# ఆంధ్రపత్రిక

ఎరులేయువి యొనరించిన
నరవరి యుత్పియము: తన మనంబునకిగ: దా
వారులకు: నవి సేయుకునికి
వరాయణము పరమధర్మపథమౌ కైలన్.
(మనుభారతము)

శ్రీ క్రోధి సం॥ జ్యేష్ఠ బ॥ పాడ్యమి శుక్రవారం

## బ్రిటిష్ గయానా

బ్రిటిష్ గయానాలో పరిస్థితి తిరిగి గందరగోళంగా తయారైంది. ఎప్పుడు ఆ నలన ప్రాంతంలో దేశీయ మైన ప్రభుత్వం ఏర్పడినా ఇటువంటి క్లిష్ట పరిస్థితి ఏర్పడడం మామూలే. ఈ అల్లర్లలో బ్రిటన్‌కు వున్న బాగస్వామ్యం విషయమై అనుమానం కల్గుతూవుంటుంది. పొక్కిన వలసరాజ్యాల వంగతి ఏమైనా బ్రిటన్‌కు వలసలు ఎక్కడవున్నా, ఆ వలసలు ఒకటికంటే ఎక్కువ జాతులకు నివాసస్థానమైన సందర్భంలో, ఆయాజాతులమధ్య వైరుధ్యం లేకుండచేసి వారికి లభించవలసిన స్వాతంత్ర్యాన్ని సాధ్యమైనంతకాలం ఆలస్యం అయ్యేట్లు చేయడం ఒకవిధానంగా బ్రిటన్ పెట్టుకున్నట్లు వాటి చరిత్ర మనకు బోధిస్తే విశేషం అవుతుంది. ప్రస్తుతం బ్రిటిష్ గయానాలో జరుగుతున్నది.

పూర్వం బ్రిటిష్ గయానాలో వివిధ జాతులుమధ్య, ముఖ్యంగా అక్కడ నివశిస్తున్న గ్రామీణ జాతులు భారతీయుల మధ్య సామరస్యం వుండేది. చెడ్డీ జగన్ నాయకత్వాన అక్కడ ప్రథమ దేశీయ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ఆ సామరస్యం చెడిపోయింది. చెడ్డీ జగన్‌ను, ఆయన అనుయాయులను కమ్యూనిస్టులని బ్రిటన్ మొదట అనుమానించి ప్రపంచం అంతటా వారిపై ప్రభుత్వ ప్రచారం చేసింది. అయితే ఆ తర్వాత కొంత కాలానికి జరిగిన ఎన్నికలలో బ్రిటన్ భావించినట్లు జగన్‌కు వ్యతిరేకంగా వున్న పక్షాలు గాక జగన్ పక్షమే గెలిచింది. మళ్లీ జగన్ ప్రభుత్వం ఏర్పడింది; తిరిగి అల్లర్లు ప్రారంభమైనాయి. జగన్ ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి యత్నాలు ప్రారంభమయాయి. జగన్ పక్షీయులను కొందరిని అరెస్టు చేయడం జరిగింది. ఈ పరిస్థితిలో జగన్ సమితికి విజ్ఞప్తి పంపుకున్నారు. సమితి ప్రత్యేక వలసల సంఘంలో ఈ విషయం చర్చకు వచ్చింది; భారతదేశం, మరికొన్ని దేశాలు కలసి ఒక తీర్మానాన్ని ప్రతిపాదించాయి. బ్రిటిష్ గయానాకు స్వాతంత్ర్యాన్ని ప్రసాదించే తేదీని ఆలస్యం లేకుండా నిర్ణయించాలని ఈ తీర్మానం బ్రిటన్‌ను కోరింది. అంతేగాక బ్రిటిష్ గయానాలో రాజ్యాంగ విషయాలై ఏర్పడుతున్న తగాదాల పరిష్కారానికిగాను అక్కడి వారికి సహాయం చేసేందుకు ముగ్గురు సభ్యులతో ఒకసంఘం ఏర్పాటుకూడా ఈ తీర్మానంలో ప్రతిపాదన వుంది. ఈ తీర్మానాన్ని సమితి ప్రత్యేక వలసల సంఘం ఆమోదించింది.

అయితే బ్రిటన్‌కు, బ్రిటన్‌తో పాటు అమెరికాకు ఈ తీర్మానం రుచించినట్లు కనిపించదు. ఈ దేశాలు ఆ తీర్మానానికి వ్యతిరేకంగా ఓటు చేశాయి. బ్రిటిష్ ప్రతినిధి ముగ్గురు సభ్యుల సంఘం ఏర్పాటును తీవ్రంగా ప్రతిఘటించారు. బ్రిటిష్ గయానా రాజ్యాంగ సమస్యలకు సంబంధించి నిర్ణయాలు జరిగి వున్నాయి గనుక, ఈ సంఘం అనవసరమని ఆయన భావిస్తున్నారు.

కాని ఆ నిర్ణయంలోలోపాలు వున్నందువల్ల, అది సమగ్రమైంది కానందువల్ల, ఇప్పుడు సమితి సంఘం ఇందులో ప్రమేయం పెట్టకోవలసి వస్తున్నది. బ్రిటిష్ గయానాను సంపూర్ణమైన స్వాతంత్ర్యం లభిస్తే, ఇప్పుడు అక్కడ కొనసాగుతున్న తగాదాలు సర్దుమణిగి శాంతి నెలకొనవన్న భావాన్ని కూడా ఈ సంఘం వ్యక్తం చేసింది. బ్రిటిష్ గయానాలో శాంతిని, అభివృద్ధిని, ఆ వలసకు స్వాతంత్ర్యాన్ని సమకూర్చడమే బ్రిటన్ ఆశయమైతే, ఈ తీర్మానానికివ్యతిరేకతను చూపవలసిన అవసరం కిప్పించదు. పైగా ఆ వలసకు స్వాతంత్ర్యం ఇవ్వకతప్పదు. మరి ఎందుకు ఈ వ్యతిరేకిస్తున్నట్లు?

దక్షిణ అమెరికాలో అమెరికా విధానాలను కాదనే రాజ్యం ఇంకోటి ఏర్పడరాదనే రాజకీయం ఇందులో ఏమన్నా వున్నదా? అందుచేతనే బ్రిటిష్ గయానా సమస్య క్లిష్టం అవుతున్నదా? బ్రిటిష్ గయానాకు స్వాతంత్ర్యదినాన్ని నిర్ణయించాలన్న సమితిసంఘం తీర్మానాన్ని అమెరికా కూడా ప్రతిఘటించడంలో వున్న అర్థం ఏమిటి? ఇందులో ఈ సమస్యకూడా వుండి వుంటుంది. కాని ఒకవలస స్వాతంత్ర్య ఆకాంక్షను ఇట్లా నిరోధించడంవల్ల; ఆ స్వాతంత్ర్య సిద్ధి ఆలస్యం కావడం జరిగినా, అసలు స్వాతంత్ర్యం ఇవ్వకుండా తిప్పించుకునే వీలుండదు. అయితే ఈ స్వార్థ ప్రతిరోధం వల్ల అనతిలేవారిలో విపరీత మనస్తత్వాలు ఏర్పడి, ఆ ప్రాంతం స్వాతంత్ర్యాన్ని పొందిన తర్వాతి, ఏ పరిస్థితి ఏర్పడరాదని ఈ పని చేస్తున్నారో ఆ పరిస్థితే ఏర్పడి తీరుతుంది. అందుచేత పరిస్థితి ఈ విధంగా వైపరీత్యపుస్థాయిని చెందకుముందే బ్రిటిష్ గయానాకు స్వాతంత్ర్యాన్ని ఇవ్వడం మంచిదని గుర్తించవలసి వుంది.

## సిగరెట్ పెట్టెల్లో కాన్సర్ హెచ్చరికలు

### అమెరికా ప్రభుత్వం ఉత్తర్వు

వాషింగ్టన్, జూన్ 24: వచ్చే సంవత్సరం నుంచి సిగరెట్ పెట్టెల్లో "సిగరెట్లు తాగితే కాన్సర్ వస్తుంది" అన్న హెచ్చరికలను చేర్చి వాటిని అమ్మకానికి వదలాలని అమెరికా ప్రభుత్వం ఉత్తర్వు చేసింది.

ఈ సందర్భంగా ఫెడరల్ వ్యాపార వ్యవస్థ జారీచేసిన ప్రకటనలో ఇంకా ఇట్లా వుంది: సిగరెట్ ఉత్పత్తిదారులు, అసిగరెట్లనుగూర్చి ప్రకటన చేస్తున్నప్పుడు సిగరెట్ పెట్టెను డబ్బా చేస్తున్నప్పుడు, ప్రొద్రాగడం అలవాటుకి దెబ్బ అని వాణిజ్యపరంగా హెచ్చరిక చేయకపోవడం ఆత్మవంచన, అక్రమమైన అవకతవకగూడా అనిపించుకోవలసుంది. 1965 జనవరి 1 నుంచి సిగరెట్టు పెట్టెలపై ఇటువంటి హెచ్చరికలు వుండాలి. 1965 జూలై నుంచి సిగరెట్ల అలాగు ప్రకటనలో ఇటువంటి హెచ్చరికలు చేర్చబడాలి."

## సోవియెట్ విజ్ఞాన వేత్తలచే

# దక్షిణభారత చరిత్ర పరిశోధన

శ్రీ ఎల్. అలయోవ్

పదేళ్ల క్రితం నేను నా విజ్ఞానశాస్త్ర సహచరుడైన ప్రొఫెసర్ జి. గీస్లర్‌తో, దక్షిణ భారతదేశంలోని గ్రామీణ చరిత్రపై పరిశోధన చేయాలని ఉందని చెప్పాను. ఆయన నాకేసి సందేహంతో చూసి, దక్షిణ భారతదేశమా? మన సంస్థలో ఇంత పరకెవరూ దక్షిణ భారత చరిత్రను అధ్యయనం చేయలేదన్న సంగతి నీకు బాగా తెలుసునని నుకుంటాను. అంతేగాక, దాన్ని గురించి మనకు అధ్యయనయోగ్య సమాచారం చాలా తక్కువ. ఆ పనిని నీవు ఎంతవరకు నిర్వహించగలవో చెప్పలేను. అయినా ప్రయత్నింపుము. అది చాలా ముఖ్యమైనది, అస్మత్కృషి కలిగించే విషయం" అన్నారు.

15వ శతాబ్దంలోనే రష్యన్ పర్యటకుడు, ప్రపంచ యాత్రికుడు అయిన అఫనాసీ నికితిన్, దక్షిణభారత దేశాన్ని గురించి తెలుసుకోడానికి ప్రయత్నించాడు. ఆయన దక్కన్ ప్రాంతాన్ని సందర్శించి, బహ్మనీ రాజ్యాన్ని గురించి వర్ణించాడు. దురదృష్ట వశాత్తూ తరువాత ఆ పరిశోధన ముందుకు పోలేదు. 18, 19వ శతాబ్దాలలో, రష్యాలో వర్ధిల్లుతుండిన ప్రాచీన చారిత్రక పరిశోధన సంప్రదాయపోకడలు, బవుద్ధమత సమస్యలు, జానపద సాహిత్యం మొదలైనవాటికే పరిమితమై ఉండేది. దక్షిణభారత చరిత్రను గురించి తెలుసుకొనవలసినదానికి చాలా కారణాలున్నాయి. ఈ కాలంలో అన్ని దేశాలవారు అంతే చేసారు. ఈ సందర్భంలో కె.ఎమ్. పానిక్కర్ (వాసిన మాటలు కొంచెం కటువైనవి అయినా యథార్థాలు. "ప్రాచీన భారత చరిత్రను పరిశీలే పిల్లర్య పద్ధతులకు దక్షిణాన అసలు భారతదేశం ఉండనే తెలియదు. ఒకవేళ ఉన్నా అది ఉత్తరాది సామ్రాజ్యాలకు అనుబంధంగానే ఉండి" అని వ్రాశారాయన. దక్షిణభారత సామ్రాజ్యమైన విజయనగర సామ్రాజ్య చరిత్రను 1900 సంవత్సరంలో ప్రచురించిన ఆర్. సెవెల్ ఆ గ్రంథానికి "విస్మరింపబడిన సామ్రాజ్యం" అని పేరు పెట్టారు.

కాని ఇటీవలి కాలంలో పరిస్థితి చాలా మారింది. నీలకంఠ శాస్త్రి, టి.యస్.పరిగంగం, ఎ. అప్పాదురై, హెచ్.షెల్ నీ, జి.యస్.జాని, సత్యనాథ అయ్యర్, ఎమ్. ఆర్.గ్యసామి మొదలైనవారి గ్రంథాల పుణ్యమా అని దక్షిణ భారత చరిత్ర క్రమంగా ఒక ప్రత్యేక విషయంగాను, మొత్తం భారతదేశ చరిత్రలో ఒక ముఖ్య భాగంగాను తయారవుతోంది.

దక్షిణభారత చరిత్రాధ్యయనంలో సోవియట్ యూనియన్‌తోకూడ గమనించతగిన మార్పులు వచ్చాయి. దక్షిణభారత భాషలను అధ్యయనం చేయడం ఆరంభమవుతుంది. అమెరికా—రష్యన్ నిఘంటువు తయారు చేయబడింది. భారతదేశంలో మరో ఇతర దేశాలలో ప్రచురితమైన భాషాధ్యయనం దేని పరిధిలో స్థిరమైన, శాస్త్రీయమైన సంబంధాలు నెలకొల్పుకోబడ్డాయి. ఇవి దానికి అలవడుతున్నాయి.

ఉదాహరణకు తమిళ భాషాతత్వ చరిత్రపై ఆ ఎ. వ్యాటినోకోస్కీ రచించిన గ్రంథం ఒక ముఖ్యమైన సంపుటం. ఆ గ్రంథం, తొలి సంఘం ఏర్పడినప్పటినుంచి దాదాపు 13 వ శతాబ్దంవరకూగల ప్రాచీన, మధ్య యుగాల తమిళ సారస్వతాన్ని గురించి రష్యన్ పాఠకులకు పరిచయం చేస్తుంది. ఆ పుస్తకం పురాతన భారతీయ సాంఘికశాస్త్రం (ప్రధాన సూత్రాలకు, అనేక, లోకాయతగౌరవ భౌతికవాద సిద్ధాంతాలను, శైవభక్తి ఉద్యమాన్ని గురించి వివరంగా తెలియచేసేది. అయితే శాస్త్ర భావాలను వర్ణించడంతోపాటు, భక్తిమీర్పులకు పురాణాలను, శాస్త్రాలను బలపరచే నైతిక కర్మలను సంబంధించిన సారస్వతాన్ని మనకిక తత్వశాస్త్ర రీత్యా వివరించుతుంది ఆ పుస్తకం. దానిలో ఎక్కువభాగం "పురణమా" "కురల్", "నలదియార్", "పట్టినప్పాలై", "శివజ్ఞాన బోధ" మొదలైన భాగాల అనువాదాలే ఎక్కువ ఉన్నాయి. తిరువాళ్వార్ "కురల్"కు పూర్తి అనువాదం ఒక పెద్ద పుస్తకంగా ప్రచురింపబడింది దాన్ని ఎ.కృష్ణమూర్తి సహాయంతో వైట్‌గ్లాస్ అనువదించాడు. ద్రవిడ భాషాధ్యయన పండితుడు చెకోస్లొవాకియా దేశస్థుడు అయిన కె.జిలిన్ దాని పరిష్కరించాడు. పైలలరావు మూరి రచించిన "ఆంధ్ర ప్రజల సంక్షిప్త చరిత్ర" అనే తెలుగు గ్రంథంకూడా రష్యన్ భాషలోకి అనువదింపబడింది.

దక్షిణభారత దేశపు సాంఘిక, ఆర్థిక, రాజకీయ చరిత్రను గురించి పరిశోధన చేయడానికి పురాతన నీతి పద్యాలు ఒక ముఖ్యమైన ఆధారం. ఇటీవలి కాలంలో దక్షిణభారత చరిత్రను గురించిన పరిశోధన తీవ్రంగా జరుగుతోంది. సై. సియాగన్‌కోవ్, 10—13 శతాబ్దాల మధ్య కాలంలో దక్షిణభారత దేశంలో పట్టణాల అభివృద్ధిని గురించి పరిశోధనలు జరుపుతున్నాడు. ఆ పరిశోధన తమిళనాడులో నున్న పూరు, నభ, నగరం వీటిని గురించి అస్పష్టంగా ఉన్న విషయాలపై మాత్రమే సమాచారాన్ని అందజేసు నంది ఆగిపోయాము. ఈ వ్యాసకర్త 14— 18 శతాబ్దాల కాలంలో దక్షిణభారత ఆర్థిక చరిత్ర అనే గ్రంథాన్ని పూర్తిచేశాడు. నీతి పద్యాలు, విదేశ యాత్రికుల రికార్డులు, బ్రిటిష్‌వారి పన్నుల జమా బర్చు రికార్డులు మొదలైనవాటి ఆధారంగా ఆయన ఆ గ్రంథాన్ని తయారుచేశారు.

18 వ శతాబ్దపు రెండవ అర్థభాగంలో సైనూరు చరిత్రను గురించి, బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పైదరాలి, టిప్పుసుల్తానులు గావించిన యుద్ధాలను గురించి సోవియట్ సంపుటాలు చాలా పరిశోధనలు జరిపారని చెప్పడం అతిశయోక్తి కాదేమో. కె.లంబోసోవా ఫ్రెంచివారితో టిప్పుసుల్తాన్ జరిపిన ఉత్తరప్రత్యుత్తరాలను సేకరించి ప్రచురించింది. ఇంతవరకు వాటిని గురించి ఎవరికీ తెలియదు. అమెరికాలోని "బ్రిటిష్‌వారు భారత దేశాన్ని జయించిన తీరు" అనే గ్రంథంలో వలస విధానానికి వ్యతిరేకంగా సైనూరు సాగించిన పోరాటానికి ఎక్కువ భాగం వివరించడంజరిగింది. ఎ.కాసిమోవ్ టిప్పుసుల్తాన్‌ను గురించి చక్కటిపుస్తకం వ్రాశాడు. ఈ సంవత్సరంయుపక ఆర్మీనియన్ విద్వాంసుడు ఆర్. ఆబ్రామియాన్‌కు, 18శతాబ్దపు భారత చరిత్రను గురించి పురాతన ఆర్మీనియన్ భాషలో (గ్రాబార్ భాషలో) ఉన్న సమాచారాన్ని సేకరించి పరిశోధించినందుకు, అనువదించి నందుకు చరిత్రలో ఎమ్.ఎస్.సి. డిగ్రీ ఇవ్వబడింది. ఆయన సేకరించిన వాటిలో ఎ.సిమానియాన్ ఆర్మీనియన్ పర్యటకుడు ప్రాసుచేసిన "పైదరాల జీవిత చరిత్ర" ఒకటి.

సోవియట్ రచయితలు రచించిన ఎనేక గ్రంథాలలో వలస పరిపాలన కాలంలో దక్షిణ భారతదేశంలో జరిగిన సాంఘిక మార్పులను గురించి కూడా ప్రచురింపబడింది. "భారత దేశంలో రైతాంగ విధానాన్ని ప్రవేశపెట్టడాన్ని" గురించి కె.ఆంటోనోవా ఒక వ్యాసం వ్రాసింది. ఈ సమస్యను జరిపి పరిశోధకులు వెలుగుకు తెచ్చివేశారు. ఈ విధానం క్రింద గ్రామీణ జనాభాలో ఏయే గ్రూపులకు భూమి లభించింది? భూమి ధనిక రైతులు చేతులలోకి, చిన్న భూస్వాముల (మిరాసీదార్ల) చేతులలోకి పోయిందనే నిర్ణయానికి వచ్చిందామె. బి.కాట్ స్కీ 19, 20 శతాబ్దాలలో తమిళనాడు, కేరళ ప్రాంతాలలో వ్యవసాయ సంబంధాలను గురించి, ఆ ప్రాంతాలలో వలస వాదులు అవలంబించిన భూమి విధానాన్ని గురించి చాలా సంవత్సరాలుగా పరిశోధన చేసున్నారు. అతని రచనలు, దక్షిణభారత దేశంలో అనేక వర్గ మానవ సాంఘిక సమస్యలను అర్థంచేసుకోడానికి తోడ్పడతాయి.

దక్షిణభారత చరిత్రకు, సంస్కృతికీ సంబంధించిన సమస్య లింకా చాలా పరిష్కారం కాకుండా ఉన్నాయి. పరిశోధకులు వాటిని పరిష్కరించాలి. అయినప్పటికి గత కొంతకాలంలోపు ఆ పరిశోధన చాలా అభివృద్ధి అయింది. ఇప్పుడు తయారవుతున్న "మధ్య యుగపు భారత చరిత్ర" అనే గ్రంథంలో దక్షిణభారత చరిత్రకూడా అగిన స్థానాన్ని ఆక్రమిస్తుందని ఆసియా సంస్థలో నున్న సేమంతా గట్టిగా చెప్పగలం.

భారత— సోవియట్ సంబంధాల మధ్య ఇటీవల అభివృద్ధి చెందిన శాస్త్రీయ సంబంధాలు ఒక కొత్త సంప్రదాయానికి దారి తీశాయి. అదేమంటే భారతదేశాన్ని సందర్శించిన సోవియట్ యూనియన్‌లోని భారత చరిత్రాధ్యయన సంబంధులు తమ అనుభవాలను గురించి వ్రాయడం. అలా వ్రాసిన వాటిలో ముఖ్యమైనవి ఎ.ఎల్.కోస్లోవా, ఎన్.వసిలకోవా, అనేవారు రచించిన గ్రంథాలు, "దక్కన్‌లో" అనేపేరుతో క్రాస్నొకొవ్ రచించిన గ్రంథం మొదలైనవి. శాస్త్రవేత్తలో, తమ తమకు, అర్థికి మియాలకు సంబంధించిన సమాచారంతో కూడిన పత్రికలూ, శాస్త్రీయంగా నాణ్యత మియాలతో నిండిన వ్యక్తి గత పత్రికలూ సోవియట్ యూనియన్‌లో ఉన్నాయి. ఇప్పుడు దక్షిణభారత దేశాన్ని గురించి సోవియట్ ప్రజలకు ఎక్కువగా తెలియజేయడానికి సమాయత్తపడతాయి.

# ఫిలింస్టూడియోలను రాష్ట్ర ప్రభుత్వమే నిర్మించాలి

## ఎస్. వి. రంగారావు సూచన: హైదరాబాదులో సన్మానం: పరిశ్రమను జాతీయం చేయరాదు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 24: రాష్ట్రప్రభుత్వమే ఫిలిం స్టూడియోలు నిర్మించి రాష్ట్రంలో చలనచిత్ర పరిశ్రమాభివృద్ధికి తోడ్పడాలని ప్రఖ్యాత సినీనటుడు శ్రీ ఎస్. వి. రంగారావు గత రాత్రి ఇక్కడ తన అభిప్రాయాన్ని వెల్లడించారు.

ప్రభుత్వమే హైదరాబాద్‌లో స్టూడియోలు నిర్మించితే ఇప్పుడు మద్రాసులోవున్నవి, వాహిని, శోభనాచల మొదలైన తెలుగు స్టూడియోల అధిపతులు హైదరాబాదులో కూడా ప్రభుత్వం ఏర్పాటుచేసిన స్టూడియోను యంత్రసామగ్రితో శోభాయమానంగా చేయగలరనికూడా ఆయన అన్నారు.

రంగారావు గౌరవార్థం సాంఘిక ప్రెస్ క్లబ్ వారు ఫలేవైదన్‌దర్బగల తమ కార్యాలయంలో నిన్న సాయంత్రం సన్మానసభ జరిపారు. ఆ సందర్భంలో ప్రసంగిస్తూ శ్రీ రంగారావు తమ నటనానుభవాలను వివరించారు. ఇంకా ఇలా అన్నారు:

"ఆంధ్రప్రదేశ్‌లో ఫిలిం పరిశ్రమ బాగా అభివృద్ధి చెందాలని నేను తీవ్రంగా గట్టిగా నాకాంక్షిస్తున్నాను. కాని అందుకు అవసరమైన సదుపాయాలు ఏమిటి, ప్రభుత్వం చేయవలసిన సహాయం ఏరీతిలో వుండాలి, అని మనం ఆలోచించాలి. స్టూడియోల నిర్మాణానికి ప్రభుత్వం కొన్ని లక్షలు ఇచ్చి సంతకాలు తీసుకున్నట్లు తీరదు. ఇప్పుడు మద్రాసులో తెలుగువారి ఆధిపత్యాన ఏడెనిమిది సర్వాంగశోభితమైన స్టూడియోలున్నాయి. వాటిని ఉన్నపళంగా ఇక్కడకు తరలించడం సాధ్యంకాదు. అందువల్ల హైదరాబాద్‌లో ప్రభుత్వమే రెండో మూడో స్టూడియోలు నిర్మించితే మద్రాసులోవున్న తెలుగుస్టూడియోల అధినేతలు వాటిలో యంత్రపరికరాలు నెలకొల్పి నడిపించగలరు. రాష్ట్రాభిమానం మా అందరికీ వున్నది. కాని కేవలం దేశీయతమాత్రాన ఫిలిం పరిశ్రమ రాష్ట్రంలో అభివృద్ధి కాదేమో."

విలేకరుల ప్రశ్నలకు జవాబులిస్తూ ఇలా అన్నారు:

"నేను తెలుగువారేనంకి నటుడనై వచ్చాగో, నేను 13 వ ఏట నేను రంగస్థలంపై ప్రవేశించాను. ఇప్పుడు నాకు 46 సంవత్సరాలు. ఈ 33 సంవత్సరాలు నేను పడిన శ్రమ చేసిన కృషి ఫలితంగానే నాకు ఇంతటి ఉన్నతస్థితి ఏర్పడింది."

"నేను నటుడుగానే వాడబడాలనుకున్నాను. పలువిధ తరంగాలలో నూతన నటీనటులను ప్రవేశపెట్టడానికి శ్రీ అడుసుమల్లి సుబ్బారావు చేసిన (ప్రయత్నాలు ఫలితాలనిచ్చి, ఎప్పుడు చూసినా పాత్రధారులే కనపడుతుంటారేగా నా నటనా రంగప్రవేశం నుంచి నిష్క్రమించడానికి, సిద్ధంగా వున్నాను."

"ఇరవై దేశాల చిత్రాలలో పాత్రధారణ నవుడు తెలుగుచిత్రాలు ఏమాత్రం తీసిపోవు తెలుగువారు కూడా గొప్ప నటులున్నారు. ఇటీవల జకార్తాలో జరిగిన ఉత్సవంలో నన్ను శాంతి ఆ చిత్రాలలో కీలకపాత్ర పరించిన నాకు చెప్పిన కీర్తి తెలిసినదే. 27 దేశాలు అందులో పాల్గొన్నాయి. 14 గురు న్యాయనిర్ణేతలున్నారు. వారిలో ఒక్కరుగూడా ఇండోనేషియావారు లేరు. ఈ పరిస్థితిలో నా చిత్రానికి మన నటనకి ఉత్తమ బిరుదు రావడం అందరూ సంతోషించవలసిన విషయం. కాని దురదృష్టవశాత్తు, సదేశంలో గొప్పవానికి పరిజ్ఞాన వుండదనే సామెత మా తలచే మనకు కొంత బాధ కలిగిస్తుంది."

"ఇండోనేషియాలో నూటికి 90 శాతం మహమ్మదీయులు. కాని అక్కడి కళాకారులు ఇష్టపడేముంటే భారతం, రామాయణం, పతి విద్యార్థి నిధిగా చదువవలసిందే. మన దేశంలో విద్యార్థులలో ఎంతమందికి భారత రామాయణాలు తెలుసో మాసినప్పుడు ఇండోనేషియాలో మన పౌరాణిక గ్రంథాలకున్న బహుళవ్యాప్తికి మనం ఆశ్చర్యపడతాం."

"చలనచిత్ర పరిశ్రమను జాతీయం చేయడం తగదు."

(ప్రారంభంలో శ్రీ జి. ఎస్. వరదాచారి శ్రీ రంగారావు బహుముఖ ప్రతిభా విశేషాలను ప్రస్తుతించారు. శ్రీ బి. నాగేశ్వరరావు సందర్భోచితంగా మాట్లాడారు.)

## ప్రజల ఎరుకకు శాస్త్రి పథకం

### తరచు గ్రామ యాత్రలు చెయ్యాలని ప్రధాని యోచన

న్యూఢిల్లీ, జూన్ 24: ప్రజలకు తెలియడానికి, వారితో నిజమైన సంబంధాన్ని ఏర్పరుచుకోవడానికి ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ఒక కొత్త పథకం వేసుకున్నారు.

దేశంలో మారుమూల గ్రామాలను ఎంచుకొని, ఆ గ్రామాలలో, ప్రధానమంత్రి వుండేసమయం అందరికీ సులభమైనట్లు తరచుగ తిరిగి గమ్యస్థానం చేరగలరని తాను యోచిస్తున్నట్లు ఆయన నేడు ముఖ్యమంత్రుల సమావేశంలో వెల్లడి చేశారు.

"మన గ్రామాలకువెళ్ళి సంగతి సదర్భాలను తెలుసుకోవలసిన సమయం ఆసన్నమైంది. ఈ పనియలో ఇప్పటికే చాలా ఆలస్యం చేశాము" అని ఆయన ముఖ్యమంత్రులతో చెప్పారు.

గ్రామస్థులతో ఇట్లా కొన్ని రోజుల గడపడం అంటూ పెట్టకుంటే వారి సమస్యలు ఏమిటో, వారి స్థితిగతులు ఎలా వున్నాయో తెలుసుకోవడం వీలవుతుంది. అందుకే ఇది ఒక్కటే మార్గం అన్నారు.

ఆహార పదార్థసరఫరాశాఖ కార్యదర్శులను గూడా ఆయన గ్రామాలలో తిరగవలసిందిగా కోరారు. ఇవన్నీ సాధారణ కొట్టి లాభం కాదు. ప్రజలతో కలిసి తిరగాలి, వారిలో కొత్త ఉత్సాహాన్ని పుట్టించాలి" అన్నారు.

## యుగోస్లావ్ మంత్రులతో సంజీవయ్య మంతనాలు

బెల్‌గ్రేడ్, జూన్ 24: భారత కార్మిక మంత్రి శ్రీ నీలం సంజీవయ్య యుగోస్లావ్ ప్రధాని శ్రీ టిటో స్టాండోలోవిక్‌తోను, సంఘీయ కార్మిక మంత్రి శ్రీ మోహన్ కార్కోలికితోను మంతనాలు జరిపారు. ఈ సమావేశాలలో యుగోస్లావ్ ఉద్యోగులు కూడా కొందరు పాల్గొన్నారు.

కార్మిక సంక్షేమం, కార్మిక సంఘాలు యజమానుల సంఘాలు మొదలైన అంశాలు చర్చలు జరిగాయి.

ఈ మంతనాలు పూర్తి చేసుకొని శ్రీ సంజీవయ్య నేడు క్రొయేషియా రాష్ట్రం రాజధాని జగ్రేబ్‌కు వెళుతున్నారు. అక్కడ మరుసటి రోజు ఆయన పశ్చిమజర్మనీలోని కలోగ్నే పోతారు. కలోగ్నేలో మూడురోజులు గడపిచ్చే అదివారంనాడు శ్రీసంజీవయ్య లండన్‌కు బయలుదేరుతారు.

న్యూఢిల్లీకి తిరిగివచ్చే లోపల ఆయన పారిస్, రోమ్ కెయిరోలనుగూడా దర్శిస్తారు.

## రాజభవన్ వార్తలు

హైదరాబాద్, జూన్ 24: రిపబ్లిక్ డే పరేడ్ మొదటిబహుమతి పొందిన శ్రీ యం. టి. రజా ఎంపికను కలుసుకున్నారు.

భారత ఆహారసేకరణ సంస్థలో గౌరవ కార్యదర్శి శ్రీ పి. ఎస్. ఆర్. ఆంజనేయులు శ్రీమతి ఎట్టం అనుపమల్లను సందర్శించారు. పాలకుర్తి పంచాయతీ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ ఎ. యస్. గ్రోవర్ గవర్నర్‌ను కలుసుకున్నారు.

## శ్రీ శంభుప్రసాద్

హైదరాబాద్, జూన్ 25: ఆంధ్రప్రదేశ్ సంచాలకులు శ్రీ శివేంద్ర శంభుప్రసాద్‌గారు గురువారం రాత్రి విమానంలో మద్రాస్ నుంచి హైదరాబాదుకు వచ్చారు.

# సైనిక సర్వింగ్ సర్వీస్

[ఒక విశ్లేషణ]

భారత సైనిక సర్వింగ్ సర్వీసు, ఈ దేశంలోని యువకులకు ఆకర్షణీయంగానూ, లాభసాటిగానూ ఉండే వృత్తిని సమకూర్చుటానికి తోడు, త్యాగశీలులు, దేశానికి శ్రద్ధాభక్తులతో సేవ చేయుటానికి సమర్థకాలాన్ని కూడా సమకూరుస్తుంది.

సైనిక సర్వింగ్ ఆఫీసర్లు శాంతి ప్రదేశాలలోని ఆసుపత్రులలోను సేవ చేయుటమే కాకుండా, యుద్ధ ప్రాంతాలలోని ఆసుపత్రులలో గూడా విధులను నిర్వహిస్తారు. గాయపడిన సైనికులకు చిరు సహాయతో, అర్థవ్యాధియంతో సేవ చేసే సర్వు కనబడినప్పుడు సగం వ్యాధి తగ్గినట్లనిపిస్తుంది. ఆ విధంగా సైనిక సర్వింగ్ ఆఫీసర్లు, సైనికుల ధైర్య సాహసాలు తగ్గిపోకుండా చూడటంలోనూ వారు వ్యాధినుండి కోలుకొని తిరిగి ఆరోగ్య సంతులయ్యేటట్లు చేయుటంలోను ఎంతో ముఖ్యమైన పాత్ర వహిస్తారు.

సైనిక సర్వింగ్ సర్వీసును 1888 లో ప్రారంభించారు. ఆనాడే, బ్రిటిష్ సైనికుల ఆసుపత్రులలో పని చేయుటానికి ఇంగ్లండు నుంచి ఒకణ పొందిన సైనిక సర్వంట్ తొలి బృందం ఈ దేశానికి వచ్చింది. ఆ సర్వీసులోకి భారత దేశపు సర్వులను చేర్చుకోటంతో, దానికి 1927 లో భారత సైనిక సర్వింగ్ సర్వీస్ అన్న పేరు వచ్చింది. 1940 లో భారత సర్వింగ్ సర్వీసును భారత సైన్యంలో కలిపేశారు. అంతటితో అది భారత సైన్యంలో భాగంగా తయారైంది. ఈ సర్వీస్ సర్వులకు కమిషన్ ఆఫీసర్ల హోదా ఇచ్చి వారికి సర్వింగ్ ఆఫీసర్లన్న పేరిచ్చారు. రెండు ప్రపంచ సంగ్రామాలలోను పిరు దేశ, విదేశాలలో ముఖ్యంగా సేవ చేశారు.

ఈ సైనిక సర్వింగ్ సర్వీసుకుగాను ప్రెసిడెన్సీ సర్వులకు శిక్షణ ఇచ్చుటానికి ఢిల్లీ పూనా, జలంధర్, లక్నో లోనూ, బొంబాయిలోని భారత నౌకా దళ ఆసుపత్రి "అశ్విని" లోనూ ఐదు పాఠశాలలు ఉన్నాయి. పూనాలోని పాఠశాలను సైనిక సర్వింగ్ కళాశాలగా పెంచాలని, దానిలో నాలుగేళ్ల బి. ఎస్.సి. (సర్వింగ్) డిగ్రీ కోర్సును ప్రారంభించాలనీ, ఇప్పుడు నిశ్చయించారు. ప్రొఫెషనల్ సర్వులు పాఠశాలనొకదాన్ని సికింద్రాబాదులో ప్రారంభించాలని అనుకుంటున్నారు.

ఈ పాఠశాలలో మూడేళ్ల శిక్షణను కళాశాలలో నాలుగేళ్ల శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన తరాత, వీటిని సైనిక సర్వింగ్ సర్వీస్‌లో లెఫ్టినెంటు హోదాలో రూ. 300—10—380 జీతపు స్కేలులో నియమిస్తారు. సైనిక సర్వింగ్ కళాశాల నుంచి పట్టభద్రులైన వారికి ఈ హోదా ఒక ఏడాది ముందు నుంచి ఇచ్చినట్లుగా పరిగణిస్తారు. జీతం, ప్రమోషన్, సీనియారిటీ మొదలైనవి నిర్ణయించటంలో దీన్ని గణనకు తీసుకుంటారు. కమిషన్ హోదా సంపాదించు చేయబడినవుడు వారికి జీతానికి తోడు, స్పెషల్ డిస్పాస్టైల్ ఎలవెన్స్, ఆరంభంలో బ్యాచ్ యూనిఫారం ఎలవెన్స్, వార్షిక లన్—కిట్ ఎలవెన్స్, (పభుత్వోద్యోగుల కివ్వే ఇతర ఎలవెన్సులు ఇస్తారు. అంతేకాక ఉచితంగా నివాస గృహం (ఫర్నిషర్‌తో సహా) వంటచెఱకు, నీరు విద్యుచ్ఛక్తి మొదలైనవి సమకూరుస్తారు. యుద్ధంలో సేవ చే

# పంచాయతీ సమితులు: కొత్త అధ్యక్షులు



శ్రీ రాజా సాగి సీతారామరాజుగారు
విశాఖజిల్లా కోటఊరట్ల పంచాయతీ సమితి అధ్యక్షులు

శ్రీ మందపాటి రామచంద్రరాజుగారు
కశింకోట పంచాయతీ సమితి అధ్యక్షులు



శ్రీ సూకెన సూర్యనారాయణ పాత్రుడుగారు
విశాఖజిల్లా దియమ్మపేట సమితి అధ్యక్షులు

శ్రీ యు. ఎస్. ఎ. రాజుగారు
గంట్యాడ పంచాయతీ సమితి అధ్యక్షులు

శ్రీ అప్పన సుబ్రహ్మణ్య గుప్తగారు
పెందుర్తి పంచాయతీ సమితి అధ్యక్షులు

శ్రీ దంతలూరి బంగారు రాజుగారు
విశాఖజిల్లా పబ్బవరం పంచాయతీ సమితి అధ్యక్షులు

శ్రీమతి గాదె వెంకట రమణమ్మగారు.
మంగళగిరి పంచాయతీ సమితి ఉపాధ్యక్షురాలు.

# అమెరికా పాకిస్తాన్‌ల నుండి భారత్‌కు బియ్యం

## —శాస్త్రి ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 24: సి. ఎల్. 480 రకపు భారతదేశపు బియ్యపు అవసరాలను తీర్చడానికి అమెరికా ప్రభుత్వం అనుసరించ దలచిన బియ్యాన్ని సమకూర్చడానికి పోలీ పాకిస్తాన్‌కు ఇచ్చిందని ప్రధానమంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి నేడు అఖిలపక్షాల సమావేశాన్ని ప్రారంభిస్తూ తెలియజేశారు.

ఈ సమావేశం మూడురోజులపాటు జరుగుతుంది. ఆహార పరిస్థితిపైన, ధరల పరిస్థితిపైన చర్చలు సాగుతుంది. ఈ సమావేశాన్ని ప్రారంభిస్తూ ప్రధాని శ్రీ శాస్త్రి పాకిస్తాన్‌గూడా ఆహారధాన్యాలను సరఫరా చేయడానికి ముందుకు వచ్చిందని, వారు ఇచ్చే వరుకు ధరలను నరంగా నిర్ణయించుకునేందుకు త్వరలోనే ఒక ప్రతినిధిబృందం పాకిస్తాన్‌కు పోనున్నదని తెలియజేశారు.

"మన విదేశీ ద్రవ్యపు స్థితికి ఇబ్బందిలేని విధంగా ఈ పార్టుగు రాజ్యం మనకు ఆహారధాన్యాలను ఇప్పించగలుగుతుందని ఆశిస్తున్నాము" అని శ్రీ శాస్త్రి అన్నారు.

భారత్ అభ్యర్థనను అమెరికా, పాకిస్తాన్‌లు మన్నించినందుకు ఆయన కృతజ్ఞత తెల్పారు. ఈ దిగుమతులతో మనం మన దగ్గర నిల్వ వున్న నరుకు ధైర్యంతో విడుదలచేసుకోగల వీలు లభిస్తుంది అన్నారు.

ప్రస్తుతం ప్రభుత్వదగ్గర ధాన్యపు నిల్వలు పుష్కలంగానే వున్నాయని, అయితే వివిధరాష్ట్రాలకు వీటిని కేటాయిస్తున్నప్పుడు, తిరిగి ఈ నిల్వలను భర్తీచేయవలసి వుంటుందని శ్రీ శాస్త్రి చెప్పారు.

ఆయన ఇంకా ఇట్లా అన్నారు: వ్యాపారస్తులు ఈ విషయాన్ని గుర్తించాలి. ఇప్పుడు ప్రభుత్వంవద్ద వున్న నిల్వలను విడుదల చేయడంద్వారా పరిస్థితిని చక్కబెట్టగలం. అయితే ఇక్కడ కొంత జాగ్రత్తపడుతున్నాం. ఈ నిల్వలను విడుదలచేస్తే, భర్తీ చేసుకోగల సావకాశం వుండాలి.

లేకపోతే ముందుముందు మళ్లీ ఈ కొరత ఏర్పడవచ్చు. అటువంటిస్థితి ఏర్పడకుండా ఇట్లా జాగ్రత పడవలసి వస్తున్నది. ఈ కారణంచేత ఇతరదేశాల సహాయాన్ని కోరాము. ఇందుకు అమెరికా పాకిస్తాన్‌లు అంగీకరించినట్లు ప్రకటించడం నాకు సంతోషంగా వుంది,

"దేశంలో ఆహారధాన్యాల కొరత వున్నదనే భావమే ఏర్పడకూడదు. అటువంటి భయం ఏర్పడితే పరిస్థితి మరీ క్షీణిస్తుంది. అందువల్ల దేశంలో అంతా ఈ విషయాన్ని అర్థం చేసుకోవలసిందిగా కోరుతున్నాను. ప్రస్తుత ఆహారపరిస్థితికి ఎటువంటికష్టమూ లేకుండా ఎదుర్కొనవచ్చు. అప్పుడుగూడా దేశంలో కొరత ఏర్పడదు. ధరలు అదుపులోకి వస్తాయని, నిలకడ పెందుతాయని నేను ఆశిస్తున్నాను."

జతాత్మత శ్రీ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ భారత ప్రభుత్వం పాకిస్తాన్ మరియు అమెరికాల బియ్యాన్ని సంతరించేయవలసిందిగా కోరిందని ప్రకటించారు. అవసరమైతే పాకిస్తాన్ ఇంకో లక్షటన్నుల బియ్యానికూడా సమకూర్చడం సావకాశం వున్నదన్నారు,

తాయ్‌లాండు మొదలైన దేశాలనుంచి గూడా బియ్యాన్ని తీసుకుంటే దానికి కన్న ఆరోగ్యకరమైనదిగా పరిశీలించబడుతుంది జరుగుతుందని, ఈ ప్రయత్నాలన్నింటివల్ల కొరత ప్రాంతాలకు సరుకు చేరవేసి, ధరలను అదుపులోకి తీసుకురావాలని స్థితిలో భారత ప్రభుత్వంవద్దదని శ్రీ సుబ్రహ్మణ్యం వివరించారు.

## జపాన్‌లో తిరిగి భూకంపం

### హూకైడో దీవిలో ఇళ్లుకూలిన వైనం

టోక్యో, జూన్ 23: జపాన్‌లో ఉత్తరపు కొనగొవున్న హోక్కైడో ద్వీపం వద్ద తీవ్రభూకంపానికి గురియైంది. అక్కడ కొన్ని ఇళ్లు కూలినట్లు, అనేకచోట్ల నేల పగుళ్లు గూసినట్లు తొలి వార్తలవల్ల తెలుస్తున్నది.

రైలుమార్గాలు బాగా దెబ్బతిన్నందువల్ల ఆ భూకంప బాధిత ప్రాంతాలలో రైళ్లను నడపడంలేదు.

జూన్ 16 న పెద్ద భూకంపానికి గురియైన నిలోగాతా పట్టణానికి సమీపంలోవున్న ఇబరాగి అనేచోట నిన్న పెద్దభూకంపం సంభవించినట్లు తెలుస్తున్నది.

## వేట్లుపాలెంలో ప్రేలుడు ప్రమాదం

('ఆంధ్రపత్రిక' విలేకరి)

హైదరాబాదు, జూన్ 24: తూర్పు గోదావరి జిల్లా వేట్లపాలెం శివార్లలో అగ్నిప్రేలుడు ప్రమాదం ఒకటి జూన్ 22 న జరిగింది. ఇందువల్ల 3 వేల రూపాయలు నష్టమైనట్లు తెలుస్తున్నది. పోలీసులు కేసు నమోదుచేసి, దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

తెనాలి, జూన్ 24: ఈనెల 19 న తేదీన ఇక్కడ ఒక పేటలో 2 పూరిళ్ళు దగ్ధమైపోయినవి. ఒక ఇంటిలోని డబ్బు, బంగారు, వట్టుబట్టయి కాలిపోయినవి. ఈ అగ్నిప్రమాదమువల్ల ఒక దాబా మిద్దెకూడా దెబ్బతిన్నది.

# దౌర్జన్య దురాక్రమణలను ఎదుర్కొనేవారికిసహాయం

## ఆగ్నేయాసియాలో అమెరికా వేగిరపాటు చూపదని జాన్సన్ స్పష్టీకరణ

వాషింగ్టన్, జూన్ 23: ఆగ్నేయాసియాలో అమెరికా వేగిరపాటుగా వ్యవహరించ దలచటం లేదనీ, విస్తృత యుద్ధాన్ని అది వాంఛించటం లేదనీ అధ్యక్షుడు లిండన్ జాన్సన్ ఇవ్వాళ స్పష్టం చేశారు.

అయితే దౌర్జన్య, దురాక్రమణలనుంచి తమకు తాము కాపాడుకో ప్రయత్నిస్తున్న వారికి అమెరికా తప్పక తోడ్పడుతుందని ఆయన వక్కాణించారు.

ఆగ్నేయాసియాలో దౌర్జన్య, దురాక్రమణలనుంచి ప్రమాదం వున్నదనీ, అది రహస్యంగానే అయినా సున్నిశ్శబ్దంగా ఉత్తర వియత్నామ్ రాజధాని హనోయ్‌నుంచి వస్తున్నదనీ శ్రీ జాన్సన్ అన్నారు.

లావోస్‌లో అమెరికా గస్తీ విమానాలు స్వీయరక్షణకు తగు సన్నాహాలు చేసుకున్నవనీ అక్కడ శాంతికి భంగం కలిగిస్తున్నవారుతాము అంగీకరించిన ఒప్పందాలను పాటిస్తే, అమెరికా విమానాల గస్తీ వెంటనే ఆగిపోతుందనీ శ్రీ జాన్సన్ అన్నారు.

ఆగ్నేయాసియాలో మా విధానం ఏమిటో లావోస్, దక్షిణవియత్‌నామ్‌లలో దురాక్రమణకు కారకులైనవారికి స్పష్టం అయివుంటుందనుకొంటాను, అక్కడ శాంతి నెలకొల్పడమే మా దృఢ సంకల్పం. మా మాటను మేము నిలబెట్టుకొంటాము. ఇది ఆ దేశాలకే కాక ఆగ్నేయాసియా అంతటికీ సంబంధించినసమస్య. అది కేవలం ఏదో అడవి యుద్ధం కాదు. మానవకోటి అంతటికీ సంబంధించిన స్వాతంత్ర్య పోరాటం. అని శ్రీ జాన్సన్ అన్నారు.

## హెన్రీ క్యాబట్ లాడ్జ్ రాజీనామా

వాషింగ్టన్, జూన్ 23: దక్షిణ వియత్నాంలో అమెరికా రాయబారి శ్రీ హెన్రీ క్యాబట్‌లాడ్జ్ రాజీనామా చేశారని అధ్యక్షులు శ్రీ జాన్సన్ నేడు ప్రకటించారు. జనరల్ మాక్స్‌వెల్ డి. టేలర్ ఆ స్థానంలో నియమితులైనారు. శ్రీ లాడ్జ్ రిపబ్లికన్‌పార్టీ తరఫున అధ్యక్ష అభ్యర్థిగా నిలబడనున్నట్లు తెలుస్తోంది. కాని శ్రీ లాడ్జ్ సైగాన్‌లో నేడు విలేకరులతో మాట్లాడుతూ అధ్యక్ష అభ్యర్థిగా విలియం స్క్రాంటన్ తరఫున ప్రచారం చేసేందుకే తాము రాజీనామా చేశామన్నారు.

# నాగ నాయకులతో జులై ఆఖరున చర్చలు

## —చాలిహా వెల్లడి

కలకత్తా, జూన్ 24: అంతా బాగా కొనసాగితే, అస్సాంలో వున్న నాగా విద్రోహ నాయకులతో జులై మధ్యాంతంలో భారత ప్రభుత్వం—మంత్రివర్గం ప్రారంభం చేయనున్నట్లు నేడు అస్సాం ముఖ్యమంత్రి శ్రీ చలిహా నేడు ఇక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.

నాగాభూమి పరిపాలనాధికారి ఈ బాటలో నిన్న గౌహతిలోగూడా మాట్లాడారు. అక్కడ పత్రికా విలేకరులతో గోష్ఠి జరుపుతూ నాగా భూమి శాంతి సంఘం అక్కడ పోరాటాన్ని ఆగిపోయేట్లు చేయగలదన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఈ శాంతి సంఘం నాగాభూమిలో శాంతి స్థాపనకు కృషి చేస్తున్నదనీ, అజ్ఞాతవాసంలో వున్న నాగా విద్రోహులను మంతనాలకోసం సిద్ధం చెయ్యాలని గూడా ప్రయత్నం చేస్తున్నదని, ఇంతవరకు ఈపని సంతృప్తికరంగానే సాగుతున్నదనిగూడా ఆయన చెప్పారు.

నాగాభూమిలో శాంతి, ఒక్క ఆ రాష్ట్రానికే గాక, దేశం అంతకిగూడా ముఖ్యం అన్నారు.

ప్రస్తుతం తుండ్ర విమణకు సరుకులపై మంతనాలు సాగుతున్నాయి. ఇవి ఫలిస్తాయనే అనుకుంటున్నారు అని చెప్పారు.

## సరజన్మ ఉత్కృష్టత

### శృంగేరి పీఠాధిపతుల ఉద్బోధ

("ఆంధ్రపత్రిక" విలేకరి)

హైదరాబాదు, జూన్ 23: "నరజన్మము అతి దుర్లభమైంది. అందు పురుష జన్మము అత్యంత దుర్లభమైంది. అది మానవునికి దైవము ఇచ్చిన వరము ప్రసాదము. ఎందుచేత అని అడుగవచ్చును. దీనికి పరిపూర్ణత శ్రేష్ఠత్వమైన పురుష జన్మమందే లభించుచున్నవి." అని శృంగేరి పీఠాధిపతులు జగద్గురు శ్రీమదభినవ విద్యాతీర్థ స్వాములవారు విద్వద్గోష్ఠిలో మాట్లాడుతూ ఉద్బోధించారు.

జగద్గురువులు ఇలా చెప్పారు: ఏ మానవ జన్మలో పరిపూర్ణత ఎట్లు ప్రాప్తించును అని అడుగవచ్చును. మానవునికి అయిదుగురు భార్యలనిస్తే సంతతి సంపదన ప్రయోజనము లక్ష్యే అట్టి వివాహములు జరిగెనని వాస్తవ ధారణమని చెప్పుటలు గలవు: విద్య, సభనిచ్చి, సుజనత పేద, ప్రార్థన ఈ అయిదుగురు మానవునికి జయము భార్యలు. దానము గాని, బంధువులుగాని, పరిపూర్ణతను ఇవ్వ జాలవు. నిజమైన మిత్రులు ఒక్కరే మానవునికి అపార ప్రాణ కోటిలేని గల లేదుమనను వ్యక్తపరుచు చున్నది. ఈ అసమానమైన శక్తి మానవునికి తప్ప మరెవ్వరికీనీ ప్రసాదించ బడలేదు.

ఈ విచారణశక్తి సహాయమున ప్రపంచ సృష్టియొక్క లోతును మానవుడు గ్రహించ గలుగుచున్నాడు. స్థితి లయములు గూడా అర్థము చేసుకొను చున్నాడు. మంచి చెడ్డల తారతమ్యము గ్రహించు చున్నాడు. తమ్మాలముగా పవిత్ర ప్రవర్తన వరుడగు చున్నాడు. వేద బోధనను గ్రహించ గలిగినాడు. అందు చేతనే వేదములు పరమప్రమాణ ములని పూహించ గలిగినాడు.

ఈ ప్రపంచమునకు అది లేదు, అంతము లేదు. దైవము లేక ఆదిశక్తి ఈ ప్రపంచము యొక్క కర్త అని ఆ సృష్టి కూడా యథాపూర్వకముగా కల్పింప బడినదని చెప్పబడు చున్నది. ఇంతేగాక అణుశక్తి విషయంలో గూడా ఈ సందర్భమునందు మానవుని యొక్క ఊహలకు అందినది. సామాన్యముగా మనము అనుకునే భూభ్రమణము, సూర్య భ్రమణము మొదలగునది గూడా అతని పూహకు అందినది. ఒక రోజున ఇచే శవ్వి ధర్మమని అన్న ప్రకృతి శాస్త్రము మరొక రోజున మారినది. అది కాలముయొక్క గుణము.

విచార యుక్తులవలన వేద మంత్రములు సహాయము చేసుకొని పై సమస్యలపై పొచ్చయిన విచారణను వచ్చినవారు చేశారు. కేవలము హేతువు పైననే ఆధారము చేసుకున్న పాదములు సరిగా వున్నవని తాత్కాలికముగా తోచును. అయితే ప్రకృతిపరిణామము సహజమైనది. అనేక మార్పులకు లోనైనది. హేతు వాదము పైన ఒక యుగములో శాశ్వత సత్య మనుకున్నది మరొక యుగములో ఇంకోక శాశ్వత సత్యముగేక మారుచున్నది. ఆ కారణము చేతనే వేదములలో చెప్పినది. వప్పు కొనుటకు మనవారు అంగీకరించలేదు. ఆ కారణముచేతనే బ్రాహ్మణుడై పుట్టి విద్యా సంపన్నుడై నూతన ప్రతిపాదనా సమర్థుడై ఉన్నవాడు పరిశోధన వివారణ, భాగ్యము కలిగియుండుట గొప్ప భాగ్యం. ఆ భాగ్యము కలిగినవారు మిక్కిలి అరుదు. అనేక జన్మ పుణ్య సంస్కారముల చేతనే అట్టి శక్తి గల జన్మ మానవులకు కలుగును.

లోకమునందు మనము చూచు ఈ పరిణామములు మాయా శక్తిలో నిర్మితమైనవని మానవుని యొక్క ఆత్మ పరమాత్మ ఏకమైన ఒకే పదార్థమని నిన్న, ధ్యానావస్థలో చిమగ్నులై నటువంటి వారే గ్రహించ గలిగిన విషయము. అట్టి విషయగ్రహణ శక్తి అనేక జన్మసంస్కార ఫలితముగాక మరి యొక్కటి ఎట్లు అగును.

## స్వతంత్రపార్టీ జనరల్ కౌన్సిల్

విశాఖపట్నం, జూన్ 24: స్వతంత్రపార్టీ జనరల్ కౌన్సిల్ సమావేశము, కేంద్ర వ్యవస్థానంపు సమావేశము, జూన్ 29, 30 తేదీలలో బొంబాయిలో జరుగుతాయి.

## ఆంధ్రప్రదేశ్‌లో లెవీ పద్ధతి రద్దు

### ఆహారమంత్రులసభలో సుబ్రహ్మణ్యం ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 24:

ఆంధ్రప్రదేశ్, మద్రాస్ రాష్ట్రాలలో ధాన్యపీకరణ, లెవీ వెంటనే ఆపివేయబడినదనీ, ఈ రెండు రాష్ట్రాలనుంచీ, దక్షిణ మండలంలోని ఇతరరాష్ట్రాలకు బియ్యం రవాణాపై గల సకల నిర్బంధాలను తొలగించటానికి కేంద్రప్రభుత్వం నిశ్చయించిందని శ్రీ సుబ్రహ్మణ్యం ముఖ్యమంత్రుల సమావేశంలో ప్రకటించారు. ఆయన ఇంకా ఇట్లా అన్నారు:

బెంగాల్‌లో ఒకచోట మంచి ఇంకోచోటికీ, ఒరిస్సానుంచి బెంగాలుకూ త్వరితంగా సరుకు రవాణా అయ్యేటట్లు చూడటానికి ఏమి చేయాలనేది ఆలోచించవలసివుంది. బెంగాల్‌కు కావలసిన సరుకంతా దిగుమతి అయిన బియ్యం, గోధుమనుంచి పంపటం సాధ్యంకాదు. దేశంలో అభి చేయాలని ధారాళంగా పంపటం ఎట్లాగా అన్నది చూడాలి.

మధ్యప్రదేశ్ నుంచి మహారాష్ట్రానికి, గుజరాత్‌కు ఆహారధాన్యాల రవాణాపైగల సకల నిర్బంధాలను వెంటనే తొలగించే దుకు ప్రభుత్వస్థాయి క్రియనిక్రియాల వద్దతి రద్దు చేయబడింది. పూర్వంవలె మామూలు వ్యాపార మార్గాలద్వారా ఇది జరగాలి.

ఆధారధాన్య వ్యాపారంలో ప్రభుత్వం ఎంత వరకూ పాల్గొనాలనేది ఈ సమావేశం నిర్ణయించవలసివుంది. ఇది నిర్ణయించేటప్పుడు మనం, తగు కాలంలో అంటే మూడు లేక నాలుగేండ్లలో ఈ వ్యాపారంలో ప్రభుత్వానికి 'అధికస్థానం' వుండాలనే లక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకోవాలని నా ఉద్దేశం.

ధరల స్థిరీకరణ విధానంలో భాగంగా 20 లక్షలటన్నుల బియ్యం, 10 లక్షల టన్నుల గోధుమ నిల్వచేయటానికి సేకరించవలసి వుంటుంది. ఇది ఒక్క తరుణంలో సాధ్యం కాదు. కాబట్టి అందుకొక కార్యక్రమం ఏర్పరుచుకోవాలి.

ప్రభుత్వ ధాన్య వ్యాపారమంతా ఎట్లా పనిచేసేదీ శ్రీ సుబ్రహ్మణ్యం ఇట్లా వివరించారు: ఈ సమస్యను ఏర్పాటుచేయటానికి ఈ సమావేశం అంగీకరిస్తే ప్రభుత్వ ధాన్యాలన్నీ రకరకాల వ్యవహారాలు చేయటం దాని విధానాలు చేయటమవుతుంది. ఆ సందర్భంలో ఇతరుల మిగతా లోకు వ్యాపారస్తులవలెనే ధాన్యం కొంటుంది. రైతులు సంతలదగ్గిన సంతవరకూ ఎక్కడ నిర్ణయించబడి వుంటుంది. ఇది మామూలు ప్రభుత్వ పద్ధతిలోగాక వ్యాపారపరిధిలో పనిచేస్తుంది.

## ఖమ్మంలో కలరా మగ్గురి మృతి

ఖమ్మం, జూన్ 24: గత మూడురోజులలో ఇక్కడ కలరా సోకి ముగ్గురు మరణించారు. ఈ అంటువ్యాధి 33 మందికి సోకినట్లు యింతవరకు తెలియవచ్చిన దని జిల్లా వైద్యశాఖాధికారి శ్రీ ఆంజనేయశర్మ చెప్పారు. టీకాలు వేయడం ప్రారంభికారు. 15 వేల మందికి టీకాలు వేశారు.

## సమితుల అధ్యక్షుల ఎన్నికలు

విశాఖపట్నంనుండి 'ఆంధ్రపత్రిక' విలేకరి ఇలా వ్రాస్తున్నారు:

### కశింకోట సమితి

కశింకోట పంచాయతీ సమితి అధ్యక్షుడుగా శ్రీ మందపాటి రామచంద్రరాజు తిరిగి ఎన్నికైనారు.

### పెందుర్తి సమితి

పెందుర్తి పంచాయతీ సమితికి అధ్యక్షులుగా శ్రీ అప్పన సుబ్రహ్మణ్యగుప్త ఎన్నికైనారు.

### గంట్యాడ సమితి

గంట్యాడ పంచాయతీ సమితికి శ్రీ యు. ఎస్. ఎస్. రాజు అధ్యక్షులుగా తిరిగి ఎన్నికైనారు.

కాకినాడనుండి 'ఆంధ్రపత్రిక' విలేకరి క్రింది సమితుల ఎన్నిక ఫలితాలను తెలియజేస్తున్నారు.

### పెద్దాపురం సమితి

పెద్దాపురం పంచాయతీ సమితికి అధ్యక్షుడుగా శ్రీ పంతం రాజారావు పోటీలేకుండా ఎన్నికైనారు. ఉపాధ్యక్షుడుగా శ్రీ ఇమ్మనపల్లి రామకృష్ణమూర్తి ఎన్నికైనారు.

### మారేడుమిల్లి సమితి

మారేడుమిల్లి పంచాయతీ సమితి అధ్యక్షుడుగా శ్రీ మూర్జ సన్యాసిరెడ్డి, ఉపాధ్యక్షుడుగా శ్రీ కొర్ల రాజారెడ్డి ఎన్నికైనారు.

### మేడ్చల్ పంచాయతీ సమితి

("ఆంధ్రపత్రిక" విలేకరి)

హైదరాబాదు, జూన్ 24: మేడ్చల్ పంచాయతీ సమితి అధ్యక్షుడుగా శ్రీ ఎస్. వి. రెడ్డి, ఉపాధ్యక్షుడుగా శ్రీ ఎస్. జగదీశ్వరయ్య ఎన్నికయినారు.

ముఖ్యమంత్రి సతి శ్రీమతి రాఘవమ్మ బ్రహ్మానందరెడ్డి ఈ నెల 19 న హిమాయత్ నగర్‌లో ఆంధ్రా బ్యాంకు మహిళలవాంచికి ప్రారంభోత్సవం జరిపినప్పటి చిత్రం.

# మలేసియాపై రష్యా ఇండోనీసియా ఏకీభావం

## సుకర్ణో - మికోయాన్ చర్చలపై సుబాంద్రియో ప్రకటన

బోగోర్ (పశ్చిమ జావా), జూన్ 24: మలేసియా విషయంలో ఇండోనీసియా అధ్యక్షుడు సుకర్ణో, సోవియట్ ప్రథమ ఉప ప్రధాని మికోయాన్ 'సంపూర్ణ ఏకాభిప్రాయానికి' వచ్చారని విదేశాంగ మంత్రి సుబాంద్రియో చెప్పారు.

సోవియట్ పార్లమెంటరీ ప్రతినిధివర్గం నాయకుడుగా శ్రీ మికోయాన్ మొన్నను ఇక్కడికి వచ్చారు. శ్రీ సుకర్ణో శ్రీ మికోయాన్ మలేసియా గురించి కూలంకషంగా చర్చించినట్లు శ్రీ సుబాంద్రియో చెప్పారు. ఈ చర్చల వివరం ఏమి ఆయన బయటపెట్టలేదు.

అదివారంనాడు జకార్తాలో తిరిగి ఈ ఇరువురిమధ్య చర్చ జరుగనున్నాయి. ఇండోనీసియా రష్యా అధ్యక్ష సాంకేతిక ఏర్పాటు విషయంలో ఉభయదేశాలమధ్య ఒప్పందాలు అవ్వడం సరికాదు కాగలదనీ మూడా శ్రీ సుబాంద్రియో అన్నారు.

### మలేసియాలోకి ఇండోనీసియా సేనలు

'శత్రుతులదినంలోని ప్రాంతం' (మలేసియా) ఇండోనీసియా వలంటీర్లతో నిండిపోతున్నదని ఇండోనీసియా — మలేషియా సరిహద్దున ఉంచబడిన ఇండోనీసియా వలంటీర్ బ్రిగేడ్ కమాండరు కర్నల్ నసిరిట్ మోక్టార్ అన్నారు.

టోక్యోలో అగనాయక సమావేశం విఫలం అవటంతో, మలేసియాలో ప్రవేశించి, స్థానికుల స్వాతంత్ర్య పోరాటానికి తోడ్పడే స్వేచ్ఛ ఈ వలంటీర్లకు ఏర్పడిందని ఆయన అన్నట్లు అంతరా వార్తాసంస్థ చెప్పడం చింది.

### నెలరోజుల్లో ఆఫ్రో ఆసియా దేశాలసంఘ సమావేశం

ఈ మలేసియా వ్యవహారాన్ని శాంతియుతముగా పరిష్కరించేమార్గం అన్వేషించే దుకు ఆఫ్రో ఆసియాదేశాల సంఘం ఒకటి ఒకవారోజులలో సమావేశం కాగలదని తాము నమ్ముతున్నట్లు ఫిలిప్పీన్స్ పార్లమెంటు ఉపసభాపతి సలిపద సెండటున్ అన్నారు.

ఆ సంఘంలో థాయ్‌లాండ్, జపాన్, పాకిస్తాన్, సమైక్య ఆరబ్‌రిపబ్లిక్కు ప్రతినిధులు ఉంటారనికూడా ఆయన అన్నారు.

అధ్యక్షుడు సుకర్ణో మలేసియా విషయంలో నిజంగా యుద్ధాన్ని కోరటంలేదనీ తను అభిప్రాయమని కూడా ఆయన అన్నారు.

ఇండోనీసియాతో తగాదా పరిష్కారానికి ప్రయత్నాలు జరగకుండా మలేసియా తలపులు జిడాయించలేదని మలేసియా ఉపప్రధాని తున్ అబ్దుల్ రజాక్ టోక్యోనుంచి కౌలాలంపూర్ తిరిగివచ్చాక అన్నారు.

ఆఫ్రో ఆసియాదేశాలు సంఘం చేసే ప్రతిపాదనలను పరిశీలించేందుకు మలేసియా, ఫిలిప్పీన్స్, ఇండోనీసియాల విదేశాంగమంత్రులు సమావేశం కావటానికి టోక్యో లో బస్సుకోబడిందన్న విషయంగురించి ప్రస్తావిస్తూ, తర్వాత ఎప్పుడయినా మంత్రుల స్థాయి సమావేశం ఏదైనా జరుగవచ్చునన్నారు.

ఇప్పట్లో ఈ తగాదా శాంతియుతంగా పరిష్కారం కావటం సాధ్యంకాదనేది స్పష్టమనీ, దుర్క్రమణను నిరమించే ఉద్దేశం ఇండోనీసియాకు లేకపోవడమే టోక్యో చర్చలు విఫలమవటానికి కారణమనికూడా ఆయన అన్నారు.

## చెరుకువాడ నరసింహం మృతికితెన్నేటిసంతాపం

హైదరాబాద్, జూన్ 24: ఆంధ్రప్రదేశ్‌లో మధ్యంతరపు ఎన్నికలు జరిపించవలసి గోదావరిలో అయనదొకటి, గాంధీజీ సందేశాన్ని ప్రజలకు వివరించినవారిలో వారికి మించినవారు ఇంకొకరు లేరు" అని శ్రీ చెరుకువాడ నరసింహంగారి మృతిపట్ల సంతాపము తెలుపుతూ శ్రీ తెన్నేటి విశ్వనాథం గారు అన్నారు.

"చెరుకువాడ నరసింహంగారు పోయినారన్నవార్త విని నిర్ఘాంతపడినాను. ఆయన మహావక్త. ఆ రోజుల్లో ఆయనను 'ఆంధ్రడెమోస్తనీస్' అనేవారు. ప్రతిభ, వక్తృత్వము నిరాడంబరత్వముదారా ఎంతటి మహాసభనైనా లొంగదీసుకొనేవారు. వ్యక్తిత్వము అన్నన్ని కారణములుగా ఇటీవలివారి పేరును పనడము జరగలేదు. అయినప్పటికీ ఈనాడు స్వాతంత్ర్య ఫలితమును అనుభవిస్తున్నవారు వారిని మరచిపోవడానికి వీలులేదు, మరచిపోలేము. జాతియోద్యమము ప్రారంభము నుండి చనిపోయేవరకు వారుచేసిన త్యాగాన్ని స్మరించలేము. ముఖ్యమంత్రి ఆయన సహచరులు జాతికి శ్రీ నరసింహంగారు చేసిన సేవకు ఏదైనా స్మారకచిహ్నము ఏర్పాటు చేయగలరని ఆశిస్తున్నాను." అని శ్రీ తెన్నేటి విశ్వనాథం చెప్పారు.

# పంతెనకు లారీ ఢీ

## ఒకనిమృతి: ఇద్దరు క్షతగాత్రులు

("ఆంధ్రపత్రిక" విలేకరి)

హైదరాబాదు, జూన్ 24: ఎక్కడనో ఎక్కడో ఏ లారీ ఎంతపొరపాటోయ్యి మీద ఒకరాతిమీద లారీ కొట్టుకుపోవడంవల్ల జరిగిన ప్రమాదంలో ఒకరు మరణించారు. ఇద్దరు గాయపడ్డారు.

నాయుడిగారిలో ఒకవిధ పరిస్థితి ప్రమాదకరంగా వుంది.

ఈ సంఘటన మొన్న ఆదివారంనాడు జరిగినట్లు, నిన్న నిర్వడిచేసిన వార్తవల్ల తెలుస్తున్నది.

ఈ లారీ సంబంధించినవారు వేసుకని యెర్రగుంటనుంచి ఏలూరువైపుకు వస్తున్నదని, దారిలో పొలాలట్లుగా ప్రక్కకుచేయగా అది కుడివైపుకు తిరిగి పంతెనకు కొట్టుకొని గోతిలో పడిపోయిందని. అప్పుడు ఆ పంతెనమీద నిద్రిస్తున్నట్లు ఇద్దరినీ దుగా ఆలారీ పోయిందని, తరిక్లీనరుతో పాటు వాడుగూడా అగుంటలోకి దొర్లిపోయారని తెలుస్తున్నది.

వీరిలో ఒకరు అక్కడికి అక్కడే మరణించారు. తక్కిన ఇద్దరిని ఏలూరులోని హెడ్ క్వార్టర్స్ ఆస్పత్రిలో చేర్చారు.

పోలీసులు, కేసు నమోదుచేసి, దర్యాప్తు ప్రారంభించారు.


ప్రభాత్ - మద్రాసు
ఇప్పుడు ప్రదర్శింపబడుచున్న చిత్రం
కలవారి కోడలు
ఎన్. టి. రామారావు, కృష్ణకుమారి

MERCURY * SPECIAL NB
మెర్‌కురీ మేలురకం పెనిసిళ్లు
కోహినూరు పెన్సిల్స్, ఇంగ్లాండ్ తయారుచేయు
ఎల్. & సి. హార్డ్‌ట్మత్ (గ్రేట్ బ్రిటన్) లిమిటెడ్ వారి సాంకేతికసహకారముతో
ది మద్రాస్ పెన్సిల్ ఫ్యాక్టరీ
3, స్టాంగర్ వీధి, మద్రాస్-4. వారిచే తయారు చేయబడినవి



అంధ్రప్రదేశ్ సోల్ డిస్ట్రిబ్యూటర్లు
మెసర్స్ వి. పెరుమాల్ చెట్టి & సన్స్
5-9-275, మహాత్మాగాంధీరోడ్, హైదరాబాద్
Aruna

ది సివిల్ ఇంజినీరింగ్ కాలేజి
స్థాపితం: 1955
మచిలీపట్టణము (రిజిస్టర్డు)
AMIE పరీక్షలకు దేశమున కంతయు
పేర్పడనిన శిక్షణా కేంద్రము
AMIE, స్టూడెంటుషిప్పు, సెక్షను ఎ, బి., సివిల్ మెకానికల్ కోర్సులకు పగటి కాలేజీ. గవర్నమెంటువే బి.యి. డిగ్రీకి సమంగా గుర్తింపబడి, ప్యాసైనవారికి నెలకు రు. 325/- అంతకు మించిన జీతముపై ఉద్యోగాలు లభ్యమగుచున్నవి.
P.U.C., H.S.C., B.Sc., (ప్యాసు అయినవారు, పదివేలవారు) ప్రవేశార్హులు. బహు ప్రావీణ్యము గల అధ్యాపక బృందము — ప్యాసు అత్యధిక శాతము. హాస్టలు వసతి గలదు. పునః ప్రారంభం 22-6-64. ప్రాస్పెక్టసు, దరఖాస్తు ఫారము లకు ప్రిన్సిపాలుకు రు. 1-25 లు పంపవలెను.
N. T. జ్ఞానప్రకాశం, M.E., AMIE.

పిల్లలకడుపునొప్పులుత్వరలోనివారించును

గైపానిల్ (గైప్ మిక్చర్)
'టువనాల్' వారి ప్రోడక్టు
మార్టిన్ అండ్ హారిస్ (ప్రైవేట్) లిమిటెడ్,
రిజిస్టర్డ్ ఆఫీసు: మర్కెంటైల్ బిల్డింగ్స్, లాల్ బజారు, కలకత్తా-1.
బ్రాంచులు: బొంబాయి, మద్రాసు, న్యూఢిల్లీ, విజయవాడ, శ్రీనగర్, పట్నా, కాన్‌పూర్, జైపూర్ ఎటి, జబల్‌పూర్, హైదరాబాద్, గౌహతి, ఎర్నాకులం, కటక్, చండీగఢ్, బెంగుళూరు, అహమదాబాదు.
G/P/3

# కైరాన్ ఆఫీసర్లపై అభియోగాల తయారీ

## స్పెషల్ ఆఫీసర్‌గా మంచండా నియామకం! స్వరణ్‌సింగ్ కృషి విఫలమైతే పోటీ వివరం

న్యూఢిల్లీ, జూన్ 25: దాస్‌కమిషన్ నివేదికలో ఉదహరించబడిన అధికారుల పైన, మరికొందరిపైన అభియోగాలకు తుదిరూపమిచ్చే సందర్భంలో పంజాబ్ ప్రభుత్వపు ప్రధానకార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్‌గా శ్రీ బి. ఎస్. మచండాను (కంపెనీ లా నిర్వహణశాఖ సంయుక్త కార్యదర్శి), నియమించనున్నట్లు నిన్ననిక్కడ తెలియవచ్చింది.

శ్రీ కైరాన్ పంజాబ్ ముఖ్యమంత్రిగా వున్నప్పుడు జరిగిన కొన్ని వ్యవహారాలపై దాస్ కమిషన్ విచారించి నివేదిక అందచేసిన విషయం పాటకులకు విదితమే.

### పార్లమెంటు సమావేశ సమయానికి పరిశీలన పూర్తి చెయ్యవలసిందని రాష్ట్రానికి నందా అభ్యర్థన

న్యూఢిల్లీ, జూన్ 24: వచ్చే పార్లమెంటు సమావేశం ప్రారంభమయ్యేలోగా దాస్ కమిషన్ నివేదికను, దానికి సంబంధించిన విషయాలను పరిశీలించడం పూర్తి చెయ్యవలసిందని పంజాబ్ ప్రభుత్వాన్ని దేశీయాంగశాఖమంత్రి శ్రీ జి. ఎల్. నందా అభ్యర్థించినట్లు, తెలుస్తున్నది.

శ్రీ నందా, శ్రీ జె. ఎల్. బోధి (దేశీయాంగశాఖ ఉపమంత్రి), శ్రీ జి. ఎస్. కాహ్లాన్ (పంజాబ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి) వేడెక్కిన ఇష్టాగోష్ఠి సమావేశం జరిపినప్పుడు దాస్ కమిషన్ నివేదికలో మంత్రులుకాక ఆఫీసర్ల, తదితరులపై అభియోగాలు తయారు చెయ్యడంగురించి వత్రాలు, ఫైల్సు పరిశీలించడం గురించి అలోచించారు.

దేశీయాంగశాఖ కార్యదర్శి శ్రీ వి. విశ్వనాథన్‌కూడా ఈ సమావేశానికి హాజరైనారు.

ఈ పనులజరగను స్పెషల్ ఆఫీసర్‌ను నియమిస్తున్నట్లు పంజాబ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ నందాకు తెలియజేసినట్లు తెలుస్తున్నది. పార్లమెంటు సమావేశ ప్రారంభానికిపూర్వమే తమపని అంతా పూర్తి అయ్యేందుకు అవసరమైతే అదనపు సిబ్బందిని నియమించగలనని శ్రీ నందా సూచించినట్లు తెలుస్తున్నది.

### స్వరణ్‌సింగ్ ఆశాభావం

న్యూఢిల్లీ, జూన్ 24 పంజాబ్ ముఖ్యమంత్రిపదవికి ఆమోదార్హుడైన వ్యక్తిని కనుగొనేదుకై ని ముకుడైన సర్దార్ స్వరణ్ సింగ్ అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజుతోను, ప్రధాని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రితోను నేడు గంటసేపు సంభాషించారు.

చండీగఢ్‌నుంచి నేటి ఉదయమే తిరిగి వచ్చిన శ్రీ స్వరణ్ సింగ్ రాష్ట్ర కాంగ్రెసుపార్టీ సభ్యులతో తిరిగి సమాలోచనలు జరపడంనిమిత్తం జూన్ 27 వ తేదీన చండీగఢ్ వెళ్లనున్నారు.

పంజాబ్ లెజిస్లేచర్ కాంగ్రెసు పార్టీ నాయకునిని ఎన్నిక గురించి ఏదైన నిర్ణయం జరిగిందా అని విలేఖరులు ప్రశ్నించగా శ్రీ కామరాజ్ సమాధానం చెబుతూ "శ్రీ స్వరణ్ సింగ్ చాలా గట్టినమ్మకంతో ఉన్నారు. పరిస్థితులన్నీ నిరీక్షించుదాము" అని అన్నారు.

రెండవసారుగా ప్రస్తుతకూడా స్వరణ్ సింగ్ ఒకరిని నిర్ణయించలేనిసమయంలో కాంగ్రెస్ అధ్యక్షస్థానం ప్రమేయం లేకుండా కాంగ్రెస్ లెజిస్లేచర్‌పార్టీయే నాయకుని ఎన్నుకునేందుకు అనుమతించబడగలదని అభిజ్ఞవర్గాల ద్వారా తెలుస్తున్నది.

పంజాబ్ అపద్ధర్మప్రభుత్వం ముఖ్యమంత్రి డా. గోపీచంద్‌భార్గవా భారతప్రధాని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రిని నేడిక్కడ కలుసుకున్నారు.

పంజాబ్‌రాష్ట్ర రాజకీయపరిస్థితి గురించి చర్చ జరిగినట్లు తెలుస్తున్నది.

తనను ఏకగ్రీవంగా ఎన్నుకొనేపక్షంలో పార్టీ నాయకత్వం వహించడానికి డా. భార్గవా సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తున్నది.

### డెయిరీ డిప్లొమా ఫలితాలు

కార్నాల్ (పంజాబ్), జూన్ 24: 1964 ఏప్రిల్‌లో 'బోర్డు ఆఫ్ డెయిరీ ఎడ్యుకేషన్' (భారత ప్రభుత్వము) వారు జరిపిన 'ఇండియన్ డెయిరీ డిప్లొమా" పరీక్ష (వార్షిక) ఫలితాలు. క్రింది నంబర్లు గల అభ్యర్థులు ఉత్తీర్ణులైనారు:

ఫస్ట్ ప్రొఫెషనల్ పరీక్ష—(డెయిరీ టెక్నాలజీ) పేపర్లు: 2 7 13 14 15 19 22 23 24 25 26 28 29 30 32 33 34 35 36 38 39 41 42 43 44 45 46 47 48 49 50 53 54 55 56 57 59 60 61 63 64 66 67 68 69 70 71 72 76.

సెప్లిమెంటరీ: 1 3 4 5 8 18 20 21 27 37 40 51 52 62 65 73 74 75 77 78 79.

అన్ని సబ్జెక్టులలో (థియరీ, ప్రాక్టికల్స్) పరీక్షలకు తిరిగి కూర్చోనునివారు: 31 58.

ఫస్ట్ ప్రొఫెషనల్ పరీక్ష— (డెయిరీ పాస్చుంరైజ్ పేపర్లు: 80 81 82 83 86 87 88 89 91 92 93 94 98 99 100 03 04 05 07 09 10 12 13 16 17 18 20 22.

సెప్లిమెంటరీ: 84 85 90 95 96 97 101 02 06 08 14 15 21.

ఫైనల్ ప్రొఫెషనల్—(డెయిరీపాస్చుంరైజ్) ప్రథమ శ్రేణి: 175 77 80 81 82 85 86 87 88 94 203.

పాస్: 176 83 84 91 95 99 200 01 02 05 06.

సెప్లిమెంటరీ: 178 90 92 93 96 97 204.

### థియరీ ప్రాక్టికల్స్‌లో ఉత్తీర్ణులు

1 3 4 6 7 8 9 10 11 12 13 15 17 18 19 20 21 24 25 26 27 28 29 30 31 32 33 34 35 36 37 38 39 40 41 44 45 46 47 48 49 50 51 52 53 54 55 57 58 60 62 63 65 66 67 68 69 71 72 73 74 75 77 78 81 82 83 84 85 86 87 88 92 94 95 96 99 100 01 03 04 05 06 07 08 10 15 16 18 20 21 23 25 27 28 29 30 31 35 36 37 39 40 41 43 47 49 50 53 54 55 56 57 58 59 60 62 63 64 65 66 68 69 71 73 74 75 77 78 79 81 82 84 85 86 88 90 94 97 98 99 200 01 02 04 05 07 08 09 10 11 12 13 14 15 16 17 18 19 20 21 22 23 24 25 26 27 28 29 30 31 32 33 34 35 36 37 38 39 40 41 42 43 44 45 46 48 50 51 52 55 56 57 58 61 62 63 65 66 69 71 72 73 74 75 76 77 78 79 82 83 84 85 86 87 88 90 91 92 93 94 95 97 98 99 300 01 02 03 04 05 06 07 08 09 10 11 12 13 14 15 16 17 18 19 20 22 23 27 28 29 30 31 32 34 35 36 37 38 40 41 42 43 44 45 46 49 53 54 55 57 58 60 61 70 73 74 75 76 77 78 79 80 81 82 84 85 87 88 89 90 91 92 93 94 95 97 98 99 400 01 02 03 04 05 06 07 08 10 14 15 16 17 18 19 20 22 23 24 25 26 27 28 29 30 31 32 34 35 37 38 39 40 42 43 45 46 47 49 50 51 52 53 54 55 56 57 58 59 60 61 62 64 66 67 68 69 70 71 73 74 75 76 77 79 80 81 82 83 84 85 86 87 88 90 91 93 94 95 96 97 99 502 03 04 05 06 07 09 10 11 12 13 14 15 16 17 18 19 21 22 23 24 25 26 27 28 29 30 31 32 33 34 35 36 37 38 39 40 41 42 43 44 45 46 47 48 49 50 51 52 53 54 55 56 57 58 59 60 61 62 63 64 65 66 67 69.

ప్రాక్టికల్స్‌లో మాత్రం ఉత్తీర్ణులు: 2 5 16 22 23 43 56 59 61 64 70 76 79 93 97 98 102 11 17 22 24 26 32 33 34 38 44 45 46 48 51 52 57 70 72 76 83 87 89 91 93 95 96 203 06 47 49 53 54 59 60 64 67 68 70 80 81 89 96 321 24 25 26 33 39 47 48 50 51 52 56 59 63 96 411 12 13 21 33 36 44 48 63 65 72 78 89 98 520 56 68.

క్రింది నంబర్లుగల అభ్యర్థులు గ్రూపు టెస్టు క్రింద పరీక్ష పూర్తి చేసుకున్నారు: 571 72 73 74 76 80 84 85 87 90 91 93 601 05 16 17 18 19 20 24 27 29 31 34 37 39 41 44 46 48 50 54 56 59 60 61 63 64 65 66 68 70 72 74 77 78 84 85 86 87 90 92 94 95 96 97 98 99 705 06 07 09 11 12 13 14 15 17 18 19 20 23 26 27 31 33 34 35 43 45 52 59 67 70 71 78 79 80 81 84 85 86 87 మరియు 88.

క్రింది నంబర్లుగల అభ్యర్థుల ఫలితాలు (అటెండెన్సు కొరత కారణంగా) నిలిపి వేయబడినవి: 42 80 89 90 91 109 12 13 14 19 42 92 362 63 64 66 67 68 69 71 72 409 501 మరియు 508.

స్కూలు పెడాగాగ్జీలు నుండి కొంత సమాచారము అందని కారణంగా 161 నంబరు విద్యార్థి ఫలితము ఆపివేయబడినది.

రష్యా ఉపప్రధాని శ్రీ ఏ. ఐ. మికోయన్ ఇటీవల న్యూఢిల్లీని సందర్శించారు. ఆయన జూన్ 21 వ తేదీన శాంతిఘాట్‌లో నెహ్రూ సమాధిపై పూలహారాన్ని ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు.

# అస్సాంలో వరదలు

## అనేక సబ్‌డివిజన్‌లలో బహుగ్రామాలకు ముంపు

గౌహతి, జూన్ 24: బ్రహ్మపుత్రి, దాని ఉపనదులు పొంగి పొర్లుతూవున్నందువల్ల అస్సాంలో వరదపరిస్థితి తీవ్రరూపం ధరించింది.

ఈ వరదలవల్ల ఉత్తర కామరూప్, దిబ్రుఘర్, జోర్‌హాట్, శివ్‌సాగర్, గోలాఘాట్, ధుబ్రి సబ్-డివిజన్‌లలో అనేక గ్రామాలు జలమయం అయిపోయినాయి.

బ్రహ్మపుత్రతో సహా ఆన్నినదులు ఇంకా పొంగుతున్నాయి.

ఈ వరదలవల్ల జర్హాట్ సబ్ డివిజన్‌లో తొమ్మిది గ్రామాలు ఘోరంగా దెబ్బతిన్నాయి. 300 ఇళ్లు, 30 బడులు విస్తీర్ణంలో పంట పాడైపోయినాయి.

### ఉపరాష్ట్రపతి సౌహార్దయాత్ర

#### అల్జీరియా, మొరాకో, టునీసియాలకు

న్యూఢిల్లీ, జూన్ 24: ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్ అల్జీరియా, మొరాకో, టునీసియాలలో మూడువారాలపాటు సౌహార్దయాత్ర చేయటానికై నేడు బయలుదేరి వెళ్లారు.

ఉపరాష్ట్రపతికి విమానాశ్రయంవద్ద పెట్రోలు మంత్రి హుమయూన్ కబీర్, విమాన దళాధిపతి ఏర్‌మార్షల్ ఎ. ఎం. ఇంజనీర్, నౌకా దళాధిపతి వైస్ అడ్మిరల్ బి. ఎస్. సోమన్, విదేశీ వ్యవహారశాఖ ఉన్నతోద్యోగులు ఏర్పాటు చేస్తారు.

ఈ యాత్ర దేశాలతో మన దేశానికి గల స్నేహసంబంధాలను దృఢతరం చేసే వుద్దేశంతో తమ యాత్ర సంకల్పించాలని, ఎంతో పరోజనాన్ని తాము ఆశిస్తున్నారని డాక్టర్ హుసేన్ పత్రికలవారితో మాట్లాడుతూ అన్నారు.

### మైసూరు సంయుక్త సోషలిస్టు పార్టి

బెంగుళూరు, జూన్ 24: మైసూరులో సంయుక్త సోషలిస్టు పార్టీ నిన్న ఏర్పాటు చేయబడినది. ఈ విషయమై అవసరమైన మార్పులకు ఏర్పాటు చేసి ఈ కొత్త పార్టీకి గుర్తింపు నివ్వవలసిందిగా కోరుతూ మైసూరు శాసన సభ ప్రతిపక్ష నాయకుడు శ్రీ శివప్ప (పి.ఎస్.పి.) శాసన సభ సభాపతికి వ్రాశారు.

మైసూరు శాసన మండలిలో పి.ఎస్.పి. సభ్యుల సంఖ్య 22. వీరంతా సంయుక్త సోషలిస్టు పార్టీలో చేరక పోవచ్చు. శ్రీ శివప్ప నిన్న పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ ప్రజాస్వామ్యక్షేమం దృష్ట్యా కాంగ్రెసువారు ప్రతిపక్షాన్ని చెడగొట్టరాదని, సంయుక్త సోషలిస్టు పార్టీని రాష్ట్రములోని పి.ఎస్.పి. అందరు బలపరుస్తున్నారని అన్నారు. (స్వ.వి.)

### బోదవ్యాధి నిర్మూలన

#### మున్సిపల్ కమిషనర్లకు శిక్షణ

రాజమండ్రి, జూన్ 23: రాజమండ్రిలోని ఫిలేరియాసిస్ ట్రయినింగు సెంటర్లులో కర్నూలు, అనంతపురం జిల్లాలు మినహా ఆంధ్ర ప్రాంతంలోని తొమ్మిది జిల్లాలలోని మునిసిపల్ కమిషనర్లకు 'బోదవ్యాధి' కి సంబంధించిన వివిధ విషయాలపై శిక్షణ తరగతులు నిన్న ప్రారంభమయ్యాయి.

శ్రీ ఎస్.కె.ధార్ (అసిస్టెంటు డైరెక్టరు) ఈ శిక్షణ తరగతులు నిర్వహిస్తారు. శ్రీ ధార్, శ్రీ బి.యస్. శ్రీవాత్సవ, శ్రీ పి. కె. ఎం. మీనాస్ ఫైలేరియా (బోదవ్యాధి) ను గురించి ఉపన్యాసాలిస్తారు. ఈ నెల 25 వ తేదీ వారందరూ మండపేటలోని బోదనివారణ కేంద్రాన్ని సందర్శిస్తారు. (స్వ.వి.)

# పరిపాలనా సంస్కరణల సంఘం విచారణాంశాలు

హైదరాబాద్, జూన్ 24: ఆంధ్ర ప్రభుత్వం నిర్వాటుచేసిన పరిపాలనా సంస్కరణాసంఘం పరిశీలించదగు అంశాల గురించి అధికారరీత్యా నేడు ప్రకటించబడింది.

(1) పరిపాలనా వ్యవస్థను సమీక్షిస్తూ వుండాలి. అది నివిధంగా పనిచేస్తూవున్నదో గమనించాలి. సంక్షేమరాజ్యంలో ప్రజాస్వామిక ప్రభుత్వానికి తగినదో కాదో చూడాలి. ఆర్థిక స్థోమతకు తగినట్లు దాని సామర్థ్యం పెరగడానికి బాగుపరచడానికి తగు సిఫార్సులు చేయాలి.

(2) పని లయ బాధ్యతలను విచారించాలి, వివిధశాఖల పనులను గమనించాలి. నివిధంగా ఈ బాధ్యతలు నిర్వహణీచేస్తే బాగుంటుందో సూచన ఇవ్వాలి.

(3) అధికార వికేంద్రీకరణ, బదలాయింపులకు వీలుగా సూచనలుచేయాలి. ఆవిధముచేస్తే ఆయాస్థాయిలలో చొరవ, బాధ్యతలు, పెరుగుతాయి. పనులు త్వరగా తెలుతాయి.

(4) జిల్లా కార్యాలయాలలో నివిధశాఖల మధ్య పని సమన్వయం కుదరడానికి నలహాలివ్వాలి. స్థానికశాఖలకూడా ఇదే పద్ధతిగా సూచనలివ్వాలి.

(5) ప్రభుత్వ కార్యాలయాలలో పౌర సంబంధాలు ఏస్థాయిలోవున్నదీ పరిశీలించి అభివృద్ధి చెందడానికి సిఫార్సులు గావించాలి.

(6) ఫిర్యాదులు, విన్నపాలపట్ల బాగా శద్ధవహించేట్లు చూడాలి.

(7) అన్నిస్థాయిలో అవినీతి నిరోధానికి సూచనలు చేయాలి.

పౌర పరిశీలనపట్ల ఆసక్తిగల వ్యక్తులు, సంస్థలు, ఉద్యోగుల సంఘాలు, తమ సలహాలను ఈ కమిటీకి కార్యదర్శిపేర హైదరాబాదు-22 చిరునామాకు వెంటనే జులైలోగా తెలియజేయవచ్చును.

### హోస్పేట-గుంటకల్లు బ్రాడ్‌గేజ్ మార్గం

న్యూఢిల్లీ, జూన్ 24: హోస్పేట-గుంటకల్లు లైనులో వేస్తున్నదనవు బ్రాడ్‌గేజ్ మార్గం పనే సంవత్సరానికి రవాణా సౌకర్యాలకు సిద్ధం అవుతుందని తెలుస్తున్నది.

దీని నిడివి 113 కిలోమీటర్లు, దీనిమీద పని చురుగ్గా సాగుతోంది. గుంటకల్లు నుంచి హిగిరివ్రకు ఈ మార్గ నిర్మాణం దాదాపు పూర్తి అయింది.

### వ్యాపార నిర్వహణ విద్యాబోధ

#### ప్రతి విశ్వవిద్యాలయంలో ప్రవేశపెట్టే ప్రతిపాదన

శ్రీనగర్, జూన్ 25 ప్రతి విశ్వవిద్యాలయంలోనూ వ్యాపార నిర్వహణ విద్యాబోధను ప్రవేశపెట్టాలన్న ప్రతిపాదనను కేంద్రప్రభుత్వం గట్టిగా ఆలోచిస్తుందని కేంద్ర విద్యామంత్రి ఎం. సి. చాగ్లా అన్నారు.

దేశంలో టెక్నాలజీ సత్వరాభివృద్ధి దృష్ట్యా ఇది చాలా ముఖ్యమని ఆయన అన్నారు.

శ్రీ చాగ్లా 5 రోజులపాటు ఇక్కడ వుండబోవటానికి నిన్న వచ్చారు. విమానాశ్రయంవద్ద ఆంధ్రరాష్ట్ర వ్యవహారాల మంత్రి డి. పి. ధర్, కార్మిక మంత్రి శ్రీలోకనాథ్ ప్రభృతులు ఆయనకు స్వాగతం చెప్పారు.

### ఆయిల్ ఇండియా సంస్థ: డివిడెండు ప్రకటన

గౌహతి, జూన్ 23: 1963 సంవత్సరానికి ఆయిల్ ఇండియా లిమిటెడ్‌సంస్థ తన లాభాలకు "పెయిడ్‌అప్ ఈక్విటీ క్యాపిటల్"లో నాటాకు రు 120 వంతున డివిడెండు ప్రకటించింది. అనగా వన్నులన్నీ చెల్లించాక కనీసపు డివిడెండు 9 శాతం ఉంటుంది. 1963లో తాత్కాలిక డివిడెండుగా నాటాకు రు. 40 వంతున ప్రకటించబడింది. ఇప్పుడు రు. 80 ప్రకటించారు. కంపెనీ ఐదవ వార్షిక సమావేశంలో చెయిర్మన్ శ్రీ బిందాబాయి, కె.దేశాయ్ ఈ ప్రకటన చేశారు.

1963లో సాగిన కార్యకలాపాలను శ్రీ దేశాయ్ సమీక్షించారు. పారిశ్రామిక అర్థికవ్యవస్థలో పెట్రోలియం సరుకుల ప్రాముఖ్యాన్ని వివరించారు. దేశంలో చమురు ఉత్పత్తికి సంస్థచేస్తున్న కృషిని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రణాళిక ఆఖరుకు 60 లక్షల టన్నుల క్రూడాయిలు ఉత్పత్తి కావలసి ఉన్నదన్నారు.

ఈ సంస్థ భారతప్రభుత్వానికి, బర్మా షెల్‌కు, సమానంగా చెందినది. దీని పెట్టుబడి రు. 50 కోట్లు.

### అస్సాం-పాక్ సరిహద్దున పోలీసుగస్తీ ఖర్చు

#### పూర్తిగా భరించటానికి కేంద్రం అంగీకారం

షిల్లాంగు, జూన్ 24: అస్సాం— తూర్పు పాకిస్తాన్ సరిహద్దు వెంబడి పోలీసుల నుంచటానికికయ్యే యావత్తు ఖర్చును తాను భరించటానికి భారతప్రభుత్వం అంగీకరించింది. ఈ వ్యవహారానికి అస్సాం కేంద్రం భరిస్తున్న వాటాకు తోడు ఎంతో సొమ్మును వెచ్చిస్తున్నది.

రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ కేంద్రం యావత్తు ఖర్చును భరించటానికి అంగీకరించిందని పత్రికా ప్రతినిధులకు వెల్లడించేశారు. ఆయన అస్సాం పెట్టుబడులకు సంబంధించిన అనేక విషయాలపై కేంద్ర ఆర్థిక మంత్రితో చర్చలు జరిపి నిన్ననే షిల్లాంగ్ చేరుకున్నారు.

కేంద్ర ఆర్థికమంత్రికి ఆయన రాష్ట్రం యొక్క ఆర్థికపరిస్థితి క్లిష్టంగా ఉన్నట్టు తెలియజేశారు. తూర్పు పాకిస్తాన్‌నుండి వచ్చిన శరణార్థులనిమిత్తం ఖర్చుపెట్టాల్సి రావటంతో పరిస్థితి మరికొంత క్లిష్టంగా మారిందని ఆయన తెల్పారు.

### కానిస్టేబుల్‌కు రు 50 జరిమానా

నెల్లూరు, జూన్ 23: నెల్లూరు గౌరవ రైల్వే మేజిస్ట్రేటు శ్రీ ఆర్. నరసింహంసెట్టి రైల్వే చట్టము 112/1 ఎ—సెక్షన్ క్రింద గూడూరు రైల్వే పోలీసు కానిస్టేబుల్ శ్రీ సి. సత్యానందంకు రు. 50 లు జరిమానా విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో ఒక నెల సాధారణ శిక్ష అనుభవించాలని మేజిస్ట్రేటు తమ తీర్పులో పేర్కొన్నారు. సెలవుపై ఉండిన కానిస్టేబుల్ సత్యానందం 28—11—63 న మద్రాసు బిట్రగుంట సెక్షన్‌లో టిక్కెట్టు లేకుండా ప్రయాణం చేసినట్లు, టిక్కెట్టు లేకుండా మరొకరివి మద్రాసు నుండి తన వెంట తెచ్చినట్లు, మద్రాసు సెంట్రల్ తిరువళ్లూరు, కోరుమాట్, తండియార్ పేట రైల్వేస్టేషన్ల నుండి జారీచేయబడిన ఇదివరకు ఒక సారి వినియోగించబడిన టిక్కెట్లను ప్రయాణికులకు అమ్మే ఉద్దేశంతో తనవద్ద ఉంచుకున్నట్లు ప్రాసిక్యూషన్‌వారు ఆరోపించినట్లు తెలుస్తున్నది. 77 వ నంబరు రైలులో 3 వ తరగతి పెట్టెలో నిద్రపోతుండగా గూడూరు రైల్వే స్టేషన్‌లో శ్రీ సత్యానందంను రైల్వే స్క్వాడ్‌వారు పట్టుకున్నారు. శ్రీ బి.ఎన్. మూర్తి (సి.టి.సి.) ప్రాసిక్యూషన్ నడిపారు. శ్రీ సి.వి. నరసింహం (నెల్లూరు వకీలు) ముద్దాయి తరపున వాదించారు.

### హిందూస్తాన్ ఉక్కు నిర్మాణసంస్థ ఏర్పాటు

కలకత్తా, జూన్ 23: భారత ప్రభుత్వం "హిందూస్తాన్ ఉక్కుకర్మాగారాల నిర్మాణ సంస్థ"ను ప్రభుత్వరంగంలో ఏర్పాటు చేసింది. బొకారోతోసహా ముమ్మందు అన్ని ఉక్కు కర్మాగారాల నిర్మాణంలోను ఈ సంస్థ పాల్గొంటుంది. దీని అనుమతి పొందిన పెట్టుబడి రు 1 కోటి. నేడే ఈ కంపెనీ రిజిస్టరయినది. దీని ప్రధానకార్యస్థానం కలకత్తాలో ఉంటుంది.

ఉక్కు— ఇనుము యంత్రాల అమర్పు, నిర్వహణకు, అభివృద్ధి, కర్మాగారాల నిర్మాణం, పొంత్రిలు, ఫర్నేసులు, కోక్‌ఓవెన్లు, ఎరువుల కర్మాగారాల, ఫ్యాక్టరీల, "డాం"ల, బరాజ్‌ల, నిర్మాణం, అభివృద్ధి వగైరాలన్నీ ఈ సంస్థ అదుపాజ్ఞలకు లోబడే జరుగుతాయి.

కంట్రాక్టర్లు, ఇంజనీర్లు, సర్వేయర్లు, ఎస్టిమేటర్లు, డిజైనర్ల పనులుకూడా మామూలుగా ఈ సంస్థ చేస్తూ ఉంటుంది. నిర్మాణ ఇంజనీర్ల కేడర్ సృష్టించడంకూడా దీని పనే! వీరు ఉక్కుమిల్లుల నిర్మాణం, అమర్పు విషయాలలో నిపుణులై ఉంటారు. యంత్రాలు, వాటి భాగాల, వ్యాగన్ల, పనిముట్లు, కొనుగోలు— అమ్మకం— మార్కెటింగు విదుదం— ఎగుమతి, దిగుమతి వ్యవహారాలన్నీ ఈ కంపెనీ చూస్తుంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో ఇది ఒప్పందాలు చేసుకోవచ్చు.

అమెరికాలో చాలామంది విద్యార్థులు తమ శిక్షణాల విద్య అవసరాల నిమిత్తం కొద్ది సమయం పనులు చేస్తూంటారు ఒక విద్యార్థి మిల్వాకీ పెద్దగల ఒక ఫౌండ్రీలో పనిచేస్తున్న దృశ్యం.

# పంచాయతీ సమితులకు అధ్యక్షుల ఎన్నిక

కర్నూలు, జూన్ 24: కోడుమూరు పంచాయతీ సమితికి అధ్యక్షుడుగా, కర్నూలు జిల్లా పరిషత్ మాజీ అధ్యక్షులు శ్రీ కె. విజయభాస్కరరెడ్డి నిన్న ఎన్నికైనారు. శ్రీ విజయభాస్కరరెడ్డికి 37 ఓట్లు రాగా, వీరితో పోటీచేసిన శ్రీ ఎం. తిక్కయ్యకు 3 ఓట్లు వచ్చాయి. కోడుమూరు సమితి ఉపాధ్యక్షుడుగా శ్రీ కె. వేణుగోపాలరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

### ప్రత్తికొండ సమితి

ప్రత్తికొండ పంచాయతీ సమితికి అధ్యక్షుడుగా శ్రీ రామకృష్ణారెడ్డి, ఉపాధ్యక్షుడుగా శ్రీ వీరారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

నిన్న జరుగవలసిన కర్నూలు పంచాయతీ సమితి ఎన్నికలు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఉత్తర్వుమూలంగా ఆపివేయబడినవి.

### శంకవరం సమితి

కాకినాడ, జూన్ 25: శంకవరం పంచాయతీసమితికి అధ్యక్షుడుగా శ్రీ సామరొతు వెంకన్నదొర-ఉరఫ్ చెంచుబాబు ఎన్నికైనారు. ఉపాధ్యక్షుడుగా శ్రీ పర్వత వెంకటనరసమ్మ ఎన్నికైనారు.

### రాజానగరం సమితి

రాజానగరం పంచాయతీసమితికి శ్రీ ముద్రగడ భీమరాజు, శ్రీ ఉల్లి వెంకటరత్నంగారు అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా ఎన్నికైనారు.

### నరశిపట్నం సమితి

విశాఖపట్నం, జూన్ 24: నరశిపట్నం పంచాయతీ సమితికి అధ్యక్షుడుగా శ్రీ ఎన్. సత్యనారాయణ ఎన్నికైనారు.

### ఎస్. కోట సమితి

ఎస్. కోట పంచాయతీ సమితికి అధ్యక్షుడుగా శ్రీ జి.బి. అప్పారావు ఎన్నికైనారు.

### శ్రీకాకుళం జిల్లాలో సమితుల అధ్యక్షులు

శ్రీకాకుళం, జూన్ 24: శ్రీకాకుళం జిల్లాలోని ఈ సమితులకు క్రిందివారు అధ్యక్షులుగా ఎన్నికైనట్లు తెలుస్తున్నది.

సమితులు అధ్యక్షుల పేర్ల వివరాలు: కుశలవ—శ్రీ ఎల్. జగ్గు నాయుడు, ఈతపేట—శ్రీ ఎం. స్వామి నాయుడు, పాలిపేంటి—శ్రీ ఆర్.టి.పి.జి. పల్లపరాజు, షేర్‌మహమ్మద్‌పురం—శ్రీ టంకాల అక్కలనాయుడు, సరుబజ్జలి—శ్రీ బొడ్డేపల్లి వెంకటనరసింగరావు, రాజాం— శ్రీ పి. పాపారావు, సాలూరు—శ్రీ అప్పికొండ సత్యనునాయుడు, భద్రగిరి—శ్రీ నరసింహులు నాయుడు, బాదంగి—శ్రీ వి. జగన్నాథం నాయుడు, బొబ్బిలి—శ్రీ కొల్లి కుర్రామి నాయుడు, పాలకొండ—శ్రీ పి. వెంకటప్పల నాయుడు, పాతపట్నం, కొత్తూరు సమితుల అధ్యక్షుల ఎన్నికలు నిలిపి వేయబడినవి. (స్వ.వి.)

### ఈమని సమితి

తెనాలి జూన్ 24: ఈమని పంచాయతీ సమితి అధ్యక్షుడుగా శ్రీ లంకిరెడ్డి చిన్న పాపిరెడ్డి ఎన్నికైనారు, శ్రీ చిలూరు వెంకటకృష్ణయ్య ఉపాధ్యక్షుడుగా ఎన్నికైనారు.

కోలుపు చేసుకోబడిన సభ్యులు:— దావులూరు ద్రౌపది, టి. సీతారామమ్మ; కోటయ్య, పాముల సత్యానందం, లంకిరెడ్డి పిచ్చిరెడ్డి, ఏ. పాతిరెడ్డి.












Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Acting Editor: P.SriRamulu. Phone: Madras:22244 & 21747 Hyderabad 42703.